ఫాంటెల్ నీ వారాంతపు టానిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
9-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 97 పేజీలు: 16 వెల: 6.50

ఆపరేషన్ 'సిందూర్'కు గంగాహారతి

ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాం: రాజ్‌నాథ్ 5లో


# పాక్‌కు సమర 'సిందూర'ం చావుదెబ్బ



బిఎస్ఎఫ్ అదుపులో పాక్ పైలట్ 2లో

- దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన సరిహద్దులు
- దాయాది కుట్రలను సమర్థంగా తిప్పికొట్టిన భారత్
- 5 పాక్ యుద్ధ విమానాలు, 8 మిస్సైళ్ల కూల్చివేత
- సూసైడ్ డ్రోన్లను విఫలం చేసిన ఎస్- 400
- లాహోర్, సియాల్‌కోట్ ముష్కర స్థావరాలపైనా దాడులు
- ధర్మశాల ఐపిఎల్ మ్యాచ్‌ల నిలిపివేత
- జమ్ముపైకి పాక్ ప్రయోగించిన రాకెట్లు ధ్వంసం

**న్యూఢిల్లీ, మే 8:** కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్తాన్‌కు భారత్ గట్టిగా బుద్ధిచెపుతోంది. దాయాదిరాజధాని ఇస్లామాబాద్, పంజాబ్‌ప్రావిన్స్‌లోని సియాల్‌కోట్, రావల్పిండి, లాహోర్ నగరాలపై డ్రోన్లు, క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. పాక్‌కు ఊపిరాడని విధంగా భారత్ దాడులు నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మరింతగా పాకిస్తాన్ భారత్‌పై దాడులకు ఉపక్రమించడంతో మన రక్షణరంగం కదనరంంలోకి దిగింది. తాజాగా జమ్ము ఎయిర్‌పోర్టుపై రాకెట్ దాడికి దిగడంతో రష్యా తయారీ ఎస్ 400 సుదర్శనతో నిర్వీర్యంచేసింది. సరిహద్దురాష్ట్రాలను లక్ష్యంగాచేసుకుని పాకిస్థాన్ దాడులకు దిగుతోంది. దీనితో భారత్ మొత్తం సరిహద్దు రాష్ట్రాలయిన జమ్ముకాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్‌ల్లోని తీరప్రాంతాలు, సరిహద్దుల్లో విద్యుత్‌సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. జమ్ముయూనివర్సిటీ, జమ్ము ఎయిర్‌పోర్టుపై జరిపిన పాక్ రాకెట్‌దాడులను ఎస్ 400 క్షిపణులతోనే తిప్పికొట్టింది. >>2







ఐసి-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి 2లో

పాక్ ఒటిటిలు, సినిమాలు, వెబ్‌సిరీస్‌లపై నిషేధం



గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# అమరావతే రాజధాని

## ఎపి పునర్విభజన చట్టంలో సవరణకు కేంద్రాన్ని కోరిన కేబినెట్

'ఆపరేషన్ సిందూర్'ను సక్సెస్ చేసిన ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీకి అభినందనలు తెలిపిన మంత్రిమండలి

కేబినెట్ భేటీలో పలు తీర్మానాలకు ఆమోదం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజిత రాష్ట్ర రాజధాని పేరును 'అమరావతి'గా నిర్ణయిస్తూ గతంలోని ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 యొక్క సెక్షన్ 5 అనుబంధ సబ్ సెక్షన్ (2) మరియు సెక్షన్ 5కు వివరణలో చట్ట సవరణ కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేరుస్తూ చట్ట సవరణ చేసేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. 2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు ఇటీవల సిఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయ సభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్ట సవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోక్‌సభ చేయాల్సి ఉండటంతో ఎపి రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌కు ఎపి కేబినెట్ అభినందలు తెలియజేసింది. ప్రధాని, భారత >>2

# ఇద్దరు మావోయిస్టుల మృతి



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు

## దూమకొండ అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్

భారీగా ఆయుధాలు స్వాధీనం

**పాడేరు, మే 8, ప్రభాతవార్త:** విశ్వసనీయమైన సమాచారం మేరకు అల్లూరిసీతారా మరాజు జిల్లా ఎస్పీ సూచనలతో అడిషినల్ ఎస్పి (అడ్మిన్) పర్యవేక్షణనలో, వై. రామవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న యార్లగడ్డ పంచాయతీ శేషరాయి గ్రామానికి ఉత్తర దిక్కుగా 2 కిలో మీటర్లు లో గల దూమకొండ మరియు గంగకొండ మద్య అటవీ ప్రాంతంలో పోలీసు పార్టీలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ నెల 7 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం సుమారు 02.30 గంటల సమయంలో అకస్మాత్తుగా మావోయిస్టులు, పోలీసు పార్టీల మీదకి కాల్పులు జరిపగా వెంటనే పోలీసు బలగాలు తమ ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపగా ఈ ఘటనలో సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు పురుషులు మృతి చెందారు. ఈ కాల్పుల్లో చనిపోయిన కాకూరి పండన్న అలియాస్ జగన్,ఆంద్రూ,పొసన్న, బిరుసు, భీమన్న, మటియ (ఎస్‌జెడ్‌సిఎం) వాగపొడియామి అలియాస్ రమేష్ నాగన్న (డిసిఎం) గా గుర్తించడం జరిగిందనీ ఎస్పీ అమిత్ బార్దర్ తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ఇప్పటి వరకు మావోయిస్ట్ >>2

# ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ ఎపి

## పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రాన్ని మార్చుతున్నాం

ఎల్జీ యూనిట్ భూమి పూజలో మంత్రి లోకేష్



గురువారం శ్రీసిటిలో ఎల్‌జి ఎలక్రానిక్స్ యూనిట్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

**శ్రీసిటీ(తిరుపతి),మే 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ఐదువేల కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులతో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ప్రపంచస్థాయి తీసుకురావడమేగాక ఏపిని పెట్టుబడులకు గమ్యస్థానంగా తయారుచేస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలువేస్తున్నామని స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కొత్తపునాదులు వేస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీలో అంతర్జాతీయ స్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శ్రీసిటీలో గురువారం ఉదయం మంత్రి నారాలోకేశ్ భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ యూనిట్ ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దదన్నారు. ఇది మన రాష్ట్రంతోడాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒకమైలురాయిగా అభివర్ణించారు. మేడ్ఇన్ ఆంధ్రనుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు కూటమి ప్రభుత్వం జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. పారిశ్రామిక రంగంలో వేగం,బలమైన మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడతుందన్నారు. శ్రీసిటీలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ఇక్కడకు రావడం గౌరవంగా భావిస్తున్నాన్నారు. ఎల్‌జిసంస్థ దాని భాగస్వాములు కలసి భారత దేశంలో ఎఐ ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలనే ఆశయాన్ని ఎల్‌జి సంస్థ ముందుకు తీసుకెళుతోందని మంత్రి లోకేష్ >>2

# నేడు ఉరవకొండకు సిఎం చంద్రబాబు

## హంద్రీనీవా విస్తరణ పనుల పరిశీలన

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ విస్తరణపనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిశీలించేందుకు శుక్రవారం వస్తున్నారు. కాలువ పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో పనులను సమీక్షించి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఛాయాపురం గ్రామం వద్ద నిర్వహించనున్నారు. సాయంత్రం బెంగుళూరులో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు.

సిఎం చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు హంద్రీనీవా ఆయకట్టు రైతుల్లో గంపెడుఆశలు నెలకొన్నాయి. హంద్రీనీవా ప్రధాన కాలువను మాల్యాల వద్ద నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరణ పనులు కాలువ కింది భాగంలో లైనింగ్ పనులను చేపడుతున్నారు. 3850 క్యూసెక్కులకు బదులు 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులను చేపట్టాలని, ఆ దిశలో రాష్ట్ర >>2

# ముగ్గురు లిక్కర్ కేసు నిందితులకు ఎదురు దెబ్బ

## బెయిలుకు సుప్రీం నిరాకరణ

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కృష్ణ మోహనరెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్పకు ముందస్తు బెయిలు ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వాదనల సందర్భంగా, హైకోర్టులో విచారణ జరుగుతున్నప్పుడే నిందితులు సుప్రీం కోర్టులో మధ్యంతర బెయిలు పిటీషన్ దాఖలు చేశారని ఎపి ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఆ పిటీషన్ ఇప్పుడు విచారణార్హం కాదని పేర్కొన్నారు. హైకోర్టు తాజాగా ముందస్తు బెయిలు నిరాకరించినందున నిందితులు గతంలో దాఖలు చేసిన పిటీషన్‌ను సవరించాలని,లేదా కొత్త పిటీషన్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను ధర్మాసనం పనిగణనలోకి తీసుకుంది.

ఈ క్రమంలో కొత్తగా మరోసారి పిటీషన్ దాఖలు చేయడానికి అనుమతివ్వాలని ధర్మాసనాన్ని నిందితులు కోరగా, జస్టిస్ పార్దీవాలా ధర్మాసనం అనుమతించింది. మరోవైపు ఈ నెల 13వ తేదీ వరకైనా మధ్యంతర రక్షణ కల్పించాలని నిందితుల తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. మధ్యంతర రక్షణ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చి చెప్పింది. మిమ్మల్ని మీరే రక్షించుకోవాలని వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. >>2

# 'నకిలీ' మందులపై గట్టి నిఘా



## ఆయుర్వేదంపై అసత్య ప్రచారం చేసే వారిపై చర్యలకు 13 మంది ఆయుష్ వైద్యులకు అధికారం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయుర్వేద వంటి భారతీయ సంప్రదాయ మందుల వినియోగానికి సంబంధించి తప్పుడు ప్రకటనలపై చట్ట ప్రకారం తగు చర్యల్ని తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 13 మంది ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు అధికారాల్ని కట్టబెట్టింది. డ్రగ్స్ అండ్ మేజికల్ రెమెడీస్ (అబ్జెక్షనబుల్ అడ్వర్టయిజ్‌మెంట్స్) చట్టం, 1954 కింద ఉమ్మడి 13 జిల్లాల్లో తగు చర్యలు తీసుకునేందుకు వీరికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తగు అధికారాల్ని కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసారు.

ఎపి రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ ఈ అంశంపై ఒక ప్రకటన విడుదల చేసింది. అల్లోపతిక్ మందులతో పాటు భారతీయ సంప్రదాయ మందుల ప్రయోజనాలపై అసత్యపు ప్రచారంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయుష్‌కు సంబంధించి నిఘా విభాగాన్ని పటిష్టం చేయడానికి మంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఆయుష్ మందులకు సంబంధించిన అసత్యపు ప్రచారంపై చర్యలు తీసుకునేందుకు కేవలం ఒక్క అధికారి మాత్రమే విధులు నిర్వహించేవారు.

ఈ యంత్రాంగాన్ని అవసరాల మేరకు మరింత విస్తృతం చేయాలని సుప్రీం కోర్టు ఇటీవల అన్ని రాష్ట్రాలకు సూచించింది. అల్లోపతిక్ మందులకు సంబంధించి అటువంటి ప్రకటనలపై చర్యలు తీసుకునేందుకు గతంలోనే డ్రగ్ ఇన్స్‌పెక్టర్లందరికీ అధికారాలు సంక్రమించబడ్డాయి. ఆయా మందులకు సంబంధించి తప్పుడు ప్రకటనలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశమున్నందున వాటిని నిషేధించాలని 1954నాటి చట్టం స్పష్టం చేసింది. అయినా...అప్పట్నించీ భారతీయ సంప్రదాయ మందులపై అసత్యపు ప్రకటనల పట్ల తగు స్థాయిలో చర్యలు తీసుకోబడలేదని సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. 1954 చట్టం ప్రకారం.. మందుల వాస్తవ గుణాలకు విరుద్ధంగా తప్పుడు సమాచారం చేసి, వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం, కొన్ని వ్యాధులకు అద్భుత పరిష్కారాలు( మేజికల్ రెమెడీస్) లభిస్తాయని ప్రచారం చేయడం నేరంగా పరిగణించబడుతుంది. అటువంటి ప్రచారాన్ని ఏ రీతిలోనైనా చేయడాన్ని చట్టం నిషేధించింది.

గర్భధారణ, గర్భస్రావ నివారణ, రుతు చక్ర లోపాల నివారణ, లైంగిక శక్తి ఇనుమడింపు వంటి వాటికి కొన్ని మందులు పనిచేస్తాయంటూ చేసే ప్రచారాన్ని చట్టం నిషేధించింది. మరికొన్ని ఇతర వ్యాధులకు ఇతర వైద్య విధానాల ద్వారా వీలు కాని అద్భుత పరిష్కారాలు (మేజికల్ రెమెడీస్) దొరుకుతాయంటూ చేసే ప్రకటనలపై కూడా చర్యలు చేపట్టేందుకు చట్టం వీలు కల్పించింది. 1954చట్టం కింద శిక్ష.. 1954 చట్టం ప్రకారం అసత్యపు ప్రకటనలతో నేరం చేసిన వారికి 6 నెలల >>2

దేశవ్యాప్తంగా పెండింగ్‌లో 7 లక్షల క్రిమినల్ ఫైళ్లు 5లో

# జంట హత్యల కేసు 11 మందికి యావజ్జీవం

## ఐదుగురు నిర్దోషులుగా తీర్పు

వైఎస్సార్సీ నేత నారాయణ రెడ్డి హత్యకేసు

తీర్పు నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత



హత్యకు గురైన నారాయణ రెడ్డి (ఫైల్)

**కర్నూలు, మే 8, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో జరిగిన జంట హత్యల కేసులో11 మందికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో జరిగిన ఈ జంట హత్యల కేసులో మొత్తం 19 మంది నిధులు కాగా.. 11 మందికి జీవిత ఖైదు విదిస్తూ... ఐదు మందిని నిర్దోషులుగా ప్రకటించింది. ముగ్గురు ఇప్పటికే మరణిం చారు. 2017 జరిగిన ఈ ఫ్యాక్షన్‌లో రెండు రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉండడం గమనార్హం. కాగా సదరు హత్య కేసులో నిందితులుగా ఉన్న ప్రముఖులను అప్పుడే తప్పించారని ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తున్నారు. అదే క్రమంలో హత్య చేసిన వర్గానికి చెందినవారు అప్పుడే గ్రామం వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. వారి ఆస్తులను ప్రత్య ర్థులు అనుభవిస్తున్నారు. వారిని తిరిగి గ్రామంలోచేర్చాలని ప్రభుత్వాలు, పోలీసులు ఎంతగా ప్రయత్నిం చినా సత్ఫలితాలు రాలేదు. జంట హత్యలలో ఒకరు పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి మరొకరు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు. 2017 మే 21న రామకృష్ణాపురంలో వివాహానికి హాజరై వస్తుండగా కృష్ణగిరి సబ్ స్టేషన్ దగ్గర.. నారాయణరెడ్డి దారుణ >>2

09-05pg2exHMNWJQE.qxd:09-05pg2exHMNWJQE.qxd 1/1/02 8:56 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఆల్‌పార్టీ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ తదితరులు

# పాక్‌కు చావుదెబ్బ

>> పాక్ డ్రోన్లు, క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేసింది. దాయాది మొత్తం 15 నగరాలపై ఫోకస్ పెట్టిందన్న సమాచారం రావడంతో ముందు పాక్‌వైపు ఉన్న రాడార్ వ్యవస్థలను నిర్వీర్యంచేసిన భారత్ వెనువెంటనే దాడులకు ఉపక్రమించింది. ఇజ్రాయిల్ టెక్నాలజీతో తయారుచేసిన హారోప్ డ్రోన్లను దాడులకు ఉపయోగించింది. యుద్ధం అన్న పదం మాత్రమే వినపడటంలేదుకాని దాదాపు యుద్ధం మాదిరిగానే జరుగుతుండటంతో ఇరుదేశాల్లోని సరిహద్దుగ్రామాలప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఆపరేషన్ సింధూర్‌కు ప్రతీకారంగా భారత్‌లోని 15 నగరాలను టార్గెట్‌చేసినా పాక్ ఆటలను ఎక్కడా సాగనీయలేదు. రష్యా తయారీ సుదర్శన్ చక్రతో మొత్తం అన్నింటిని భారత్ నేలకూలుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘశ్రేణి వాయురక్షణ వ్యవస్థల్లో సుదర్శన్‌చక్రొకటి. రాత్రి ఎనిమిది గంటలు దాటినతర్వాత దాడులు ముమ్మరం అయ్యాయి. పాక్ క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేసింది. భారత గగనతలంలోకి ప్రవేశించిన నాలుగు పాక్ ఎఫ్ 16 యుద్ధవిమానాలనుభారత్ ఈ సుదర్శన చక్రతోనే కూల్చివేసింది. దీనితో ఇక భారత్‌కూడా పాక్ నగరాలపై దాడులకు ఉపక్రమించింది. పాక్‌లోని తొమ్మిది నగరాల్లో సైనికస్థావరాలపై డ్రోన్ దాడులతో భారత్ ఉగ్రరూపం చూపించింది. మన రక్షణ వ్యవస్థ దెబ్బకు పాక్ బెంబేలెత్తిపోతోంది. లాహోర్ ఎయిర్‌పోర్టు, లాహోర్ సైనిక కేంద్రం, రావల్పిండి, సియాల్‌కోట్‌ప్రాంతాల్లోని సైనిక, ఆయుధ, వైమానిక స్థావరాలే టార్గెట్‌గా భారత్ దాడులుచేస్తోంది. 400 కిలోమీటర్ల దూరంవరకూ శత్రువులు ప్రయోగించే వైమానిక దాడులనుసమర్థవంతంగా తిప్పికొడుతోంది. స్టీల్త్ ఎయిర్‌క్రాఫ్ట్, ఫైటర్ జెట్స్, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల్ని ట్రాక్‌చేసి మార్గమధ్యలోనే కూల్చివేస్తున్నాయి. పంజాబ్‌లోని సరిహద్దుజిల్లాల్లో పాక్ దాడులకు ఉపక్రమించడంతో పఠాన్‌కోట్‌వైపు రాకుండా భారత్ అడ్డుకోగలిగింది. అక్కడితో ఆగకుండా పాక్ భూభాగంలోనే ఏడు డ్రోన్లు, యుద్ధవిమానాలను విజయవంతంగా కూల్చివేసింది. భారత్ రక్షణరంగం సత్తా ఏమిటో ఈ దాడులతో ప్రపంచానికి తెలిసిపోయింది. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోబాల్ ప్రధాని నరేంద్రమోడీతో అత్యవసర భేటీ అయ్యారు. మరోపక్క త్రివిధ దళాలఅధిపతులు, సిడిఎస్‌లతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమావేశం అయ్యారు. ఇదిలా ఉండగా హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగే ఐపిఎల్ మ్యాచ్‌ను నిలిపివేసారు. పాకిస్తాన్ టార్గెట్‌లో ఉండొచ్చన్న సమాచారంతో మ్యాచ్‌ను నిలిపివేస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. పాకిస్తాన్‌పై దాడులకు ఎస్400 సుదర్శన చక్రతోపాటు ఎల్70 డిఫెన్స్ సిస్టమ్‌లను కూడా సిద్ధంచేసింది. జమ్ములో రాకెట్‌దాడులు చేయడం, భారత్ వాటిని విజయవంతంగా కూల్చివేసిన తర్వాత జమ్ముల్లో బ్లాకౌట్‌ను ఎత్తివేస్తున్నట్లు ఆర్మీ ప్రకటించింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఎయిర్‌వార్నింగ్ వ్యవస్థలనుకూడా భారత్ ధ్వంసంచేసింది. ఉదయమే లాహోర్ రక్షణ వ్యవస్థలను ధ్వంసంచేసిన భారత్ తాజాగా సియాల్‌కోట్‌పైనా దాడులుచేసి సైనిక,వైమానిక రక్షణరంగ వ్యవస్థలపై డ్రోన్‌దాడులు కురిపించింది.

## బిఎస్‌ఎఫ్ అదుపులో పాక్ పైలట్

**న్యూఢిల్లీ, మే 8:** భారత్‌లోని నగరాలను టార్గెట్‌చేస్తున్న పాకిస్తాన్ డ్రోన్లను ఎక్కడికక్కడ కూల్చివేయడంతోపాటు పాక్‌కు చెందిన జెఎఫ్17 విమానాన్ని భారత్ సుదర్శన చక్ర కూల్చివేసింది. రష్యా తయారీ శక్తివంతమైన ఎస్ 400ను సుదర్శన చక్ర అని పేరుపెట్టింది. ఇదిలా ఉంటే రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో దాడికి ప్రయత్నించిన పాక్ యుద్ధవిమానం పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. సరిహద్దుభద్రతా దళం క్విక్ రెస్పాన్స్ టీమ్ పాక్ పైలట్‌ను అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించినట్లు తెలుస్తోంది. పాక్‌క్షిపణులను కూల్చివేయడంలో ఎస్ 400 కీలకభూమిక పోషిస్తోంది. ఉదయం లాహోర్ డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసంచేసిన భారత్ ఇపుడు ఇస్లామాబాద్, సియాల్‌కోట్, పివోకే, లాహోర్; రావల్పిండి, కరాచి వంటి నగరాలపై డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపిస్తోంది. అయితే పట్టుబడిన పైలట్‌నుంచి పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## ఐసి-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి

**ఇస్లామాబాద్, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు కోలుకోలేని దెబ్బతగిలింది. ఇప్పటికే అజార్‌కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన సోదరుడు, ప్రస్తుతం జైషే నంబరు-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సైతం ప్రాణాలు కోల్పోయారు. భారత్ దాడుల్లో బహావల్‌పూర్‌లోని జైష్ మహ్మద్ ప్రధాన కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబసభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయారు. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించారు. తాజాగా అతడి సోదరుడు రవూఫ్ అస్గర్ కూడా మరణించారు.
రవూఫ్ అస్గర్ పలు ఉగ్రదాడుల్లో కీలక నిందితుడు. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసి-814 హైజాక్ సూత్రధారి. అతడి మాస్టర్‌మైండ్స్‌తో ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్‌చేసి కాందహార్‌కు తరలించారు. అనంతరం భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. ఇక్కడి జైళ్లలో ఉన్న ఉగ్రనాయకులు మసూద్ అజహార్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్‌ను విడిపించుకొని తీసుకెళ్లారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్ట్ డేనియల్ పెర్ల్ హత్యలో కూడా ఇతడి పాత్ర ఉంది.

## పాక్ ఒటిటిలు, సినిమాలు, వెబ్‌సిరీస్‌లపై నిషేధం

### కేంద్రసమాచారశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ మే 8:** పాకిస్థాన్‌లో రూపొందిన మీడియా కంటెంట్ ప్రసారంపై భారత ప్రభుత్వం నిషేధం విధించింది. ఓటీటీ, ఇతర మీడియా ప్లాట్‌ఫామ్స్ కోసం తయారైన వెబ్‌సిరీస్‌లు, సినిమా పాటలు, పాడ్‌కాస్ట్‌లను నిషేధించింది. జాతీయ భద్రత దృష్ట్యా నిషేధం తక్షణం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేశాయి. దీనితో ఇరుదేశాల మధ్య మరింతగా ఉద్రిక్తతలు . ఈ నేపథ్యంలో సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. "జాతీయ భద్రత దృష్ట్యా, భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్మీడియరీస్ పాకిస్థాన్‌కు చెందిన వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు సహా ఇతర మీడియా కంటెంట్‌ను నిలిపివేయాలి. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్రసమాచార శాఖ ఆదేశాలు జారీచేసింది.

## నేడు ఉరవకొండకు సిఎం చంద్రబాబు

>> ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, మేధావులు, రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. అదే విధంగా హంద్రీనీవా కాలువ విస్తరణపనులు లైనింగ్ పనులకు మాత్రమే టెండర్లు పిలిచారు, పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా హంద్రీనీవా కాలువ వెంట డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి పంట పొలాలకు నీళ్ల ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశలో జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబునాయుడు తగిన ఆదేశాలు ఇస్తారని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతమైన మాల్యాల వద్ద నుంచి జీడిపల్లి జలాశయం వరకు 800 కోట్లతో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో గుత్తేదారులు ప్రస్తుతం చేపడుతున్నారు. పనులు వేగంగా జరుగుతున్నాయి. మెగా ఇంజినీరింగ్ సంస్థ, విపిఆర్ ఇన్‌ఫ్రా కంపెనీలకు పనులను అప్పగించారు. ఆ సంస్థలు కాలువ విస్తరణ పనులను చురుగ్గా చేపడుతున్నాయి. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ప్రధాన కాలువ వెడల్పు పనులు పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశించడంతో పనులను గుత్తేదారులు చురుగ్గా చేపడుతున్నారు. ఇదే విధంగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకు 216.3 కిలోమీటర్ల నుంచి 400 కిలోమీటర్ల వరకు హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు 936 కోట్లతో పనులు చేపడుతున్నారు. ఈ పనులను ఐదు రీచ్‌లుగా విభజించి లైనింగ్ పనులకు టెండర్లు పిలవడంతో మూడు రీచ్‌లను ఆర్‌విఆర్ విశాఖ పట్నం సంస్థ, రెండు రీచ్‌లను బిఎస్ఆర్, బెంగుళూరు సంస్థ కాంట్రాక్టు పనులను చేజిక్కించుకున్నాయి. అదే విధంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కింద 0 నుంచి 75 కిలోమీటర్ల వరకు రూ.266 కోట్లతో ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ సంస్థ పనులు చేజిక్కించుకుంది. పుంగనూరు బ్రాంచ్‌కెనాల్ కింద రెండు రీచ్‌లకు టెండర్లు పిలువగా రెండు రీచ్‌లను ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ చేజిక్కించుకుని కాలువ లైనింగ్ పనులను వేగంగా నిర్వహిస్తోంది.

## నయనానంద భరితం.. సత్యదేవుని దివ్య కళ్యాణం..

**అన్నవరం, మే 8, (ప్రభాత వార్త ).** రత్నగిరి వాసుడు శ్రీసత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. రత్నగిరిపై రామాలయం ప్రక్కన గల వార్షిక కళ్యాణ వేదికను, కనులు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో, వివిధరకాల పరిమళ పుష్పజాతులతో రమణీయంగా ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్దారు.

### వారం - వర్జ్యం

తేది : 09-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి మ.2.57
హస్త రా12.09
వర్జ్యం ఉ.9.11-ఉ.10.59
దు.8.14-9.05 2) మ.12.31-మ.1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. చర్చలు సఫలం. పుణ్యక్షేత్రాల సందర్శిస్తారు.

**వృషభం:**వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో కొత్త ఆశలు చిగురిస్తాయి. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**మిథునం:** పనులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. సోదరుల కలయిక.

**కర్కాటకం :**దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:**ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగ యత్నాలు నత్తనడకన సాగుతాయి.

**కన్య :**వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:**ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. శ్రమ పెరుగుతుంది. ఇంటాబయటా అనుకూలం.

**ధనుస్సు:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**మకరం:**పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** ఉద్యోగయత్నాలు ముందుకు సాగవు. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం సచివాలయంలో జరిగిన ఆర్ అండ్ బి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# దేశంలోనే నంబర్ వన్‌గా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం

### ప్రతి రహదారి పనులకు డెడ్‌లైన్ తప్పనిసరి: సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రహదారులను అత్యుత్తమ నాణ్యతనిర్వహణ కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని... అలాగే తలపెట్టిన అన్ని రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రతీ రహదారి పనులకు డెడ్‌లైన్ నిర్దేశించి, అనుకున్న సమయానికల్లా కార్యరూపం దాల్చేలా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాల రాకముందే రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. 8,744 కి.మీ వరకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు జాతీయ స్థాయిలోనే నెంబర్‌వన్‌గా ఉండాలని సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో పూర్తిగా పాడైన 2,683 కి.మీ. రహదారులను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకం చేశారు. ఆర్ అండ్ బీలో ఉన్న 304 ఎఇ పోస్టుల ఖాళీల్లో గ్రామ, వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సివిల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

**రాష్ట్రంలో 97 శాతం మరమ్మతులు పూర్తి**

రాష్ట్రంలో రూ.860 కోట్లతో 20,060 కి.మీ. పొడవునా గుంతలు లేకుండా చేపట్టిన మరమ్మతుల పనులు 97 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.78,295 కోట్లతో 3,510 కి.మీ. పొడవైన.. 146 పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. 2024 25లో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.11,682 కోట్లతో 546 కి.మీ. పొడవైన.. 22 పనులు పూర్తి చేశామని చెప్పారు. 202526లో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్, ఆర్ అండ్ బీకి సంబంధించి రూ.47,788 కోట్లతో 1,186 కి.మీ. పొడవైన... 46 పనులు పూర్తి చేస్తామని అన్నారు.

## ఇద్దరు మావోయిస్టుల మృతి

>> కాకూరి పండన్న అలియాస్ జగన్ పైన సుమారు 100కు పైగా కేసులు ఉన్నాయని, ఇరవై లక్షల రూపాయలు రివార్డులు ఉందన్నారు. అలాగే వాగ పొడియామి అలియాస్ రమేష్ పైన సుమారు 30 కు పైగా కేసులు ఉన్నాయని ఈయనపై ఐదులక్షల రివార్డు ఉందన్నారు. మావోయిస్టులు మృతి చెందిన సదరు సంఘటనా స్థలంలో ఈ క్రింది తెలిపిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎ కె 47 02,0.303 01,4 మ్యాగజైన్లు 3,ఎకె ఒక 0.303 మ్యాగజైన్, మ్యాగజైన్ పౌచ్లు, మెడిసిన్, చిన్న కత్తి, 2 లక్షల98 వేలు నగదు, కిట్ బ్యాగులు, కళ్ళ అద్దాలు 03 జతలు, మావోయిస్ట్ సాహిత్యం, పుస్తకాలు, ఆలీవ్ గ్రీన్ యూనీఫారం, ఇతర వస్తువులు పై సంఘటనలో లభ్యం అయ్యాయన్నారు. అడ్డతీగల సర్కిల్ వై రామవరం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసారన్నారు. ఇంకా ఎవరైనా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని అనుకుంటే అల్లూరి జిల్లా పోలీసు వారు అందుకు సిద్ధంగా ఉన్నారన్నారనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.

## లిక్కర్ కేసు నిందితులకు ఎదురు దెబ్బ

>> వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో ...నాటి సిఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి,జగన్ ఓఎస్టీ కృష్ణమోహనరెడ్డి,భారతి సిమెంట్స్ పూర్తి కాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఇప్పటి వరకు 30 మందిని ఈ కేసులో నిందితులుగా చేర్చారు. ముడుపుల వసూళ్ళకు వీలుగా మద్యం విధానాన్ని సిద్ధం చేయాలనే కుట్ర రూపకల్పన,ముడుపుల వసూళ్ళ నెట్‌వర్క్ నిర్వహణలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరపున కీలక పాత్ర పోషించిన ప్రధాన నిందితుడు(ఎ1) రాజ్ కెసిరెడ్డివైకాపా ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి,ఆ పార్టీ మాజీ నేత వి.విజయసాయిరెడ్డి తదితరులతో కలిసి ఈ ముగ్గురు కుంభకోణంలో అన్ని స్థాయిల్లోనూ భాగస్వాములయ్యారని,మద్యం సింటికేట్‌లో వీరిదీ ప్రధాన పాత్రేనని సిట్ ఇప్పటికే గుర్తించింది.
విజయవాడలోని వెటర్నరీ కాలనీలో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. జగన్‌కు అప్పటి కార్యదర్శి ధనుంజయరెడ్డి,ఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డి,వ్యక్తిగత కార్యదర్శి కెఎన్ఆర్ నివాసాల్లో తనిఖీలు చేశారు. ఈ దాడుల్లో పలు డాక్యుమెంట్లును స్వాధీనం చేసుకున్నట్లు కీలక సమాచారం.

## 'నకిలీ' మందులపై గట్టి నిఘా

>> జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. తదనంతర నేరాలకు ఏడాది పాటు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. ప్రకటనల్ని జారీ చేసే వారే కాక వాటిని రూపొందించడంలో పాల్గొనే వారు కూడా శిక్షార్హులే. అధీకృతులు చేయబడిన 13 మంది ఆయుష్ అధికారులు ఆయా జిల్లా పరిధుల్లో అసత్యపు ప్రకటనల నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు యంత్రాంగం వాటిని నమోదు చేయాలి.
సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు తప్పుడు ప్రకటనల తీవ్ర ప్రభావాల దృష్ట్యా ప్రజల్ని చైతన్యపర్చేందుకు, పోలీస్ యంత్రాంగంలో తగు అవగాహన కల్పించేందుకు వెంటనే చర్యలకు ఉపక్రమించాలని ఉన్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఫిర్యాదుల పరిష్కారానికి అడిషనల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, జాతీయ స్థాయిలో తగు సమన్వయంతో సమర్థవంతమైన చర్యల్ని తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయాలని..ఈ దిశగా తీసుకునే చర్యలపై ఈ ఏడాది జూన్ నెలలోగా తమకు నివేదించాలని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ఆదేశించింది.

**అల్లోపతిక్ మందుల ప్రకటనలపై నిఘా..**

అల్లోపతిక్ మందులకు సంబంధించి ప్రకటనలపై నిఘాఉంచి తగు చర్యల్ని తీసుకునేందుకు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లందరికీ అధికారాలిచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 49 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు విధులునిర్వహిస్తున్నారు. గత పదేళ్లలో ఈరంగంలో 118అసత్యపు ప్రకటనలపైచర్యలు తీసుకున్నారు.

## 11 మందికి యావజ్జీవం

>> హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు కాపుగాసి అతి కిరాతకంగా హత్య చేశారు. ఈ సంఘటనలో నారాయణరెడ్డితో పాటు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు కూడా హత్యకు గురయ్యారు. ఆ ఘటనపై కృష్ణగిరి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 46/2017 కేసు నమోదు చేశారు. అందులో ఐపిసి147,148,302,109 సెక్షన్‌లతో ఈ ఎస్ యాక్ట్‌తో పాటు మరికొన్ని సెక్షన్ మేరకు అభియోగాలు నమోదు చేశారు. ఈ జంట హత్యల కేసులో 17 మంది నిందితులు కాగా ఒకరు మృతి చెందారు. ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కూడా గతంలో నిందితుడిగా ఉండేవారు. అయితే అప్పట్లోనే ఆయన పేరును కోర్టు తొలగించింది. చెరుకులపాడు నారాయణ రెడ్డి, బోయ సాంబ శివుడు డబల్ మర్డర్ కేసులో కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు గురువారం తుది తీర్పును వెలువరించింది. తుది తీర్పు కావడంతో 16.మంది ముద్దాయిలు కోర్టుకు హాజరు అయినారు. నిందితుల జాబితా ఇలా ఉంది. ఎ వన్ రామాంజనేయులు ఎటు బోయ రామానాయుడు ఏ.1 రామాంజనేయులు, ఏ.2 బోయ రామనాయుడు, ఏ3 కురువ రామకృష్ణ , ఏ5 మబోయ బాలుడు, ఏ6 బోయ చిన్న ఏలప్ప, ఏ7 బోయ పెద్ద ఎల్లప్ప , ఏ8 బోయ వెంకటరాముడు, ఏ9 బోయ గంటల శ్రీను, ఏ10 చాకలి నారాయణ, ఏ11 రామాంజనేయులు, ఏ12 రామాంజనేయులు, ఏ13 పెద్ద బీషన్న , ఏ16 కురువ పెదయ్య , ఏ17 బోయ గిడ్డయ్య, ఏ18 బోయ గోపాల్, ఏ 19 చిన్న వెంకట్. సుదీర్ఘకాలం విచారణ అనంతరం 11 మందికి శిక్ష విధించింది కోర్టు.. సాక్షాధారాలు రుజువు కాకపోవడంతో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. ఇందులో ఏ 1, ఏ 3, ఏ 5, ఏ 9, ఏ 11, ఏ 13 లకు ఐపిసి 302 సెక్షన్ ప్రకారం జీవిత ఖైదు విధించడంతోపాటు.. ఐపీసీ 148 సెక్షన్ మేరకు ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు... రూ.1000 జరిమానా విధించడం జరిగింది. ఏ 10, ఏ 16, ఏ 17, ఏ 18, ఏ 19 లను నిర్దోషులుగా కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో 11 మంది దోషులను జైలుకు తరలిస్తున్నారు. తీర్పు అనంతరం చెరుకులపాడులో తొగట్చేడులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. ఈ నేపథ్యంలో పోలీసులను భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పుపై.. కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు.

# ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ ఎపి

>> అన్నారు. ఎల్‌జి యూనిట్ నిర్మాణానికి పూర్తిసహాయ సహకారాలందిస్తామని, ఇక్కడ అనుబంధ యూనిట్లతోబాటు ఎల్‌జి సిటీ నిర్మించాలని కోరారు. శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ కు మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఎల్‌జిప్రధాన యూనిట్ ద్వారా దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుందన్నారు. ఎల్‌జిముఖ్యవిక్రేతలు అదనంగా 839కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడం ద్వారా మరో 690కిపైగా ఉపాధి అదకాశాలను కల్పిస్తారని తెలిపారు. ఇది స్థానికఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీప్రభావాన్ని చూపుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతకు కొత్తకలల సాకారంగా మారిందన్నారు. వాణిజ్యానికి ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ గేట్లు తెరిచే ఉంటాయని మంత్రి ఉద్ఘాటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జి జియోన్, ఎల్‌జి విక్రేత సంస్థల నాయకత్వ బృందాలు, భాగస్వాములు ,భారత్‌లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సిఇఒ జేచియోల్‌లియు, ఎకో సోల్యూషన్స్ సిఇఒ జే సంగ్ లి, సిడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ జి.శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు పులివర్తినాని, కోనేటి ఆదిమూలం, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఏపి ఐటి ఎలక్ట్రానిక్స్ కార్యదర్శి కాటంనేని భాస్కర్, తిరుపతి జిల్లా కలెక్టర్‌డాక్టర్ వెంకటేశ్వర్, ఎపిఐఐసి ఉపాధ్యక్షుడు అభిషిక్త్‌కిశోర్, ఎపి,తెలంగాణ కాన్సులేట్ జనరల్ చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతే రాజధాని

>> సైన్యానికి అండగా ఉండాలని నిర్ణయించింది. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీలకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఎపి రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహార్ కోరారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ. 10,000 నుంచి 20,000కు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే మత్స్యకారులకు ఈ నిధులు ప్రభుత్వం పంపిణీ చేసింది. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే అంశంపై కేబినెట్‌లో చర్చించి, ఆమోదించారు. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. వైఎస్సార్సీపీ హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న మూడు బిల్లులను వెనక్కి తీసుకునేలా కేబినెట్ లో ఆమోదం తెలిపారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ చట్ట సవరణ బిల్లు 2019, కార్మిక చట్ట సవరణ బిల్లు 2019, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు 2019 లను వెనక్కు తీసుకోవాలని కేబినెట్‌లో ప్రతిపాదించారు.
అమరావతి రీ స్టార్ట్ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని మోడీకి కేబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ ఆమోదించింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై కేబినెట్‌లో చర్చించారు. దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. తీర ప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమలు, ఇతర కీలకమైన ఇన్స్టలేషన్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై కూడా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. సీఆర్డీఏ 47వ అథారిటీ సమావేశంలో రాజధానిలో భూ కేటాయింపులపై తీసుకున్న నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.రూ.514 కోట్లతో గెజిటెడ్ అధికారుల నివాస భవనాల నిర్మాణం చేపట్టనుంది. అక్కడ అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం 194 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చింది. 9 టవర్‌ల నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు 517 కోట్లతో టెండర్‌లకు అనుమతి ఇచ్చింది. మొత్తంగా 1732.31 కోట్లకు అనుమతి ఇచ్చారు.
అమృత్ 2.0 కింద రాష్ట్ర జల కార్యాచరణ ప్రణాళిక మొదటి రెండవ విడతలో గతంలో చేసిన సవరణల అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని పురపాలక సంస్థల్లో 281 పనులను ఎస్ఎన్ఏ స్పర్ష్ ప్లాట్‌ఫాం ద్వారా కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ పనులకు సంబంధించి ప్రతిపాదించిన 12 రకాల నిబంధనలకు కూడా ఆమోదం తెల్పింది. 2025-26 సంవత్సరానికి పెద్ద, మధ్యమ మరియు చిన్న నీటిపారుదల వనరులకు సంబంధించి రూ.345.39 కోట్లతో 7174 ఆపరేషన్ మరియు నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం కోసం మరియు నీటి వినియోగదారుల సంఘాలు అందుబాటులో లేని 7 రోజులలోపు రూ.10.00 లక్షల విలువ కంటే పైబడిన పనులకు స్వల్పకాలిక టెండర్ నోటీసును ఆహ్వానించడానికి అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

**అమరావతి నిర్మాణంపైన, ప్రభుత్వ పథకాలపైన విస్తృత ప్రచారం ఇవ్వండి**

మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో పర్యటనలు పెంచాలని, ప్రతి నియోజక వర్గానికి వెళ్లాలని, మూడు పార్టీల నాయకులతో విస్తృతంగా సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్ధేశం చేశారు. కె.అచ్చెన్నాయుడు,ఎన్ఎండీ ఫరూక్,కందుల దుర్గేష్,టిజి భరత్,గుమ్మడి సంధ్యారాణిలతో సమావేశమయ్యారు. వారి శాఖలు,నియోజక వర్గం, ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో వారి పనితీరుపై తన దగ్గరున్న నివేదికలు, సర్వేల్లోని విషయాలపై మాట్లాడారు. దస్త్రాల పరిష్కారంలో ఎవరు ఏ స్థానంలో ఉన్నారు,సామాజిక మాధ్యమాల్లో ఎంత చురుగ్గా ఉన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులుగా జిల్లాల్లో ఎన్నిసార్లు పర్యటించారు. డీఆర్‌సి సమావేశాలు ఎన్ని నిర్వహించారు వంటి అంశాల ఆధారంగా వారి పనితీరు గురించి సిఎం మాట్లాడినట్లు తెలిసింది. బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసిస్తూనే ఇంకా మెరుగు పర్చుకోవాల్సిన వారికి తగుసూచనలు చేసినట్లు సమాచారం. మంత్రులు ఇన్చార్జిలుగా ఉన్న జిల్లాలకు వెళ్లినపుడు మూడు పార్టీల నాయకులతో వీలైనంత తరచుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. టిడిపి నాయకుల మధ్య గాని,టిడిపి,జనసేన నాయకుల మధ్య గానీ ఏమైనా విభేధాలుంటే ఇన్‌ఛార్జి మంత్రులే భాధ్యత తీసుకొని పరిష్కరించాలని స్పష్టం చేశారు. కూటమిలోని మూడు పార్టీల నాయకుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా,ఎన్నికల నాటి స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగేలా చూడాలని చంద్రబాబు వారికి దిశా నిర్ధేశం చేశారు.

09-05Pg3exHMNWJQEKTVCR.qxd:09-05Pg3exHMNWJQEKTVCR.qxd 1/1/02 7:25 AM Page 1



# కలెక్టర్లకు 'రెడ్‌క్రాస్' అవార్డులు

## పేదరోగులకు ఉచితంగా రక్తం అందచేస్తున్న సంస్థ: గవర్నర్ అబ్దుల్ నజీర్



విజయవాడలోని రాజ్‌భవన్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి అవార్డు అందిస్తున్న గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, మే 8.ప్రభాతవార్తప్రతినిధి:**రెడ్ క్రాస్ ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేద రోగులకు ఉచితంగా రక్తం అందజేస్తున్నట్టు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ రాష్ట్ర శాఖాధ్యక్షులు.గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ తెలిపారు. గురువారం రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన వరల్డ్ రెడ్ క్రాస్, ఇంటర్నేషనల్ థలసీమియా డే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ 20 బ్లడ్ సెంటర్లను నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం 65,000 పైబడి రక్త యూనిట్లను సేకరిస్తోందని, లక్షకు పైగా యూనిట్లను అవసరమైన నిరుపేదలకు జారీ చేస్తోందని తెలిపారు. వీటిలో మూడొంతులు ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ ఉద్యమం కోసం విశేష సేవలు అందించి గరిష్టంగా విరాళాలు సమీకరించిన జిల్లా కలెక్టర్లకు గవర్నర్ అవార్డులు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ అవార్డు తన ఒక్కరి సొంతం కాదని, వరద బాధితుల సహాయార్థం, సహాయం చేసిన ప్రతి ఒక్కరి కృషికి ఇది గుర్తింపు అన్నారు. అవార్డుతో తన బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో కూడా జిల్లా ప్రజల కోసం పూర్తిస్థాయిలో, అంకితభావంతో పనిచేస్తానన్నారు. దూరదృష్టి, అపారమైన అనుభవంతో జిల్లా యంత్రాంగానికి మార్గదర్శకత్వం వహించిన ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు. తూర్పు గోదావరి కలెక్టర్ పి. ప్రశాంతి, కృష్ణా కలెక్టర్ డి.కే. బాలాజీ, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు కలెక్టర్ ఓ. ఆనంద్, నంద్యాల కలెక్టర్ జి. రాజకుమారి, కాకినాడ కలెక్టర్ సాగిలి షాన్ మోహన్, కర్నూలు కలెక్టర్ పి. రంజిత్ బాషా, బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి లకు పతకాలు అందుకున్న వారిలో ఉన్నారు. తొలుత గవర్నర్ రాజ్‌భవన్ నుండి వర్చువల్ విధానంలో శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో స్థాపించిన రెడ్ క్రాస్ థలసీమియా బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. కీలక రక్త మార్పిడి చికిత్స అవసరమున్న పిల్లలు, వ్యక్తులకు మద్దతుగా ఈ పథకం చేపట్టారు. గవర్నర్ మాట్లాడుతూ ఇక రక్త కణ విభజన ఉన్న అన్ని బ్లడ్ సెంటర్లలో ట్రాన్స్‌ఫ్యూషన్ సేవలను విస్తరించాలన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ చైల్డ్ కేర్, మహిళా సంక్షేమం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొలిమహిళ సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్‌లాల్, రెడ్ క్రాస్ ఏపీ రాష్ట్ర శాఖ చైర్మన్ వై.డి. రామారావు, సీఈఓ ఏ.కె. పరీడా, వివిధ జిల్లా శాఖల చైర్మన్లు, రాజ్‌భవన్ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

# ఐపిఎస్‌లు బిందుమాధవ్, అమిత్ బర్దార్‌పై క్రమశిక్షణ చర్యలు నిలిపివేత

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:**ఇద్దరు ఊపీఎస్ అధికారులపై తదుపరి క్రమశిక్షణా చర్యలను నిలిపివేసూప్త ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో హింసాతమ్మ ఘటనలు చోటు చేసుకోవడంతో పల్నాడు జిల్లా అప్పటి ఎస్పీ బిందుమాధవ్,అనంతపురం జిల్లా అప్పటి ఎస్పీ అమిత్ బర్ధార్‌పై ఈసీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. అయితే,ఈ ఘటనకు సంబంధించి ఇరువురు అధికారుల నుండి వివరణ తీసుకున్న ప్రభుత్వం వారిపై తదుపరి క్రమశిక్షణా చర్యలను నిలిపివేసింది. ఈ మేరకు రాష్ట్ర డిజిపికి సిఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు.

# కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## - బైక్‌ను ఢీకొన్న కంటైనర్ ముగ్గురు మృతి

**పెండ్లిమర్రి, మే 8, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైకుపై ప్రయాణిస్తున్న వారిని కంటైనర్ ఢీకొనడంతో ఇద్దరు ఇక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతులు వేంపల్లె శ్రీరామ్‌నగర్ గుటన్టకు చెందిన బాలయ్య, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన మల్లికార్జున, మదనపల్లికి చెందిన మల్లికార్జునలుగా గుర్తించారు. ఘటనా స్థలం వద్దకు స్థానికుల సమాచారంతో పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు మృతితో వారి కుటుంబాల్లో విషాధచాయలు అలుముకున్నాయి. పూర్తి సమాచారం పోలీసుల విచారణలో తేలియాల్సి ఉంది.

# తిరుమల సమాచారం



## గరుడవాహనంపై మలయప్ప

### - కన్నులపండువగా ముగిసిన పద్మావతి పరిణయం

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు నిర్వహిస్తున్నారు. మూడురోజులుపాటు జరిగే ఈ పరిణయోత్సవాలు గురువారం సాయంత్రం కన్నులపండువగా ముగిశాయి. చివరిరోజు సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పస్వామి గరుడవాహనం అధిరోహించగా, శ్రీదేవిభూదేవి పల్లకీపై మరోవైపు నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపైకి మంగళవాయిద్యాలనడుమ వేంచేపుచేశారు. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు,ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. అన్నమాచార్యకళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో పరిణయోత్సవాలు ముగిశాయి. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రకాల రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో అలంకరించి, శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు సదాలక్ష్మి,సురేంద్ర, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. స్వామివారి పరిణయోత్సవం వేళ శేషాచలం కొండల్లో చిరుజల్లులతో వరుణదేవుడు ఆశీర్వదించారు. చల్లటి వాతావరణంలో స్వామివారి పరిణయోత్సవం అత్యంత ఆహ్లాదకరంలో వేడుకగా ముగిసింది.

## తెలుగు ప్రజలకు శ్రీవారి ఆశీస్సులుండాలి

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు రాష్ట్రహైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ లక్ష్మణరావు తెలిపారు. గురువారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌లో ఆయన కుటుంబంతో కలిసి శ్రీవారినిదర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్‌లో రైలింగ్‌ను ఢీకొన్న కారు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళుతున్న భక్తుల కారు మొదటిఘాట్‌లో చివరన కారుటైరు పేలడంతో ప్రమాదానికి గురైంది. తిరుపతికి వెళ్ళేసమయంలో జరిగిన ఈ సంఘటనతో కారు పిట్టగోడ రైలింగ్‌ను ఢీకొంది.

ఈ ప్రమాదంలో కారులో ఉన్న తమిళనాడు భక్తులకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాదంతో ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని వాహనాన్ని తప్పించారు.

## ఎండల్లో వాన.. తిరుమలలో మోస్తరు వర్షం



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో మండే ఎండలకు భక్తులు అల్లాడి పోతున్నారు. దీంతో గత రెండు రోజులుగా పూర్తిగా వాతావరణం మారింది. గురువారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమై తిరుమలలోమోస్తరగూ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో సాయంత్రం చిరుజల్లులతో మొదలైన వర్షం అర్ధగంటపాటు మోస్తరుగాకురిసింది. తొలుత వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షంతో కాస్త వేడి చల్లబడింది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకున్నారు. ఈ వానకు భక్తులు ఆనందంగా పరవశించారు.



## అంతరిక్షంలో నిఘా నేత్రం

### - ఆర్ఐ శాట్-1బి ప్రయోగానికి ఇస్రో సిద్ధం

**శ్రీహరికోట (తడ), మే 8 ప్రభాతవార్త** అంతరిక్షం నుంచి నిఘానేత్రంలా పనిచేసే ఆర్ఐ శాట్-1బి ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. సరిహద్దుల్లో ఉగ్రవాద కదలికలను పసిగట్టడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. ఇఓఎస్-09 పేరుతో ఈ రాడార్ ఇమేజింగ్ శాటిలైట్‌ను ఇస్రో రూపొందించింది. ఈ నెల 18న ఉదయం 6.59 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ద్వారా దీన్ని ప్రయోగించనున్నారు. ఈ స్పై శాటిలైట్ హై రిజల్యూషన్ రాడార్ ఇమేజ్‌తో శక్తివంతమైనదిగా రూపొందించారు. ప్రస్తుతం చోటుచేసుకున్న తీవ్ర పరిణామాల నేపథ్యంలో ఇటువంటి ఉపగ్రహాలు భారత్‌కి అవసరంగా ఉన్నాయని దేశ ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారు. గతంలోను రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చి అక్కడి నుంచి నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకున్న ఘనత ఇస్రోది. రీ శాట్-1ఎ పేరుతోను గతంలో ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించి ఉంది. ప్రస్తుతం అత్యవసర పరిస్థితుల్లో భూ పరిశీలన ఉపగ్రహ అవసరాలను ఇస్రో గుర్తించి శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి సిద్ధమయింది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఏర్పాట్లు జోరందుకున్నాయి. కౌంట్‌డౌన్ తేదీలను ప్రకటించాల్సి ఉంది. ఇఓఎస్-09 ప్రయోగం తర్వాత భారతీయ శాస్త్రవేత్తలు ఇటువంటి శక్తివంతమైన మరిన్ని ఉపగ్రహాలకు రూపకల్పన చేసి ప్రయోగించనున్నారు.

# హైకోర్టునే దారి మళ్లించిన పిఎస్సార్!

## గ్రూప్ - 1 మెయిన్స్ జవాబు పత్రాలు మూల్యాంకనం చేయించలేదని అభియోగం - క్యామ్‌సైన్ మీడియా సంస్థను పెట్టుకుని అక్రమాలు - పమిడికాల్వ మధుసూధన్ రిమాండ్ రిపోర్టులో ప్రస్తావన

**విజయవాడ,మే 8,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఏకంగా హైకోరునే పక్కదోవపట్టించినట్లు అభియోగాన్ని తాజాగా ఎదుర్కొంటున్నారు. 2018లో విడుదలైన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించి మెయిన్స్ జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకనాన్ని రద్దు చేసి, మాన్యువల్ మూల్యాంకనం జరిపించాలని హైకోర్టు ఆదేశించగా వాటిని ఆయన పట్టించుకోలేదన్నది ఆరోపణ,కోర్టు చెప్పినట్లు చేయకుండానే చేసినట్లు...న్యాయస్థానాన్ని నమ్మించేందుకు హాయ్‌ల్యాండ్ వేదికగా ఓ మొక్కుబడి తంతు నడిపించారంటూ పోలీసులు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసారు.ఆ రిపోర్టును అనుసరించి డిజిటల్ మూల్యాంకనంలో అభ్యర్థులకు వచ్చిన మార్కులనే మాన్యువల్ మూల్యాంకనం పేరిట మరోసారి నమోదు చేయించారు. దీని కోసం క్యామ్‌సైన్ మీడియా అనే ప్రైవేటు సంస్థను ముందుపెట్టారు. పోలీసు దర్యాప్తులో ఈ కుట్ర మొత్తం బయటపడింది. ఈ కేసులో రెండో నిందితుడైన క్యామ్‌సైన్ డైరెక్టర్ పమిడికాల్వ మధుసూధన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు బుధవారం న్యాయస్థానంలో హాజరుపర్చారు. ఆయనకు ఈ నెల 21 వరకు రిమాండును విధిస్తూ న్యాయాధికారి దేవకి ఆదేశాలిచ్చారు. పోలీసులు ఈ కుంభకోణంలో పీఎస్ఆర్ ఆంజనేఏయులు,మధుసూధన్‌ల పాత్ర గురించి రిమాండు రిపోర్టులో వివరించారు. 169 గ్రూపు-1 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ 2020లో నిర్వహించిన మెయిన్ పరీక్షలకు 6,807 మంది హాజరయ్యారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్నదానికి విరుద్ధంగా సమాధాన పత్రాల్ని డిజిటల్ మూల్యాంకనం చేయించి 2021 ఏప్రిల్ 28న ఫలితాలు ప్రకటించేసింది. అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అప్పట్లో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉంటూ సర్వం తానై వ్యవహరించిన ఆంజనేయులు న్యాయస్థానాన్ని మభ్యపెడుతూ మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేసినట్లు సృష్టించేందుకు తతంగం నడిపించారు. ఒక రోజున ఏపీపీఎస్సీ అదనపు కార్యదర్శి డి.విశాల,సంయుక్త కార్యదర్శి కెవి ప్రసాద్,ఉప కార్యదర్శి ఐ.నర్సింహమూర్తి,సహాయ కార్యదర్శి బి.వెంకట సుబ్బయ్య,అధికారిణి వెంకటలక్ష్మిని తన ఛాంబర్‌కు పిలిపించారు.

# ఎల్‌జీకి స్వాగతం - సిఎం చంద్రబాబు ట్వీట్

**విజయవాడ మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5800 కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా పరోక్షంగా 2500 పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందిందని సీఎం తెలిపారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయనానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫోటోను సీఎం షేర్ చేశారు.

# ప్రైవేటు బడుల్లో ఆర్టీఇ ప్రవేశాలకు రేటింగ్ ఆధారంగా ఫీజులు

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:**విద్యా హక్కు చట్టం క్రింద ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా కల్పించే ప్రవేశాలకు ఫీజులు నిర్ణయించడంపై పాఠశాల విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది.ప్రతి ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రభుత్వం 25 శాతం సీట్లలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తోంది.ఈ అంశంలో న్యాయస్థానం ఉత్తర్వులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రైవేటు పాఠశాలల్లో చేరే విద్యార్థులకు ఫీజులను నిర్ణయించేందుకు ప్రభుత్వం ఇటీవల వేసిన కమిటీ సమావేశమైంది. సదుపాయాల ఆధారంగా ప్రైవేటు పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,953 ప్రైవేటు పాఠశాలలు ఉండగా,వీటిల్లో ఒక స్టార్ ఉన్నవి 95,రెండు స్టార్లు ఉన్నవి 3,240,మూడు స్టార్లు 5,730,నాలుగు స్టార్లు ఉన్నవి 708 ఉన్నాయి. ఐదు స్టార్ల రేటింగ్ పొందిన ప్రైవేటు పాఠశాల రాష్ట్రంలో ఒక్కటీ లేదు. ఈ రేటింగ్ ఆధారంగా ఫీజులను ప్రతిపాదించారు. ఒక స్టార్ ఉన్న బడులకు సగటున 8 వేలు,రెండు స్టార్లు ఉన్న వాటికి రూ.9వేలు,మూడు స్టార్లు ఉంటే రూ.10 వేలు,నాలుగు స్టార్లు ఉన్న వాటికి రూ.12 వేలు,ఐదు స్టార్లు ఉంటే రూ.15 వేలు ఇవ్వాలని సమావేశంలో అధికారులు ప్రతిపాదించారు.



# రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటు చేయండి

## - సిఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేసిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడువినతి పత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అందజేసారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మరింత అభివృద్ధి చేయడానికి జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు అత్యవసరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఅభిప్రాయపడ్డారు.. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాన్ని రాయచోటిలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా, శ్రీనివాసపురం వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద రూ.290 కోట్ల నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే రాయచోటి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు రాయచోటి నియోజకవర్గంలో మిగిలిన మున్సిపాలిటీల్లో నెలకొన్న సాగునీటి సమస్యలపై కూడా మంత్రి చంద్రబాబు నాయుడికి వివరించి, తక్షణ పరిష్కారం కోసం నిధుల కేటాయింపు జరగాలని కోరారు.

# కొండపై హోటళ్లలో చైనీస్ వంటకాలు నిషేధం

## - భక్తులకు సాంప్రదాయ వంటకాలు అందించాలి - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** దేశంనలుమూలల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు కొండపై హోటళ్ళలో చైనీస్ వంటకాలు పూర్తిగా నిషేధిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రకటించారు. ఈ ఆహారపదార్థాలు భక్తుల ఆరోగ్యానికి హానికరంగా మారాయని అన్నారు. తిరుమలలోని అన్ని హోటళ్ళ యాజమాన్యం భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలోఉంచుకుని సాంప్రదాయ వంటకాలు తయారుచేసి పూర్తిగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పుణ్యక్షేత్రం తిరుమలలోని హోటళ్ల నిర్వాహకులు, పనిచేస్తున్న సిబ్బంది కూడా సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తులకు సేవలందించాలని ,ముఖ్యంగా తెలుగుసాంప్రదాయంఉట్టిపడాలని చెప్పారు. గురువారం మధ్యాహ్నం తిరుమలలోని ఆస్థానమండపంలో హోటళ్ళ నిర్వాహకులు, సిబ్బందితో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్, ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, విఎస్ఒలు సదాలక్ష్మి, సురేంద్ర,క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ దేశ:ంలోని ఇతర రాష్ట్రాల నుండి విదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు సాంప్రదాయ వంటకాలను అందించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోటళ్ళలో పరిశుభ్రత ,నిర్వహణ చక్కగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారపదార్థాలను అందించాలన్నారు. తిరుమలయాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కల్పించాలన్నారు. హోటళ్ళ నిర్వాహకులు చేసే చిన్నచిన్న పొరబాట్ల వల్ల భక్తులు చాలా అసంతృప్తితో వెళుతున్నారని చెప్పారు. హోటళ్ళ నిర్వాహకులు చట్టబద్ధమైన నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. టిటిడి ఆరోగ్యవిభాగం ప్రతి రోజూ చేయాల్సిన పనులతో చెక్‌లిస్ట్ అందిస్తుందని, దాన్ని తప్పకుండా ఆచరించాలన్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు హోటళ్ళ నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంతోబాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో 33 అన్నప్రసాద కౌంటర్లలో టిటిడి నాణ్యమైన భోజనం అందిస్తోందన్నారు. భగవంతుని సన్నిధిలోని హోటళ్ళలో కూడా అదే స్ఫూర్తితో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన శుచిగా సాంప్రదాయ ఆహారపదార్థాలు అందించాలని చౌదరి సూచించారు.

# మద్యం కుంభకోణం కేసు: ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి అరెస్ట్‌లో నిబంధనలు పాటించాం

## - హైకోర్టుకు నివేదించిన అడ్వకేట్ జనరల్

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కెసిరెడ్డి అరెస్ట్ విషయంలో సిఐడి అధికారులు నిబంధనలు పాటించారని, అడ్వకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు తెలిపారు. అరెస్ట్‌కు కారణాలను తెలియచేసామన్నారు. అరెస్ట్ అనంతరం సంబంధిత అథారిటీ నునండి అనుమతి రాగానే అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్)సెక్షన్లను చేర్చామన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే కోర్టు కెసిరెడ్డికి రిమాండ్ విధించిందన్నారు. ఇరువైపు వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు,జస్టిస్ కె.మన్మథరావులతో కూడిన ధర్మాసనం బుధవారం ప్రకటించింది. తన కుమారుడు కెసిరెడ్డిని రిమాండ్‌కు పిటీషన్ వేశారు. సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపిస్తూ, పిటీషనర్‌ను అరెస్ట్ చేసిన 24 గంటల తర్వాత నిందితుడిగా చేర్చారని తెలిపారు.

అరెస్ట్‌కు కారణాలను పేర్కొంటూ అందచేసిన నోటీసులో సీపీ యాక్ట్ క్రింద సెక్షన్లు నమోదు చేసినట్లు వెల్లడించలేదని చెప్పారు. రిమాండు రిపోర్టులో మాత్రం ఆ సెక్షన్లను చేర్చారన్నారు. అరెస్ట్ విషయంలో అధికారులు నిబంధనలను పాటించలేదన్నారు.

రిమాండ్ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు.

# ఆంధ్ర తెలంగాణ రైల్వే సరిహద్దుల్లో రూ.426 కోట్లతో రైల్వే డబ్లింగ్ పనులు

**రాజంపేట అర్బన్, మే8 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో మరో కొత్త రైల్వే డబుల్ లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే బోర్డు 426 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే 28.50 కిలోమీటర్ల దూరం కొత్త రైల్వే డబుల్ లైన్ నిర్మాణంతోపాటు ఇతరు పనులు చేపట్టేందుకు గురువారంటెండర్లనుఆహ్వానించింది.రేవూరురామాపురంసంత్ సేవాలాల్ మహారాజు రైల్వే స్టేషన్ మధ్య(36.60 కిలోమీటర్ నుంచి 65.10 కిలోమీటర్ల చైనేజ్ వరకు కొత్త రైల్వే డబుల్ లైన్ పనులు చేపడతారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని మోటుమర్రి విష్ణుపురం మధ్య రైల్వే లైన్ సిగ్నలింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనులు కూడా చేపడతారు. రెండేళ్ల లోగా ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అదేవిధంగా రాష్ట్రంలో గుంటూరు నంబూరు రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ 03 వద్ద నాలుగు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులను చేపడతారు. అలాగే నల్లపాడు బండారుపల్లె వద్ద లెవెల్ క్రాసింగ్ 06 వద్ద రెండు లైన్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపడతారు. ఇందుకు కేంద్ర రైల్వే బోర్డు 106.65 కోట్ల నిధులు కేటాయించింది. పెడన మచిలీపట్నం లెవెల్ క్రాసింగ్ 38 వద్ద , మాజెల్ల గుడ్లవల్లూరు లెవెల్ క్రాసింగ్ 12 వద్ద రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు 108.03 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా రామవరప్పాడు నిడమనూరు రైల్వే స్టేషన్ల మధ్య జాతీయ రహదారి 16న కలుపుతూ కేసరి పల్లె వద్ద లెవెల్ క్రాసింగ్ 20 వద్ద 108.19 కోట్లతో రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడతారు.

## పాస్టర్ ప్రవీణ్‌కేసులో రూ.5 లక్షలు కట్టాలి: కెఎపాల్‌కు హైకోర్టు సూచన

**విజయవాడ.మే8,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు విషయంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన పిల్ ను హైకోర్టు విచారించింది. ఆ కేసును సిబిఐతో విచారణ జరిపించాలని పిల్ లో కెఏపాల్ కోరారు. ఆ వ్యాజ్యాన్ని ఆయన సదుద్దేశంతోనే దాఖలు చేశారన్న రుజువు కోసం కోర్టు రిజిస్ట్రీ వద్ద రూ. 5లక్షలు కట్టాలని సూచించింది. ఆ సొమ్ము చెల్లించిన తర్వాతే విచారణ ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. హైదారాబాద్ నుంచి రాజమండ్రి వస్తూ మార్గమధ్యంలో అనుమానస్పద పరిస్థితుల్లో సువార్తకుడు పాస్టర్ ప్రవీణ్‌కుమార్ చనిపోయారు.ఈ కేసుపై ప్రత్యేకంగా దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశించింది.ప్రవీణ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోయారని విచారణ అనంతరం పోలీసు నిర్ధారించింది. అదే విషయం ప్రకటించింది.ప్రవీణ్‌కుమార్ మరణంపై అనేక అభియోగాలను పాస్టర్ కె.ఏ పాల్ చేసారు. ప్రవీణ్ మృతి ఘటనపై ఆయన ఏపీ హైకోర్టులో పిల్ వేసారు.తానే స్వయంగా కేసును వాదిస్తూ ఈ ఘటనపై సీబీఐ విచారణ కోరారు.

వార్త

కొంత మందిని ఎల్లకాలం, అందరిని కొంతకాలం మోసం చేయగలరేమో కాని ఎల్లకాలం అందరిని మోసం చేయాలనుకోవడం అసాధ్యం.

-అబ్రహాం లింకన్

# సూత్రధారులే మూలం

ఎన్ని చట్టాలు చేసినా, మరెంతమంది అధికారులను నియమించినా, మరెన్ని సార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తూనేఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. గత నెలలో కోట్లాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు స్మగ్లర్లతోసహా పట్టుబడ్డాయి. గత నెలే కాదు అంతకుముందు కూడా ఈ ఎర్రచందనం తరలింపు నిరాటంకంగానే కొనసాగింది. ఈ అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేకటాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులను కల్పించారు. ప్రాణాలకు తెగించి సిబ్బంది శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏ మాత్రం వెరవడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు, చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు వాడుతున్న తుపాకులు, మారణాయుధాలే సజీవ సాక్ష్యం. గత యేడాది ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. వారు తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి, చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆ వైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతులజాబితా సైడ్స్‌లోకి చేర్చారు. దీంతో ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్ద గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అవి అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడం స్మగ్లర్లు ఈ దుంగలను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు పొంది తరలింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుండి ఓడల ద్వారా తరలిపోతున్నాయి. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. అదేకాదు, మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా యధేచ్ఛగారవాణా జరుగుతున్నట్లు సమాచారం. ఈ చెట్లకు ఎందుకు ఇంత విలువ వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారనే విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదనే ప్రచారం జరిగినా అది తప్పు అని తేలిపోయింది. అణు ఇంధనం తయారీలోనూ, శృంగార సామర్థ్యం పెంచేమందుల్లో వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ వాటిని తాము ఎందుకు కొంటున్నారు, ఎందుకు ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీటి ధర మాత్రం యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అంతర్జాతీయ బయో డైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్లు పలుకుతుందని చెబుతారు. అందుకే రాయల సీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికి తోడు అటవీ శాఖ సిబ్బంది అధికారులు కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిట వరాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా మిగులుతున్నాయనేందుకు వీగిపోతున్న కేసులను పరిశీలిస్తే అర్థమవుతుంది. దీంతో పట్టుబడుతున్నది, జైళ్లల్లో మగ్గుతున్నది కేవలం పొట్ట కూటి కోసం రోజువారీ కూలీకి వస్తున్న తమిళనాడుకు చెందిన నిరుపేదలే. ఇలా పట్టుబడిన వారు కూడా శిక్షలు అనుభవించి మళ్లీ అదే వ్యాపకంలో మునిగిపోతున్నారు. డబ్బు ఆశ చూపి కొందరు పెద్దలు అమాయక కూలీలను ఇందులోకి దించుతున్నారు. వీరి వెనుక ఉన్న సూత్రధారులు బయటకు రావడం లేదు. ఆ సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ వృక్ష సంపదను కాపాడగలుగుతారు.

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో, లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

## ప్రజావాక్కు



### శత్రువుకి బలమైన సందేశం

**భారతదేశం** తలపెట్టి, ముప్పావు గంటలోనే ముగించిన, సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ అభినందనీయం. రెండు వారాల క్రితంకాశ్మీరులోని పహెల్గాంలో అమాయక పర్యాటకులపై దాడికి తెగబడ్డ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మూలాల్ని అంతంచేసే తలంపుతో తలపెట్టిన ఈ సైనిక చర్య భారత్ శక్తియుక్తులను తెలిపేది. తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు తాజా హెచ్చరిక లాంటిది. భారత దేశానికి వ్యతిరేకంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహించడంపాకిస్థాన్‌కు కొత్తకాదు. 1947నుండి ఇప్పటికి నాలుగు సార్లు యుద్ధానికి తెగబడినా, లెక్కకు మిక్కిలి సార్లు భారత్‌పైకి ఉగ్రవాదుల్ని ఉసిగొల్పినా భారత్ సంయమనం కోల్పోలేదు. ఆ సందేశం అర్థంచేసుకుని ఉగ్రవాదుల్ని వదులుకోవడమా, లేదా భారత్‌తో తలపడి సర్వనాశనాన్ని కొనితెచ్చుకోవడమాఅన్నది ఆదేశపువిజ్ఞతపై ఆధారపడి ఉంది.

– డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### గురుకుల ఇంటర్ సమ్మర్ క్యాంపులు

**ఇటీవల**ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం చాలా సంతోషకరం. ఒక సంవత్సర కాలంపాటు చదివిన విద్యార్థులుఫెయిల్ అయారు. కానీ కేవలం 20రోజులలో సమ్మర్ క్యాంపులు నిర్వహించి తప్పనిసరిగా అన్ని సబ్జెక్టులు పాస్ కావాలని లేనిచోమెమొలు జారీ చేయడం సరికాదు. ఇలా అయితే విద్యార్థులు లెక్చరర్స్ భవిష్యత్తులో వచ్చే క్యాంపుకు ఆసక్తి చూపుతున్నారు. ఉన్న 10 రోజులలో అందరు విద్యార్థులు హాజరయ్యే విధంగా ప్రిన్సిపాల్ కృషి చేయాలి. వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపుకు వచ్చిన లెక్చరర్స్‌కు అదనపు వేతనాలు ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

### దడ పుట్టిస్తున్న సుంకాలు

**అమెరికా** అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలు ప్రపంచ దేశాలకు దడ పుట్టిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలు చూపి వీసాలు, వగైరా రద్దు చేయడానికి వెనుకాడడం లేదు. వ్యాపారులు, విద్యార్థులు ఉద్యోగులపై ఆంక్షల పంజా విసురుతున్నారు. అక్కడ మనవారి పరిస్థితి గందరగోళంగా ఉంది. ట్రంప్ 2.0 హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది.

-ఆర్. వెంకటేశ్, బెంగళూరు

### తూకాలలో మోసాలు ఆగేదెలా?

**రాష్ట్ర** వ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీని వల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టె తూకం బాట్లు కిలో వుండడం లేదు. ఎలెక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు. పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనయినా తూనికలు కొలతలశాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### మెరుపుదాడులు న్యాయమే

**భారత్** జరిపిన మెరుపు దాడులు న్యాయమైన డిమాండును ఒకింత న్యాయం చేసినట్టే. ఎందుకంటే 28 మంది పౌరుల ప్రాణాలను పొట్టన పెట్టుకొని పైశాచిక ఆనందం పొందిన ఉగ్రవాదులను చావుదెబ్బ కొట్టినట్టు అయ్యింది. అంత మాత్రమే కాదు ఉగ్రవాద స్థావరాలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టి సమాధానము ఇచ్చినట్టు అయ్యింది భారత్ వల్ల పాకిస్థాన్ లోని ఆర్మీ కానీ సాధారణ పౌరులు కానీ నష్టపోలేదని గుర్తించాలి అంత మాత్రమే కాదు ప్రపంచ దేశాల సమ్మతితో భారత్ ఈ పని చేయడంతో పాకిస్థాన్ ఒంటరిగా మారింది. మొత్తం మీద ఈ దాడులు చేయడం ద్వారా దేశ సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడడమే ధ్యేయం

-భారత అవినాష్, జనగామ

### అభివృద్ధికి దూరం చేయడం తగదు

**రాష్ట్రంలో** ఏప్రభుత్వం అధికారంలోఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయకక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయకక్ష్యలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటినచెట్లు, మొక్కలపైకూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనేభేదం లేకుండా ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి. పని.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం!

**అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమ శాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు.**



డాక్టర్ మోటె చిరంజీవి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో బీభత్సం సృష్టించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగుల్చింది. పలు జిల్లాల్లో పంట నష్టం వాటిల్లగా, రహదారులు, ధాన్యం కేంద్రాల వద్ద అన్నదాతలు ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. గతంలో కొంత వానకు పడిపోగా, గత కొద్ది రోజులుగా కురిస్తున్న వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అరబెట్టిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు పెట్టారు. వరితోపాటు మామిడి, మొక్క జొన్న, ఉద్యానం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన అకాల వర్షాలు, గాలివానతో రైతులకు నష్టం కలిగింది. ధాన్యాలు తడిసి రైతులు మార్కెట్లలో అవస్థలుఎదుర్కొన్నారు. పలు జిల్లాల్లో గత కొన్ని రోజులుగా కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులు రైతులను నట్టేట ముంచాయి. నల్గొండ, ఖమ్మం, జనగామ, కరీంనగర్, ఆదిలాబాద్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో గాలివానకు పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. మామిడి కాయలు రాలిపోయాయి. కల్లాలు, మార్కెట్లు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల సుమారు రెండు గంటలకు పైగా వీచిన బలమైన గాలులకు జనం భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్లు, రైస్ మిల్లుల పైకప్పు రేకులు ఎగిరిపోగా, షెడ్లు, గోడలు కూలిపోయాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లిలో అత్యధికంగా 4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కపోతతో వాతావరణం వేడిగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుంటున్నాయి. భారీ వర్షంతో రోడ్లు మునిగిపోయాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు పడిపోయాయి. జిల్లాలో వైరా కొణిజర్ల, ఏన్కూరు, ముదిగొండ, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లోనూ భారీగా వర్షం కురిసింది.



కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచిపోయింది. వైరాలో చెట్లు నేలకూలాయి. కురిసిన భారీ వర్షానికి ఎదులాబాద్ కొనుగోలు కేంద్రంలోని ధాన్యమంతా పక్కనే ఉన్న కాలువలోకి కొట్టుకుపోయింది. తూకమేసిన ధాన్యం బస్తాలుసైతం తడిసిపోయాయి. ఉదయం రైతులు కాలువలో నుంచి ధాన్యాన్ని తీసి ఆరబెట్టుకున్నారు. ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అధికారులు లారీలను ఏర్పాటు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఎదులాబాద్, మాధారం కేంద్రాల్లో ధాన్యం సేకరణ నత్త నడకన సాగుతోందని తెలిపారు. కాగా, కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, యాదాద్రి, జనగామ, మంచిర్యాల, ఆసిఫాబాద్, నల్గొండ, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కొన్నిచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని తెలిపింది. వ్యవసాయ మార్కెట్ యార్డులలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులు తడిసిపోయాయి. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు అల్లాడిపోయారు. సీసీ కల్లంపై పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరడంతో ధాన్యం తడిసింది. మార్కెట్‌కు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఎక్కువగా ఉందంటూ వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో కోపోద్రిక్తులైన రైతులు మార్కెట్ గేటును మూసివేశారు. దీంతో అధికారులు రైతులను సముదాయించి, వ్యాపారులను పిలిపించి, వారు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. మిగతా గ్రామాల రైతుల ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో, రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు టార్పాలిన్ కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు. అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు. ●

# హోదా పెరిగినా ప్రాధాన్యత ఏది?

అంకం నరేష్

ప్రాథమిక విద్యావ్యవస్థలో వారు సీనియర్ ప్రధానోపాధ్యాయులు. కానీ హోదా పెరిగినా వారి ప్రాధాన్యత పెరగడం లేదు. రావలసిన హక్కులు ఇవ్వవలసిన బాధ్యతలు ఇవ్వడం లేదు. సరైన జాబ్ చార్ట్ లేక ఏళ్లుగా అన్నింటిలో వివక్ష ఎదుర్కొంటున్నారు. పాఠశాల సముదాయ సమావేశాలను కార్యదర్శి హోదాలో నడిపించాల్సిన పిఎస్ హెచ్‌ఎంలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల పొందవలసిన హోదా పొందడం లేదు. అలాగే ఉన్నత పాఠశాలల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్లతో సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్‌ఎంలకు పరీక్ష విధులు, ఎన్నికల విధులలో వారితో సమాన హక్కులు దక్కడం లేదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 5500 మంది వరకు ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్‌ఎంలు పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వు నెంబర్ 6225 ప్రకారం ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులకు జరిగే పాఠశాల సముదాయ సమావేశంలో కన్వీనర్ అయిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుతో పాటు ఆ పాఠశాల సముదాయంలో పనిచేస్తున్న సీనియర్ పిఎస్ హెచ్‌ఎంకు కార్యదర్శి హోదా ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు కార్యదర్శి హోదాలో ఎస్‌జిటి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించాలి. కానీ ఆదేశాలు ఉన్నా కొందరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల కార్యదర్శి హోదాను పొందలేకపోతున్నారు. అలాగే కాంప్లెక్స్ పాఠశాలకు వచ్చే నిధుల ఖర్చు విషయంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పిఎస్ హెచ్‌ఎంతో కలిపి సంయుక్తంగా బ్యాంకు ఖాతా తెరిచి నిధులను ఖర్చుపెట్టాలి. కానీ చాలాచోట్ల అలా జరగడం లేదు. ఇటీవల జరిగిన పిఎస్ హెచ్ఎం పదోన్నతులలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కాకుండా మంజూరి పోస్టు ఉండి తక్కువ విద్యార్థులు ఉన్నా కూడా అక్కడ పిఎస్ హెచ్ఎం పోస్టులను ఇచ్చారు. దీనివల్ల హోదా పెరిగినా ప్రాధాన్యత పెరగని పరిస్థితి నెలకొంది. అలాగే హేతుబద్ధీకరణ నిబంధనలలో పిఎస్ హెచ్ఎం పోస్టులను సీనియర్ ఎస్జీటీగా



పరిగణలోకి తీసుకోవడం వల్ల చాలామంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బదిలీలలో తీవ్రంగా నష్టపోతున్నారు. పిఎస్ హెచ్ఎం పోస్ట్ అనేది స్కూల్ అసిస్టెంట్స్ పోస్ట్‌తో సమానహోదా కలిగిన పోస్ట్ కానీ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇతర విధులలో కూడా వివక్ష ఎదుర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక కులసర్వేలో హోదాకు తగిన సూపర్వైజర్ బాధ్యతలు ఇవ్వకుండా ఎన్యుమరేటర్‌గా చాలా జిల్లాల్లో ఎంపిక చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు ఇతర ఎన్నికలలో ఎన్నికల సిబ్బంది ఎంపికలో భాగంగా సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు సహాయ రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు ఇస్తున్న అదే సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్‌ఎంలకు ఆ బాధ్యతలు కేటాయించడం లేదు. రేషనలైజేషన్ నిబంధనలో భాగంగా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను వేరుగా లెక్క కట్టినట్లు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను లెక్కకట్టాలి. అలాగే విద్యార్థులతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్‌ఎంను ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలలకు సంబం ధించిన బోధన అభ్యసన ప్రక్రియ బోధన పద్ధతులపై ఏళ్ల గా పనిచేస్తున్న పిఎస్ హెచ్‌ఎంలకు అనుభవం ఉంది. కావున ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పోస్టు అయిన మండలం నోడల్ అధికారి పోస్టును అన్ని అర్హతలు ఉన్న సీనియర్ పిఎస్ హెచ్‌ఎంలకు ఇస్తే క్షేత్రస్థాయిలో ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పటిష్టమవుతుంది. అలాగే పిఎస్ హెచ్‌ఎంలకు సంబంధించిన జాబు చార్ట్‌ను రూపొందించి వారి బాధ్యతలను విధులను పొందుపరచాలి. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి పిఎస్ హెచ్‌ఎంకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి. మొత్తంగా ప్రభుత్వం చిన్నబడుల పెద్ద సార్ల సమస్యలను పరిష్కరించాలి. ఉన్నత పాఠశాలల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్లతో సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్‌ఎంలకు పరీక్ష విధులు, ఎన్ని కల విధులలో వారితో సమాన హక్కులు కల్పించాలి. పాఠశాల విద్యలో పునాది అయినా ప్రాథమిక విద్య బాగుపడితేనే ఉన్నత విద్య పటిష్టమవుతుంది. ●

# సముద్ర శక్తిగా రాంబిల్లి స్థావరం

యేచన్ చంద్ర శేఖర్

ఆధునిక జలాంతర్గాములు (సబ్ మెరైన్) సాంప్రదాయ అణ్వాయుధాల ద్వారా సముద్రం, భూమిపై దాడి చేయగలవు. యుద్ధ అవసరాలతో పాటు జలాంతర్గాములను, ప్రత్యేకదళాల కార్యకలాపాలు నిఘాకు సైతం ఉపయోగించవచ్చు. ప్రపంచంలోని ఆధునిక నావికాదళాలు జలాంతర్గాములను ప్రధానంగా ప్రాదేశిక జలాల్లో శత్రు మూకలను నిరోధించేందుకు ఉపయోగిస్తాయి. గ్లోబల్ ఫైర్‌పవర్ ర్యాంకింగ్స్ ప్రకారం ప్రపంచంలో శక్తివంతమైన జలాంతర్గాములు గల దేశాల జాబితాలో వరుసగా అమెరికా, రష్యా, చైనా, ఇరాన్, జపాన్, దక్షిణ కొరియా భారత్ ఏడవ స్థానంలో ఉంది. సెప్టెంబర్ 2024నాటికి ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, చైనా భారతదేశం మాత్రమే అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి. అయితే హిందూ మహాసముద్రంలో విస్తరిస్తున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవాలనే ఉద్దేశంతో భారతదేశం ఒక కొత్త అత్యాధునిక నావికా స్థావరాన్ని ఆవిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని రాంబిల్లి గ్రామాన్ని ఎంచుకుంది. ఈ స్థావరం, భారతదేశ యుద్ధనౌకలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములకు కేంద్రంగా పనిచేస్తుంది. దక్షిణాసియా భద్రతా వ్యవహారాల అంశాల నిపుణులు, కింగ్స్ కాలేజ్ లండన్‌లో సీనియర్ అంతర్జాతీయ సంబంధాల లెక్చరర్ వాల్టర్ లాడ్విగ్ ప్రకారం, కొత్త ఐఎన్ఎస్ అరిధమాన్‌తో సహా భారతదేశ అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాముల సముదాయానికి ఈ కేంద్రం మద్దతు ఇస్తుంది. "ప్రాజెక్ట్ వర్ష" కింద రాంబిల్లి స్థావరం మొదటి దశ దాదాపు పూర్తయింది. 2026లో ప్రారంభించబడిన తర్వాత, దీనిని ప్రాజెక్ట్ సీబర్డ్ కింద కార్వార్ స్థావరంలో జరుగుతున్నట్లుగా దశలవారీగా విస్తరించే అవకాశం ఉంది. ఇది భారత నావికా దళం సామర్థ్యాన్ని మెరుగుపరచడంతోపాటు అణు జలాంతర్గాముల కార్యాచరణ గోప్యతను నిర్ధారిస్తుంది. ఈ సంవత్సరాంతంలో రాంబిల్లి వద్దఏర్పడబోయే ఈ స్థావరంలో అణుశక్తితో నడిచే మూడవ జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ అరిధమాన్‌ను ప్రవేశపెట్టనుంది. 7,000టన్నుల బరువుతో అణు బాలిస్టిక్ క్షిపణులతో అమర్చబడిన ఈ నౌక గతంలో ప్రవేశపెట్టబడిన ఈ శ్రేణికి చెందిన ఐఎన్ఎస్ అరిహంత్ ఐఎన్ఎస్ అరిఘాత్ కంటే పెద్దది. ఈ అణు జలాంతర్గాములు ప్రస్తుతం సముద్రంలో భారతదేశం అణు నిరోధక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. హిందూ మహాసముద్రం విస్తృత ఇండోపసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక ఆధిపత్యం కోసం భారత్‌చైనాల మధ్య పెరుగుతున్న పోటీ నేపథ్యంలో ఇది అత్యంత కీలకమైన పరిణామం. ఇప్పటి వరకు, ప్రపంచంలో కేవలం రష్యా, చైనాలు మాత్రమే స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాయి. భారతదేశం విశాఖపట్నంలోని తూర్పు నేవల్ కమాండ్ నుండి 50 కిమీ (31 మైళ్ల) దూరంలో వ్యూహాత్మకంగా నిర్మిస్తున్న రాంబిల్లి స్థావరంలో ఏకంగా 12 జలాంతర్గాములను, ప్రత్యేకించి అణు జలాంతర్గాములను లంగరు వేసుకోవచ్చు. చైనా హైనాన్ ద్వీపంలో గల అణు జలాంతర్గామి స్థావరం లాగానే రాంబిల్లిలో కూడా సముద్రపు నీటిలోతు ఎక్కువగా ఉండదంతో జలాంతర్గాములు ఉపగ్రహాల నిఘా పరిధిలోకి వచ్చే



అవకాశాలు ఉండకపోవడమే కాకుండా సునాయాసంగా సంచరించగలవు. జలాంతర్గాములు సముద్రంలోని సొరంగ మార్గాల ద్వారా హబ్‌కు చేరుకునేలా నిర్మాణాలు చేపట్టేందుకు పదేళ్లకుపైగా పట్టింది. 2004లో ప్రారంభించబడిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టులో భాగంగా స్ట్రాటజిక్ స్ట్రయిక్ న్యూక్లియర్ సబ్‌మెరైన్స్ (ఎస్ఎస్బిఎన్) పేరుతో నాలుగు అణుజలాంతర్గాముల నిర్మాణానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టును 2004లో ప్రారంభించారు. రష్యా సహకారంతో మొట్టమొదట ప్రారంభమైన ఐఎన్ఎస్ అరిహంత్‌ను అనేక ట్రయల్స్ అనంతరం ఆగస్టు 2016లో నేవీకి అప్పగించారు. రెండవ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్‌ను 2024 ఆగస్టు 29న రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. వీటిని అరిహంత్ క్లాస్ అణు జలాంతర్గాములుగా పరిగణిస్తారు. ఈ ప్రాజెక్ట్‌లో వస్తున్న మూడో అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిధమాన్ గతేడాది అక్టోబరులోనే ట్రయల్స్‌కు వెళ్లింది. దీన్ని త్వరలోనే కమిషనింగ్ చేసినేవీకి అప్పగించనున్నారు. 7వేల టన్నుల సామర్థ్యంతో 3,500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల ఈ అణు జలాంతర్గామి మరిన్ని కే4 క్షిపణులను మోసుకెళ్తుంది. రాంబిల్లిలోని "ప్రాజెక్ట్ వర్ష తూర్పు తీరంలో పహారా కాస్తుంది. కార్వార్ నౌకాదళ స్థావరంలో పలు మౌలిక ప్రాజెక్టుల ప్రారంభంతో 32నౌకలు, జలాంతర్గాములతోపాటు మరికొన్ని నౌకలు అందుబాటులోకి రానున్నాయి. అత్యధిక కాలంపాటు నీటి అడుగున ఉండేందుకు, ఖండాంతర క్షిపణులను గుట్టుగా మోసుకెళ్లేందుకు అణు జలాంతర్గాములకు లోతైన సముద్ర జలాలు అత్యంత అనువైన ప్రాంతం. అంతేకాదు రూ.90 వేల కోట్ల వ్యయంతో రహస్యంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ (ఏటివి) ప్రాజెక్ట్‌లో భాగంగా నాల్గవ ఎస్ఎస్బిఎన్ ఇప్పటికే నిర్మాణంలో ఉంది. ఇదిదాదాపు రెట్టింపు సామర్థ్యం అనగా 13,500టన్నులతో ప్రస్తుత 83 మెగావాట్ల డిజైన్ కన్నా మరింత అధునాతనమైన 190 మెగావాట్ల ప్రెషరైజ్డ్ లైట్‌వాటర్ సాంకేతికతతో అందుబాటులోకి రానుంది. ఇవే కాకుండా సంప్రదాయ యుద్ధాలకోసం రూపొందించిన ఆరు అణుశక్తితో నడిచే దాడి జలాంతర్గాముల (ఎస్ఎస్ఎన్)కోసం గత సంవత్సరం అక్టోబర్‌లో, భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ రూ.40 వేల కోట్ల బడ్జెట్‌తో దాదాపు 9,800 టన్నుల బరువున్న మొదటి రెండు జలాంతర్గాముల నిర్మాణానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. రాంబిల్లి భారతదేశ తూర్పు పార్శ్వాన్ని సురక్షితం చేసే బాధ్యతను చేపడుతుండగా, పశ్చిమ తీరాన్ని కూడా ఏమాత్రం విస్మరించడంలేదు. భారత ప్రభుత్వం ఇటీవల కార్వార్‌లో ప్రాజెక్ట్ సీబర్డ్ కింద రూ.2 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో కొత్త కార్యాచరణ, మరమ్మత్తు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ప్రారంభించింది. ఈ నవీకరణ పనులు పాకిస్థాన్ దుందుడుకు చర్యలను ధీటుగా తిప్పికొట్టేందుకు భారత నావికాదళానికి కీలకమైన వ్యూహాత్మక మద్దతును అందిస్తాయి. ప్రాజెక్ట్ ఎస్4గా పిలవబడే నాల్గవ అణు జలాంతర్గామి కూడా ప్రస్తుతం ట్రయల్స్‌లో ఉంది. ఇది ప్రాజెక్ట్ సీబర్డ్"లో భాగంగా కర్ణాటకలోని కార్వార్ స్థావరం పశ్చిమ తీరాన్ని కాపాడుతోంది. "ప్రాజెక్ట్ సీబర్డ్"దశఐఐఏ కార్వార్లో 32యుద్ధనౌకలను మోహరించేందుకు వీలు కల్పిస్తుంది. లోపలి నౌకాశ్రయం ఇప్పటికే సిద్ధం కాగా అవసరమైన బ్రేక్ వాటర్స్ జెట్టీలతో బాహ్యానౌకాశ్రయం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దశ ఐఐబి పూర్త యిన తర్వాత, 25 కి.మీ. పొడవైన స్థావరం 50 యుద్ధ నౌకలు, జలాంతర్గాములు 40 సహాయక నౌకలను మోహ రించేందుకు అనువుగాఉంటుంది. భారతదేశ ప్రాదేశిక జలాల పరిరక్షణలో భాగంగా వ్యూహాత్మక నిరోధకతను స్థాపించడంలో భారత నావికాదళం పాత్ర ఎంతో కీలకమైనది. ముఖ్యంగా హిందూ మహా సముద్రప్రాంతంలో చైనా ప్రభావంపెరు గుతున్న సందర్భంలో, సంభావ్య ప్రత్యర్థులను అరికట్టడాని కి, నావికాశక్తిని ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్వదేశీ విమాన వాహకాలు జలాంతర్గాములు వంటి అధునాతన నావికాదళ ఆస్తుల అభివృద్ధితో, పటిష్టమైన సముద్ర శక్తిగా మారడానికి రాంబిల్లి స్థావరం ఒక గొప్ప మైలురాయి. ●

09-5Pg5exJ.qxd:09-5Pg5exJ.qxd 1/1/02 6:17 AM Page 1



# ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాం

## క్షిపణి వ్యవస్థలను ధ్వంసంచేసాం

### అఖిలపక్ష సమావేశంలో నాయకులకు వివరించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, మే 8:** పాకిస్తాన్‌లో ఉగ్ర స్థావరాలను ధ్వంసంచేసిన తర్వాత లాహోర్‌లోని క్షిపణి డిఫెన్స్ వ్యవస్థను సైతం ధ్వంసం చేసిన భారత రక్షణరంగ కార్యాచరణను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష సమావేశంలో విపక్షాలకు వివరించారు. గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అధ్యతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీల నాయకులకు ఆపరేషన్ సింధూర్ వివరాలను వెల్లడించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై జరిగిన దాడులు, పివోకేలో జరిగిన దాడుల వివరాలను వివరించారు. సమావేశంలోనే 100 మందికిపైగా ఉగ్రవాదులను హతమార్చినట్లు రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని, పాకిస్థాన్ మళ్లీ దాడులకు పూనుకుంటూ భారత్ పరంగా ఈసారి మరింత తీవ్రంగా ఉంటుందని వెల్లడించారు. పాకిస్థాన్ ముందురోజు సరిహద్దులవెంబడి చేసినకాల్పుల్లో అమాయకులైన 16 మంది చనిపోయారని కూడా రాజ్‌నాథ్ వివరించారు. దీనితో లాహోర్‌లో ఉన్న క్షిపణి వ్యవస్థల నిల్వకేంద్రాన్ని ధ్వంసంచేసామని వివరించారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌పై జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయ సాధనకోసమే ఈసమావేశం నిర్వహించామని, పార్టీల నాయకులందరూ కూడా ఒకే మాటపై ఉన్నారని వివరించారు. అంతేకాకుండా దేశపౌరుల రక్షణ, భద్రతపైనా కొందరునేతలు ఆందోళన వ్యక్తంచేసారని, ప్రత్యేకించి సరిహద్దుల్లో ఉన్న ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెపుతూనే జాతిమొత్తం ప్రభుత్వానికి అండగా నిలుస్తుందని, ఉగ్రవాదంపై పోరులో దేశం మొత్తం సమైక్యంగా నిలుస్తుందని చెప్పారని కేంద్ర మంత్రి వివరించారు. కేవలం ప్రభుత్వాల ఏర్పాటుకోసం మేం రాజకీయాలు చేయబోమని జాతినిర్మాణంకోసం కృషిచేస్తామని చెప్పారు. ఇదొక కొనసాగుతున్న కార్యాచరణ అని అందువల్ల సాంకేతిక వివరాలను అందించలేమని ఆపరేషన్ సింధూర్ ఇకపైనా కొనసాగుతుందని అన్నారు. సైనిక కార్యాచరణలో ఉన్నందువల్లనే సాయుధ దళాల అధికారులు ఈసమావేశంలో పాల్గొనలేకపోయారని మంత్రి వివరణ ఇచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లిఖార్జున్ ఖర్గేలు సమావేశం తర్వాత మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉగ్రవాద నిర్మూలన కార్యాచరణలో సంపూర్ణ మద్దతునిస్తామని చెప్పారు. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు నిస్తున్నామని కొన్ని అంశాలను లేవనెత్తాలని భావించినా ఇది సందర్భం కాదని వాటిజోలికి వెళ్లలేదన్నారు. మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేయడంలో సాయుధదళాలు విశేష కృషిచేసాయని ప్రశంసించారు. టిఆర్‌ఎఫ్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోకూడా టిఆర్‌ఎఫ్‌ను నిషేధిత సంస్థగా ప్రకటించాలని డిమాండ్‌చేయాలని సూచించారు. అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్,జెపినడ్డా, నిర్మలా సీతారామన్‌లు ప్రభుత్వం తరపున హాజరయ్యారు. కాంగ్రెస్‌నుంచి రాహుల్‌గాంధీ, ఖర్గే, టిఎంసి నుంచి సందీప్ బందోపాధ్యాయ్, డిఎంకెనుంచి టిఆర్‌బాలు వంటిప్రముఖులు పాల్గొన్నారు. ఇతరత్రా సమాజ్‌వాదిపార్టీనుంచి రామ్‌గోపాల్ యాదవ్, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్; శివసేన థాకరేనుంచి సంజయ్‌రౌత్, ఎన్సీపీ పవార్ విభాగంనుంచి సుప్రియా సూలే, బిజెడినుంచి సస్మిత్‌పాత్రా, సిపిఎంనుంచి జాన్ బ్రిట్టాస్‌లు పాల్గొన్నారు. అలాగే జెడియు నుంచి సంజయ్ ఝూ, కేంద్ర మంత్రి ఎల్జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్‌లు కూడా వచ్చారు.



## లాహోర్ పరిసరాల్లో భారత్ క్షిపణి దాడి

### భీతిల్లి పరుగులు తీసిన పాక్ ప్రజలు

**న్యూఢిల్లీ, మే 8:** సరిహద్దుల్లో ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ కాల్పులకు తెగబడుతున్న పాకిస్తాన్‌కు భారత్ రక్షణ దళాలు గట్టిగానే బుద్ధిచెప్పాయి. లాహోర్‌లోని క్షిపణి వ్యవస్థల కేంద్రాన్ని ధ్వంసంచేసి సత్తాచూపించాయి. జమ్ముకాశ్మీర్, పంజాబ్, గుజరాత్‌లలో దాడులకు ఉపక్రమించేందుకు పాకిస్తాన్ కుట్రలుచేస్తున్నట్లు సమాచారం పసిగట్టిన కేంద్రం ఉత్తర భారత్‌లోని 15 నగరాలు, దేశంలోని పశ్చిమ ప్రాంత నగరాల్లోను దాడులకు పన్నాగం చేస్తున్నట్లు తెలియడంతో వెంటనే అప్రమత్తం అయింది. పాకిస్తానీ ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, క్షిపణి వ్యవస్థలే లక్ష్యంగా దాడులుచేసింది. లాహోర్‌తోపాటు మరికొన్ని ప్రాంతాల్లోని పాక్ రక్షణ వ్యవస్థలు టార్గెట్‌గా ధ్వంసంచేసింది. భారత్‌లో కీలకంగా ఉన్న శ్రీనగర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూథియానా, చండీఘర్ ఇతర ప్రాంతాల్లో పాకిస్థాన్ దాడులుచేయడంతో భారత్ ప్రతిగా లాహోర్ పరిసరాల్లో దాడులుచేసింది. అదే స్థాయిలో, అదే తీవ్రతతో భారత రక్షణ దళాలు దాడులుచేసినట్లు భారత ఆర్మీ ప్రకటించింది. భారత్ ఇజ్రాయిల్ సహకారంతో తయారయిన హార్పీడ్రోన్లను పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు వినియోగించింది.

భారత్‌లోని రావల్పిండి క్రికెట్ స్టేడియంపైనా దాడిచేయడంతో మ్యాచ్‌ను కరాచికి మార్చివేసారు. అలాగే భారత నగరా లను టార్గెట్ చేసిన పాక్ ఎయిర్‌డిఫెన్స్‌లను ధ్వంసంచేసేందుకు రష్యా తయారీ ఎస్ 400 క్షిపణి వ్యవస్థలను వినియోగించింది. భారత క్షిపణి వ్యవస్థలను పాకిస్థాన్ రాడార్లు గుర్తించలేకపోయాయి. పెషావర్ జల్మి, కరాచికింగ్స్ మధ్య జరిగే మ్యాచ్‌ను అత్యవసరంగా మారిన దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోని కీలక నగరాల్లో ప్రజలు భయపడిపోతున్నారు. రావల్పిండి క్రికెట్ స్టేడియంలో క్షిపణి దాడి జరగడంతో పిసిబి నిర్వహిస్తున్న మ్యాచ్‌ను కరాచి స్టేడియంకు మార్చివేసారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లో వణుకు బయలుదేరింది.

## నిఘా వ్యవస్థ పటిష్టతకు ఇస్రో 52 ఉపగ్రహాలు

**న్యూఢిల్లీ, మే 8:** నిఘా సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా భారత్ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే వచ్చే ఐదేళ్లలో ఇస్రో 52 నిఘా ఉపగ్రహాలను భూకక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్, ఆథరైజేషన్ సెంటర్ (ఇన్‌స్పేస్) ఛైర్మన్ పవన్ కుమార్ గోయెంకా పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ 2025 కార్యక్రమంలో ఈ మేరకు వెల్లడించారు. అంతరిక్ష ఆధారిత నిఘా వ్యవస్థ విషయంలో భారత్ ఇప్పటికే బలమైన సామర్థ్యాలు కలిగి ఉంది. అయితే దానిని నిరంతరం మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలోనే రక్షణ రంగం నిఘా సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు రానున్న ఐదేళ్లలో 52 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రైవేటు రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తాం. భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టే 52 ఉపగ్రహాల్లో సగం ప్రైవేటు రంగం ద్వారా సమకూర్చుతుంది అని పవన్ కుమార్ తెలిపారు.

మిగిలిన ఉపగ్రహాలను ఇస్రో నిర్మిస్తుంది. ఈ ఉపగ్రహాలు శత్రువుల కదలికలను పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు, సైనిక కార్యకలాపాల సమయంలో సమన్వయాన్ని మెరుగుపర్చేందుకు త్రివిధ దళాలకు సాయపడతాయి. అయితే ఈ నిఘా సామర్థ్యాల పెంపు నిర్ణయాలు కేంద్ర హోంశాఖ, రక్షణశాఖ చేతుల్లోనే ఉంటాయి అని పవన్ కుమార్ గోయెంకా పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ఈ సామర్థ్యాలు అవసరం మరోవైపు, ఇస్రో తన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికతను ప్రైవేటు రంగానికి బదిలీ చేసే ప్రక్రియలో ఉందని పవన్ కుమార్ గోయెంకా ఉన్నారు. అదే తక్కువ సమయంలో భూ దిగువ కక్ష్యలోకి చిన్న ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు ఎస్ఎస్ఎల్విని అభివృద్ధి చేశారు.

ఇవి 10 కిలోల నుంచి 500 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కి.మీ వరకు కక్ష్యకి ప్రవేశపెట్టగలవు. అత్యవసర సమయాల్లో రక్షణ బలగాలకు ఈ సామర్థం అవసరం అవుతుంది. ఎస్ఎస్ఎల్వీ సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి సమయం ఆసన్నమైందని, మరికొద్ది రోజుల్లోనే దీనిపై కూడా ప్రకటన వెలువడే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్‌కు గంగా హారతి



**రిషికేశ్, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌పై భారత ఆర్మీ మెరుపు దాడులు జరపడంపై యావత్ దేశం గర్వంతో ఉప్పొంగిపోతోంది. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సేవలను కొనియాడుతోంది. అయితే రిషికేశ్‌లోని అధ్యాత్మిక కేంద్రం పరమార్థ నికేతన్ బుధవారం సాయంత్రం గంగా హారతిని 'ఆపరేషన్ సింధూర్'కు అంకితం చేసింది. రిషికేశ్‌లోని పరమార్థ నికేతన్‌లో జరిగిన గంగా హారతిని భారత దేశ దృఢ సంకల్పం, అసాధారణ సైనిక పరాక్రమం, వ్యూహాత్మక ధైర్యానికి అంకితం చేశారు. అలాగే భారత త్రివర్ణ పతాకాల ముందు దీపం వెలిగించి ఆపరేషన్ సింధూర్‌కు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో పరమార్థ నికేతన్ అధినేత స్వామి చిదానంద సరస్వతి, దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ గంగా హారతి భారత సైన్యం తీసుకున్న చారిత్రాత్మక అడుగుకు అంకితమని పరమార్థ నికేతన్ అధినేత స్వామి చిదానంద సరస్వతి తెలిపారు. దేశ సంకల్పం, బలం, తేజస్సుకు ఈ హారతి ఒక శ్లోకం లాంటిదని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక చర్యే కాదు, దేశ గుర్తింపు, సార్వభౌమాధికారం, ఆత్మగౌరవానికి చిహ్నంగా అభివర్ణించారు. భారతదేశ శాంతిని దాని బలహీనతగా భావించే శక్తులకు ఇదొక సందేశం. శత్రువు మన సహనాన్ని పరీక్షించకూడదు. భారత్ శాంతిని కోరుకుంటోంది. మాకు చర్చలు కావాలి. ఉగ్రవాదం కాదు. మన సహనాన్ని పరీక్షించినప్పుడల్లా, భారతదేశం అదే ఉత్సాహంతో స్పందిస్తుంది. ఆపరేషన్ సింధూర్ అనేది భారతసైన్యం తాలుక సాహసోపేతమైన ప్రతీకారం. పహల్గాంలో భారతీయులపై జరిగిన దాడి భారతదేశ ఆత్మపై జరిగిన దాడి. అది భారతమాత గుండెపై జరిగిన పాశవిక దాడి. పాక్ చేసిన దుశ్చర్యకు మన సైనికులు ప్రతీకారం తీర్చుకున్నారు. అందుకు గర్విస్తున్నాం. ఈ దాడి కేవలం ఆరంభం మాత్రమే. భారత్ ఎప్పుడూ ఎవరీ జోలికి పోదు. కానీ తమ జోలికొస్తే వదిలిపెట్టదు.

ఈ ఆపరేషన్ మన ధైర్య సైనికుల పరాక్రమం, వ్యూహం, దృఢ సంకల్పానికి నిదర్శనం అని స్వామి చిదానంద తెలిపారు. గంగా హారతి దృశ్యాలు దేశ రక్షణ కోసం యుద్ధం చేయాల్సి వస్తే అది కూడా ఒక తపస్సు లాంటిదేనని మన రుషులు చెప్పారని స్వామి చిదానంద సరస్వతి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ అటువంటి యుద్ధ సాధనలలో ఒకటన్నారు. దీనిలో సమతుల్యత, శాంతి రెండూ ఉన్నాయని కొనియాడారు. భారతదేశం ఏ నేలపైనా యుద్ధాన్ని లేదా హక్కులను కోరుకోదని, కానీ తమ సార్వభౌమాధికారంపై దాడి జరిగితే కచ్చితంగా ప్రతిస్పందిస్తుందని పేర్కొన్నారు. భారత్ ఆత్మరక్షణకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. దేశ సంస్కృతి వసుధైక కుటుంబం లాంటిదని, కానీ భారత్ తన కుటుంబం కాపాడుకోవడానికి ఎంతవరకైనా వెళ్లగలదన్నారు


## పంజాబ్ సరిహద్దు గ్రామాల్లో క్షిపణి శబ్దాలు

### పొలాల్లోను,ఇళ్లల్లోను పడినట్లు గ్రామస్తుల వెల్లడి



**చండీఘర్, మే 8:** సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణులు అర్ధరాత్రి 1.30 గంటలకు పంజాబ్‌ప్రాంతంలో పడటంతో ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారు. అమృత్‌సర్ బటాలా ప్రాంతంలోని జేతువాల్‌గ్రామంలో క్షిపణి ఆకారంలో ఉన్న డొల్ల సిలిండర్‌లను గుర్తించారు. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటుండటంతో పంజాబ్‌ను కేంద్రం హై అలర్ట్ రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. పాకిస్థాన్, పీవోకేల్లోని ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసిన తర్వాత తాజాగా లాహోర్‌లోని క్షిపణి వ్యవస్థ కేంద్రాన్ని కూడా ధ్వంసం చేయడంతో ఇపుడు పాక్ ఫోకస్ మొత్తం సరిహద్దు వెంబడి ఉన్న పంజాబ్, రాజస్థాన్, జమ్ముకాశ్మీర్‌లపైనే ఉన్నట్లు తెలుస్తోంది. క్షిపణితరహాలో ఉన్న ఈ సిలిండర్లు జేతువాల్‌గ్రామంలో కొన్ని చోట్ల పడి ఉన్నాయని గ్రామస్తులు ఫిర్యాదులుచేసారు. రాత్రి 1.30 గంటలు దాటిన తర్వాత ఈ పరికరాలు కనిపించాయని, అయితే ఎలాంటి ఆస్తినష్టం జరగలేదని వారు తెలిపారు. బల్‌దేవ్‌సింగ్, మఖాన్‌సింగ్ వ్యవసాయ పొలాల్లో పడి ఉన్నాయని, అయితే ఇప్పటివరకూ ఎలాంటి పేలుళ్లు సంభవించలేదని అధికారులు తెలిపారు. అయితే పోలీసులు, ఫోరెన్సిక్ విభాగం నిపుణులు ఈ క్షిపణి తరహా సిలిండర్లను పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్మీ అధికారులకు కూడా వీటిపై సమాచారం ఇచ్చినట్లు సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. రాత్రి 1.30 గంటల ప్రాంతంలో అమృత్‌సర్ వాసులకు వరుసవెంబడి కాల్పులశబ్దాలు వినిపించాయని చెప్పారు. రాత్రి.1.30 గంటల తర్వాత మూడు పేలుళ్లజరిగాయని, పవిత్రనగరంలో ఈశబ్దాలతో ప్రజలు భయపడిపోయినట్లు అధికారులుతెలిపారు. అయితే జిల్లా యంత్రాంగం ఎలాంటి ఆందోళన వద్దని, భయం వలదని వెంటనే అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించింది. ఘగ్‌వాల్ గ్రామంనుంచి తెల్లటి సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణిని స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అశోక్‌కుమార్ అనే ఇంటియజమాని ఆవరణలో పడి ఉన్నట్లు గుర్తించారు.

పేలుడు శబ్దంకూడా భారీగా వినిపించిందని, గ్రామస్తులంతా లేచి సోదాలు చేసారన్నారు. సమాచారం రావడంతో వెంటనే ఈ సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పుకార్లు, విషప్రచారాలను నమ్మవద్దంటూ ఎన్డీఆర్ఎఫ్ అధికారులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. బిఎస్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు మొత్తం సరిహద్దురక్షణలో ఉన్నారని, ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురయినా తక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసులు ప్రజలకు భరోసా ఇచ్చారు. నేషనల్ హెల్‌మిషన్ డైరెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్రంలోని అందరు వైద్య అధికారులకు శెలవులు రద్దుచేసారు. అత్యవసరవిధులకు సైతం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీచేసారు. పంజాబ్‌లోని ఆరు సరిహద్దుజిల్లాలు ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్; ఫాజిల్కా, అమృత్‌షర్, గురుదాస్‌పూర్, తరన్‌తరన్‌జిల్లాల్లోని అన్ని స్కూళ్లను మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## జస్టిస్ ఎన్వీ రమణ ప్రజల న్యాయమూర్తి

### జస్టిస్ గవాయి ప్రశంసలు

**న్యూఢిల్లీ, మే 8:** భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను కాబోయే సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ 'ప్రజల ప్రధాన న్యాయమూర్తి'గా అభివర్ణించారు. సామాన్యులకు న్యాయాన్ని చేరువ చేయడంలో జస్టిస్ రమణ దార్శనికతను, ఆయన చేసిన విశేష కృషిని జస్టిస్ గవాయ్ కొనియాడారు. జస్టిస్ ఎన్వీ రమణ వివిధ సందర్భాల్లో చేసిన ప్రసంగాల సంకలనమైన నెరేటివ్స్ ఆఫ్ ద బెంచ్ ఏ జడ్జ్ స్పీక్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం న్యూఢిల్లీలోని ఢిల్లీ హైకోర్టు ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయమూర్తులు సాధారణంగా ప్రజలతో మమేకం కారని, ఒంటరిగా ఉంటారనే అపోహను జస్టిస్ రమణ ఛేదించారని జస్టిస్ గవాయ్ అన్నారు. 'ప్రజల వద్దకు వెళ్లాలని, వారితో మమేకం కావాలని విశ్వసించిన వ్యక్తి జస్టిస్ రమణ. ఆయన నిజంగా ప్రజల భారత ప్రధాన న్యాయమూర్తి అని నేను భావిస్తున్నాను. బహుశా న్యాయమూర్తులు ప్రజల నుంచి వేరుగా ఉంటారన్న అడ్డుగోడను తొలగించిన తొలి సిజెఐలలో ఆయన ఒకరు' అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

మే 13న ప్రస్తుత సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ అనంతరం, మే 14న సిజెఐగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ గవాయ్, తనకు, జస్టిస్ రమణకు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు మధ్య మూడు ఉమ్మడి అంశాలు ఉన్నాయని తెలిపారు. మేంముగ్గురం గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చాం. ముగ్గురం వ్యవసాయ కుటుంబాలకు చెందిన వాళ్లం. అలాగే, మేమంతా తొలితరం న్యాయవాదులం అని ఆయనవివరించారు. 2021లో జస్టిస్ రమణ సిజెఐగా ఉన్న సమయంలో ఒకేసారి తొమ్మిది మంది న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో ప్రమాణ స్వీకారం చేయడం చరిత్రాత్మక ఘట్టమని గుర్తుచేశారు. ఆ రోజు ప్రమాణం చేసిన వారిలో ఒకరైన జస్టిస్ బివి నాగరత్న, భవిష్యత్తులో భారత తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

ఈ లక్షణాలన్నీ ఆయన తీర్పుల్లోనూ, ఈ పుస్తక రూపంలో మనముందున్న ప్రసంగాల్లోనూ ప్రతిఫలిస్తాయి అని జస్టిస్ గవాయ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్ కూడా మాట్లాడుతూ జస్టిస్ రమణ నిత్యం సమాజ శ్రేయస్సు గురించే ఆలోచించేవారని కొనియాడారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ రమణను ప్రజా స్నేహితుడుగా అభివర్ణించారు. అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ కేవలం వివాదాలను పరిష్కరించే సంస్థ మాత్రమేకాదని, అది రాజ్యాంగ నైతికతకు ప్రతీక అని, సామాన్యుడికి మిగిలిన చివరి ఆశాకిరణాల్లో ఒకటని అన్నారు. తాను సిజెఐగా ఉన్న సమయంలో న్యాయవ్యవస్థలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం, కోర్టు విచారణ ప్రక్రియలో భారతీయ భాషలను భాగం చేయడం, ప్రజలకు నాణ్యమైన న్యాయ సహాయం అందేలా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ పుస్తకం న్యాయ సిద్ధాంతాలపై వ్యాఖ్యానం కాదని, విద్యార్థి నాయకుడిగా, కార్మిక సంఘ కార్యకర్తగా, పాత్రికేయుడిగా, న్యాయవాదిగా, న్యాయమూర్తిగా తాను పొందిన అనుభవాల నుంచి రూపుదిద్దుకున్న ఆలోచనల సమాహారమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఏడు లక్షల క్రిమినల్ అప్పీళ్లు

**న్యూఢిల్లీ, మే 8:** దేశంలో హైకోర్టు జడ్జీల నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌లోని హై కోర్టుల్లో 7 లక్షల క్రిమినల్ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. ఈ క్రమంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పేర్లను త్వరగా సిఫారసు చేయాలని కేంద్రాన్ని కోరింది. దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అలహాబాద్ హైకోర్టులో గరిష్ఠంగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అలహాబాద్ హై కోర్టులో 79 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 11 మందే పనిచేస్తున్నారని స్పష్టం చేసింది. అలాగే 94 మంది ఉండాల్సిన బాంబే హైకోర్టు 66 మంది న్యాయమూర్తులతో పనిచేస్తోందని వెల్లడించింది. కలకత్తా హై కోర్టులో మొత్తం 72 మంది న్యాయమూర్తులు ఉండాలి. అక్కడ 44 మంది న్యాయమూర్తులతో హైకోర్టు పని చేస్తోంది. ఢిల్లీ హైకోర్టులో ప్రస్తుతం 41 మంది జడ్జీలు ఉన్నారు. అక్కడ సాధారణంగా 60 మంది న్యాయమూర్తులు ఉండాలి. హై కోర్టు న్యాయమూర్తుల కొరత వల్ల క్రిమినల్ అప్పీళ్లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను అరికట్టాల్సి ఉందని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొలీజియం సిఫార్సులను త్వరగా క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం కోరింది. హైకోర్టు జడ్జీల నియామకానికి సంబంధించిన పెండింగ్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం త్వరగా క్లియర్ చేస్తుందని ఆశిస్తున్నామని పేర్కొంది. కాగా, కేంద్ర ప్రభుత్వం వద్ద 2023 నాటి నాలుగు సిఫార్సులు, 2024లో చేసిన 13 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీంకోర్టు ఇటీవలే ప్రకటించింది. న్యాయమూర్తులు స్వయంగా అందజేసిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్‌ సైట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. వెబ్ సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.



## భారత్‌పై ప్రతీకార దాడులకు పాక్ సైన్యానికి పూర్తి స్వేచ్ఛ -ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, మే 8:** భారత సైనిక దాడులకు స్పందనగా తమ దేశ సాయుధదళాలు ప్రతీకార దాడులుచేసే అధికారం ఉందని పాకిస్థాన్ జాతీయ భద్రతా మండలి ప్రకటించింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా మండలి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో పాక్ మంత్రులు, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని సర్వీసుల అధిపతులు సీనియర్ అధికారులు హాజరయ్యారు. భారత్‌నుంచి వస్తున్న దాడులను ప్రతిఘటించేందుకు త్రివిధ దళాలకు రక్షణ వ్యవస్థలకు పూర్తిస్వేచ్ఛఇస్తూ ప్రతిఘటించే అధికారం వారికి ఉందని ఎన్ఎస్ఎ వెల్లడించింది. భారత్ దాడులకు ధీటుగా ప్రతిఘటించేందుకు మూడు దళాలకు పూర్తి అధికారాలను కల్పిస్తున్నట్లు ఎన్ఎస్ఎ వెల్లడించింది.

## పాక్ మిలిటరీ వాహనంపై బలూచ్ లిబరేషన్ బాంబు దాడి

### 14 మంది సైనికుల మృతి

**ఇస్లామాబాద్, మే 8:** బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) వరుస దాడులతో పాకిస్థాన్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ సైనిక వాహనంపై బిఎల్ఎ దాడి చేసింది. ఐఇడి బాంబులతో పాకిస్థాన్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బిఎల్ఎ దళాలు ఐఇడి పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బిఎల్ఎ రిమోట్ కంట్రోల్ ఐఇడి దాడి చేసింది.

ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదార్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బిఎల్ఎ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఇడి పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బిఎల్ఎ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతేకాకుండా పాక్ ఆర్మీపై బిఎల్ఎ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీనికి కిరాయి ముఠాగా ఆ ప్రకటనలో తెలిపింది.

కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్చి జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఇడితో పేల్చేశారు. ఈ పేలుళ్లలో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది.

మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాక్ అధికారులు ధ్రువీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లలతో మందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడంతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

## ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందచేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మే 8, ప్రభాత వార్త : 29**

వార్డ్ పరిధిలో "దీపం పథకం -2 " కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దీ రోజులలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో భాగంగా "దీపం పథకం -2 " కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిలిండర్లు బుక్ చేసుకున్న 48 గంటల్లోపు రాయితీ డబ్బులు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయనున్నారని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎంవీపీ కాలనీలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

**విశాఖపట్నం, మే 8, ప్రభాత వార్త :**

సుమారు 40 లక్షల వ్యయంతో సెక్టార్ %-%1, ఎంవీపీ కాలనీ (వెంకోజిపాలెం) ఉన్న వీఎంఆర్డీయే కళ్యాణమండపంను మేయర్ పీలా శ్రీనివాస్, విశాఖ తూర్పు నియోజక వర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, %ఎవీ=ణూా% వీఎంఆర్డీయే చైర్మన్ ఎం.వీ. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్. విశ్వనాథన్ చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిగింది . గావించబడినది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఇది పేద, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండే కళ్యాణ మండపం అని చాలా తక్కువ సమయంలో దీని నవీకరణకు సాంకేతిక విభాగం సమష్టిగా చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సత్యనారాయణ, జాయింట్ కమీషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, డీ.ఎఫ్.వో.సుజాతా శివానీ, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, సుధీర్, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ శిరీష, సహాయక ఇంజనీర్ శర్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనిత దృష్టికి మంచినీటి సమస్య..

(7వ పేజీ నుంచి తరువాయి)

హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లారు. గురువారం విజయవాడలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా మండలంలోని ప్రధానమైన గ్రామాలతోపాటు డిఎల్ పురం లో నెలకొన్న మంచినీటి సమస్యను మంత్రికి వివరించారు. ఇప్పటివరకు గ్రామానికి వస్తున్న మంచినీరు తరచూ విద్యుత్ సమస్య తరచూ విద్యుత్ సమస్య ఏర్పడడం ఒక భాగం అయితే పైప్ లైన్లు ద్వారా వస్తున్న నీరు గ్రామానికి క్రింది ప్రదేశం కావడంతో ఎక్కువగా నీరు పైభాగానికి రాక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. తరచూ ఈ సమస్య ఎదురవుతుందని దాని వలన మంచినీటికి ఇబ్బంది పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే లక్ష్మీదేవి కొండ నుంచి పైప్ లైన్లు ద్వారా మంచినీటి తెప్పించుకుంటే సమస్య తీరుతుందని ,అందుకు సుమారు 19 లక్షలతో ప్రతిపాదనలు కూడా అంచనా ఇంజనీరింగ్ అధికారులతో వేసామని వివరించారు. స్పందించిన మంత్రి అనిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని పలు పాఠశాల తోపాటు కళాశాల అభివృద్ధి విషయమై కొప్పిశెట్టి వెంకటేష్ మంత్రితో మాట్లాడారు.

## పోలీసుల అదుపులో లేడీ సింగం

(7వ పేజీ నుంచి తరువాయి)

మహిళ ఏఆర్ ఇన్స్పెక్టర్ స్వర్ణలతగా పోలీసులు దర్యాప్తులో తేల్చారు.ప్రస్తుతం ఆమె బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో 2000 రూపాయల నోట్ల మార్పిడి కేసులో స్వర్ణలత అరెస్టయ్యారు . సినిమాల్లో నటించాలన్న పిచ్చితో డబ్బులు కూడగట్టేందుకు దొంగ పోలీస్ అవతారమెత్తారు. నటనలో శిక్షణ తీసుకోవడమే కాదు%ఙా% డ్యాన్సులు నేర్చుకున్నారు. అంతేకాదు ఏపీ 31పేరుతో ఓ సినిమా పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఆమె డ్యాన్స్ వీడియోలు, సినిమా పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఆ తర్వాత నకిలీ దందా వ్యవహారం బయటపడటం.. అరెస్టవ్వడంతో కొన్నాళ్లు సైలెంట్ ఉన్నా స్వర్ణలత.. మళ్లీ ఈ దందా ద్వారా స్వర్ణలత నకిలీ ఏసీబీ ఎస్పీ వ్యవహారం తెరపైకి వచ్చింది. పీఎంపాలెం పోలీసులు ఆమెను అదుపులోకి విచారిస్తున్నట్టు నార్త్ ఏసీపీ అప్పలరాజు ప్రభాత వార్తకు తెలిపారు .

## సెంట్రల్ పార్క్‌లో సందర్శకులకు తిరిగి అందుబాటులోకి మ్యూజికల్ ఫౌంటెన్



**విశాఖపట్నం, మే 8, ప్రభాత వార్త :**

గత కొంత కాలంగా నిలిచిన మ్యూజికల్ ఫౌంటెన్ తిరిగి సుమారు రూ 22.50 లక్షల రూపాయల వ్యయంతో తిరిగి ఈరోజు విశాఖ దక్షిణ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కే.ఎస్. విశ్వనాథన్ కలసి సంయుక్తంగా ఈరోజు పునః ప్రారంభించడం జరిగింది. నూతన పాటలతో రూపొందించిన ఈ ఫౌంటెన్ సెంట్రల్ పార్క్ కు వచ్చే సందర్శకులకు అదనపు ఆకర్షణగా ఉంటుందని చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. దీనివల్ల పార్కుకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్ కార్యనిర్వహక ఇంజినీర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి




**విశాఖపట్నం, మే 8, ప్రభాత వార్త :**

విశాఖ ను క్రీడా హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే పి. గణబాబు, జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ పేర్కొన్నారు. విశాఖ జిల్లాలో క్రీడల అభివృద్ధిపై శాప్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం జరిగింది. కలెక్టరేట్ లో సమావేశానికి హాజరైన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు, జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, క్రిడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని క్రీడా సంఘాలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విశాఖను క్రీడాహబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రీడల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. విశాఖలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలు కల్పిస్తామని, స్పోర్ట్స్ అథారిటీ, స్పోర్ట్స్ అసోసియేషన్లు సమన్వయంతో క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఏపీలో రాత పరీక్ష లేకుండా క్రీడాకారుల మెడల్స్, ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, క్రీడాకారుల 35 ఏళ్ల కలను చంద్రబాబు, లోకేష్‌ల సాయంతో స్పోర్ట్స్ అథారిటీ నెరవేర్చిందని అన్నారు. మెగా డీఎస్సీలో రాష్ట్రవ్యాప్తంగా 421 మంది క్రీడాకారులకు ఉద్యోగ భద్రత, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా క్రీడా అకాడమీలను పునఃప్రారంభిస్తామని తెలిపారు. 2027లో ఏషియన్ గేమ్స్ నిర్వహణకు విశాఖపట్టణం వేదికవ్వనుందని, గచ్చిబౌలి తరహాలో విశాఖలో బెస్ట్ స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టాలని అన్నారు. శాప్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపుల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 250 కేంద్రాలు గుర్తించామని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రుషికొండలో నిర్వీర్యమైన వాటర్ స్పోర్ట్స్ ను పునఃప్రారంభిస్తామని తెలిపారు. విశాఖలో క్రీడల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో విశాఖలో క్రీడావసతులు కల్పించేందుకు శాప్ ముందడుగు వేస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ప్రతిపాదనల అమలుకు చర్యలు చేపడుతున్నామని, అత్యుత్తమ క్రీడా సముదాయంగా విశాఖను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## కలెక్టరేట్ రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### రక్తదానం చేసి స్ఫూర్తినింపిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీఆర్వో భవానీ శంకర్




**విశాఖపట్టణం, మే 08, ప్రభాత వార్త :**

జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులతో పాటు మొత్తం 149 మంది దాతలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గురువారం వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడె క్రాస్ సొసైటీలు జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో, జిల్లా పరిషత్ కూడలిలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వేర్వేరుగా శిబిరాలు ఏర్పాటు చేశాయి. రక్తదాన ఆవశ్యకతను తెలుపుతూ జిల్లా కలెక్టర్ పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కలెక్టరేట్ శిబిరంలో 143 మంది, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆరుగురు రక్తదానం చేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఆదిలీల ఫౌండేషన్, కలెక్టరేట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్ అందరిలో స్ఫూర్తినింపారు. కార్యక్రమంలో ఇండియ్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రవికుమార్, రావు, ఆదిలీల ఫౌండేషన్ ప్రతినిధి ఆదినారాయణ రాజు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, వైద్యాధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా అప్రమత్తత చర్యలు

### ఎస్పీ తుహిన్ సిన్హా నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు



**జఅనకాపల్లి, మే 08, ప్రభాత వార్త**



: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడి, అలాగే పాకిస్తాన్‌లో భారతదేశం చేపట్టిన సర్జికల్ స్ట్రైక్ నేపథ్యంలో, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ భద్రతపై మరింత అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మార్గనిర్దేశన మేరకు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నాయకత్వంలో జిల్లాలో సమగ్ర భద్రతా తనిఖీలు చేపట్టబడ్డాయి. గురువారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి. అంతేగాక, బస్ స్టాండ్లు, ఇతర ప్రజాభాగస్వామ్య ప్రాంతాల్లో పూర్తిస్థాయి ఆంటీ-సాబటేజ్ తనిఖీలు సాగించబడ్డాయి.

**అనుమానాస్పద వ్యక్తులపై ఆకస్మిక తనిఖీలు,**

లాడ్జులు, హెూటళ్లలో కొత్త అతిథుల వివరాల సేకరణ, సరిచూడటం, ప్రధాన జంక్షన్లు, జిల్లా ప్రవేశ మరియు నిష్క్రమణ పాయింట్ల వద్ద వాహన తనిఖీలు ప్రజలకు అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలను అన్ని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. ఎస్‌హెచ్‌ఓలు, ఇన్స్పెక్టర్లు ఆయా ప్రాంతాల్లో తనిఖీలను సమీక్షించారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నారని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.శ్రావణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్.హెచ్.ఓ లు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈస్ట్ బాబా ఆలయం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ప్రారంభం



**విశాఖపట్నం, మే 8 ప్రభాతవార్త**

ఈస్ట్ పాయింట్ కాలనీలో వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా ఆలయం (ఈస్ట్ షిరిడి) ఆధ్వర్యంలో పోలీసులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మద్దిలపాలెం వద్దగల పోలీస్ కంట్రోల్ బీట్ వద్ద ప్రారంభించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆలయ సిబ్బంది తెలియ చేశారు. రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరగడంతో రోడ్డుపై విధుల్లో ఉన్న పోలీసులకు మజ్జిగ అరటిపండు తో పాటు బియ్యంతో చేసిన ప్రసాదాన్ని కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు పోలీసులు పాల్గొన్నారు

## అదనపు జిల్లా జడ్జిని కలిసిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, మే 8, ప్రభాత వార్త :**



అనకాపల్లి జిల్లా 10వ అదనపు జిల్లా జడ్జిగా పదవిని చేపట్టిన వి.నరేష్ ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను బహుకరిస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం అనకాపల్లి కోర్టు కాంప్లెక్స్‌లో ఆత్మీయతతో కూడిన వాతావరణంలో జరిగింది. జిల్లాలో ఇటీవల పెరుగుతున్న గంజాయి కేసులు మరియు ఇతర నేరాల పరిణామాల పై ఎస్పీ గారు గౌరవ జడ్జి గారికి సమగ్ర వివరాలను అందజేశారు.

### మరణించిన హోంగార్డు కుటుంబానికి

## ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, మే 08, ప్రభాత వార్త :**



అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన హెూంగార్డు అర్లబు నారాయణ, పాడేరు సబ్ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో, అతని భార్య అర్లబు పార్వతమ్మ కు అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు డ్యూటీ అలవెన్స్ సహా ఇతర ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం రూ.4,26,385/- నగదు చెక్కును అందజేశారు.ఈ చెక్కును అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో అర్లబు పార్వతమ్మ కు అధికారికంగా అందించారు. హెూంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హెూంగార్డులంతా తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించే మంచి ఆచారం పాటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీ ఏ.రామ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్ పాల్గొన్నారు.

## మే 20వ తేదీన బేవరేజెస్ హమాలీల సమ్మె



**అనకాపల్లి, మే 8, ప్రభాత వార్త:**

లెబర్ కోడ్స్ రద్దు చేయాలని, బేవరేజెస్ హమాలీలకు గత దిగుమతి కూలిరేట్ల ఒప్పందం 2025 మార్చి 31 తో ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి కొత్త రేట్లు పెంచి అమలుచేయాలని కోరుతూ ఈనెల 20వ తారీఖున సమ్మె చేస్తున్నమని తెలియజేస్తూ సమ్మె నోటీసును డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్ కి ఎ.పి.బి.సి.ఎల్, ఐ.ఎం.ఎఫ్.ఎల్.డిపోస్ హమాలీ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, అధ్యక్షులు, జె కనక రమణ, కార్యదర్శి కే కొండలరావు అధ్వర్యంలో గురువారం అందజేసారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గంట శ్రీరామ్ మాట్లాడుతూ బేవరేజెస్ హమాలీల శ్రమ ఫలితంగా స్థానిక సంస్థలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, మద్యం కంపెనీల యజమానులకు కోట్లాది రూపాయాలు ఆదాయాలు సమకూరుతున్నాయని, అయినప్పటికీ హమాలీలకు పిఎఫ్. ఇఎస్ఐఐ అమలు చెయ్యటంలేదు అన్నారు. బేవరేజెస్ హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారానికి మే 20 వ తేది జరుగుతున్న దేశవ్యాపిత సమ్మెలో పాల్గొనాలని మా సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి బేవరేజ్ డిపో మేనేజర్ విజయ్ కుమార్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలని, ఎపిఎస్టిసిఎల్ హమాలీలకు వెంటనే దిగుమతి కూలిరేట్లు పెంచాలని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఠా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలి, అసంఘటిత రంగ కార్మికులకు సాంఘిక భద్రతా చట్టం 2008 అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి, బేవరేజెస్ హమాలీలకు గుర్తింపుకార్డులు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.కనక రమణ అధ్యక్షులు కె.కొండారావు కార్యదర్శి, జి.మణిరాజు, సూరి నాయుడు, టి.పైడిరాజు, అప్పలరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోండి

### ఎండిఓ "దెందుకూరు సీతారామరాజు "





**( నక్కపల్లి ,ప్రభాతవార్త )**

గ్రామాల్లో ప్రజల అవసరాల రీత్యా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ద్వారా చేపట్టే అనేకమైన పనులను ఉపయోగించుకోవాలని అందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు అన్నారు. మండలంలోని పలుచోట్ల నిర్మిస్తున్న పశువులకు అవసరమైన నీటి గుంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట సంజీవిని కొరకు ఎస్సీ ఎస్టీ చిన్న కారు రైతులకు రెండు సెంట్లు భూమిలో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా అవకాశం ఉందన్నారు. సుమారు తొమ్మిది మీటర్ల పొడవు, 11 మీటర్లు వెడల్పు,రెండు మీటర్లు లోతు, అలాగే 20 మీటర్ల పొడవు,20 మీటర్లు వెడల్పు, రెండు మీటర్లు లోతుగల కొలతలతో సుమారుగా 35 వేల నుండి 60 వేల రూపాయల వరకు ఉపాధి హామీ శ్రామికుల ద్వారా చెల్లించి పనిచేయుటకు అవకాశం ఉందని చెప్పారు.నక్కపల్లి మండలానికి 211 యూనిట్ల మంజూరు చేశారని ఇప్పటికే సుమారు 100 వరకు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి వల్ల వర్షం నీరు నిల్వ ఉండడంతోపాటు కొన్ని పంటలకు ఉపయోగించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. నీటిని పంటలకు ఉపయోగించడమే కాకుండా తేమశాతం పెంచడానికి అవకాశం కలుగుతుంది అన్నారు.ఈ ఫామ్ ఫౌండ్ తవ్వించుకున్న రైతులకు వివిధ రకాల నేల పంటలు, గట్టు చుట్టుపక్కల పలు రకాల పంటలు వేయుటకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. పశువులు నీరు తాగేందుకు వీలుగా ఈ తొట్టెల నిర్మాణం చేసేటట్లు ప్రయత్నించాలని సూచించారు. ఈ పథకం ద్వారా నిధులు సమకూర్చడానికి అవకాశం ఉన్నదని ఎండాకాలంలో పశువులు నీరు అందించే విధంగా 5.15 మీటర్లు పొడవు 2.15 మీటర్లు వెడల్పు గల నిడివి గల కొలతలతో ఈ నిర్మాణానికి సుమారుగా 35 వేల రూపాయలు ఇవ్వడానికి అవకాశం ఉన్నదని ఇప్పటికే మండలంలో 12 తొట్లు నిర్మాణం పూర్తయ్యాయని, నీరు లభ్యమయ్యే ప్రదేశంలో ఈ నిర్మాణానికి పశుసంవర్ధక శాఖ అవకాశం కల్పిస్తున్నదని అన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 18 నుండి 50 సంవత్సరాల వయసు ఉన్న శ్రామికులు వారి యొక్క బ్యాంకు ఖాతా ఉన్న బ్యాంకు ద్వారా 20 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలని, ప్రమాదవశాత్తు ఎలాంటి ప్రమాదం జరిగిన చనిపోయిన ఆ వ్యక్తి ద్వారా ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు భీమా వస్తుందని , 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసుగల వారు తమ బ్యాంకు ఖాతా 20 రూపాయలు చెల్లిస్తే వారికి ప్రమాదవశాత్తు ఎటువంటి ప్రమాదం జరిగిన ఆ చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు బీమా వస్తుందని సీతారామరాజు చెప్పారు . ఈ అవకాశం ఉపయోగించుకో వాలని పిలుపునిచ్చారు.

## జాతీయ రహదారిపై 80 చక్రాలు లారీలు..!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



నక్కపల్లి జాతీయ రహదారిపై 80 చక్రాలు బండి కనిపించడంతో రహదారి ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. తుని నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న ఈ భారీలు లారీలు వల్ల పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.! హైవే సిబ్బంది గమనించి ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ప్రయత్నం చేశారు.



ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

తరువాయి 6లో..



ఎంపీపీ కాలనీలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

తరువాయి 6లో..




## పోలీసుల అదుపులో..

# లేడీ సింగం

- నకిలీ ఏసీబీ అధికారి కేసులో ట్విస్ట్
- ఏఆర్ ఇన్స్పెక్టర్ స్వర్ణలతే ఏసీబీ నకిలీ ఎస్పీ

**గతంలో నోట్ల మార్పిడి కేసులో అరెస్టై రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన రిజర్వ్ పోలీస్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత పేరు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. విశాఖపట్నం మధురవాడ సబ్ రిజిస్ట్రార్ చక్రపాణిని బెదిరించిన కేసులోనూ స్వర్ణలత పాత్ర ఉన్నట్లు తేల్చారు పోలీసులు. నకిలీ ఏసీబీ ఇన్స్పెక్టర్ సుధాకర్‌ను అడ్డుపెట్టుకుని డబ్బు కోసం సబ్ రిజిస్ట్రార్‌ని బెదిరించినట్లు తేల్చారు. సుధాకర్ కాల్ లిస్ట్ ద్వారా స్వర్ణలత బండారాన్ని బయటపెట్టారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలతను పిఎంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు..**





(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):
నకిలీ ఏసీబీ అధికారి కేసులో ఉన్న ట్విస్ట్ తొలగిపోయింది..ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌నంటూ ఫోన్‌లో మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడిన మహిళ ఎవరనే దానిపై క్లారిటీ వచ్చేసింది . గతంలో నోట్ల మార్పిడి కేసులో అరెస్టై,సస్పెండై జైలుకు వెళ్లొచ్చిన ఏఆర్ ఇన్స్పెక్టర్ స్వర్ణలతే ఏసీబీ నకిలీ ఎస్పీగా పోలీసులు తేల్చారు. విశాఖ నగరంలోని మధురవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం నకిలీ ఏసీబీ అధికారి కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే .. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖలోని ఆదర్శనగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటుండగా.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ చక్రపాణిని కలిసి.. తాను ఏసీబీ సీఐగా పరిచయం చేసుకుని, మీ ఆఫీస్ అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉందంటూ బెదరించాడు.అంతే కాకుండా ఏసీబీ జాయింట్ డైరెక్టర్ తో మాట్లాడి సెటిల్ చేస్తానని' ఒకరికి ఫోన్ చేసి సబ్ రిజిస్టర్ తో మాట్లాడించాడు.. దీంతో ఆ అధికారి ...'సుధాకర్ చెప్పినట్టు చేయండి, మిగిలింది నేను చూసుకుంటానని' అంటూ సబ్ రిజిస్టర్ కు భరోసా ఇచ్చింది.. అయితే సబ్ రిజిస్ట్రార్ కు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ ఏసీబీ అధికారి సుధాకర్ వ్యవహారం బయటపడింది. పీఎం పాలెం పోలీసులు నకిలీ ఏసీబీ అధికారి సుధాకర్ ను అరెస్ట్ చేశారు.. అయితే, నకిలీ ఏసీబీ అధికారి కేసులో సంచలన అంశాలు వెలుగు చూశాయి. ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌నంటూ ఫోన్‌లో మధురవాడ సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రార్‌తో మాట్లాడిన

తరువాయి 6లో..

## హోంమంత్రి అనిత దృష్టికి

# మంచినీటి సమస్య..

**స్పందించిన మంత్రి అనిత పరిష్కారానికి కృషి!**



(నక్కపల్లి, ప్రభాతవార్త)
మండలంలోని వేసవిని దృష్టిలో ఉంచుకొని పలు గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు, జిల్లా పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దార్ల కృష్ణ లు కలసి రాష్ట్ర

తరువాయి 6లో..






















# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



సింహాచలం ప్రభాతవార్త మే 8...

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సింహాచలం వాకర్స్ క్లబ్ యోగ సాధకులు కె.సన్యాసిరావు అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం ఆడివివరం శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న శిబిరం నకు రిసోర్స్ పర్సన్ గా హాజరై విద్యార్థులకు యోగ వాటి ఉపయోగాలు వివరించి యోగాసనాలు నేర్పించారు. అంతకుముందు విశ్రాంత ప్రధానో పాధ్యాయులు పాలెపు బంగారు చిట్టి మాస్టారు సామాన్య శాస్త్రం మానవుని శరీర అవయవాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్మిక నాయకులు సిహెచ్ఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎన్ వి నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యులు కె ఎస్ ఆర్ మూర్తి స్థానిక న్యాయవాది కె రామకృష్ణ, ఎల్లమ్మ పాఠకులు అజయ్, లూసీ, భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం ప్రభాతవార్త మే 8...



శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారికి ప్రతి ఏకాదశి రోజున వైభవంగా స్వామివారి స్వర్ణ తులసీదళార్చన జరిగింది. ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా స్వర్ణ తులసీదళార్చన . స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ తులసీదళార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాథ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ తులసీదళార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

# 50వ వార్డులో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు



మాధవధార :మే 08 ప్రభాతవార్త

జీవీఎంసీ 50వవార్డు మాధవధార,మురళి నగర్ లో గురువారం సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు చేపట్టారు.సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జీవీఎంసీ సిబ్బంది వ్యాపార సముదాయల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు చేశారు.ఈ తనిఖీలలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం చేస్తున్నట్లు గుర్తించి 8వ్యాపార సముదాయలకు 1600 రూపాయల జరిమానా విధించారు.మరొక్క సారి ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కలెక్టర్ ఆదేశాలు ప్రకారం సింగల్ యూస్ ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులు వాడాలని సూచించారు.సూపర్వైజర్ చిరంజీవి,జీవీఎంసీ సిబ్బంది ఉన్నారు.

# బి వి పి చలివేంద్రానికి ప్రశంసలు




జగదాంబ మే 8 ప్రభాత వార్త :

ద్వారకా బస్ స్టేషన్ ఉన్నతాధికారుల సహకారంతో బస్ స్టేషన్ ప్రాంగణంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ , ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చల్లని మజ్జిగతో కూడిన చలివేంద్రాన్ని నిర్వహించడం జరుగుతుంది . ఈరోజు చలివేంద్రానికి జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ విచ్చేసి ఆర్టీసీ ప్రయాణికులకు , పాదచారులకు , బాటసారులకు చల్లని మజ్జిగను అందజేశారు . బీవీపీ చేపడుతున్న ఈ చక్కని కార్యక్రమాన్ని ప్రశంసించి నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు పంపాన వెంకటేశ్వరరావు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్ , టీవీ నాగేశ్వరరావు , ఆర్టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# నైతిక ప్రవర్తనకు సుమతీ శతకం ఎంతగానో తోడ్పడుతుంది

గాజువాక,మే 08,ప్రభాతవార్త :



నీతివంతమైన జీవితాన్ని గడపడానికి చిన్న వయసు నుండి సుమతి శతకం, వేమన శతకం, కుమారీ శతకం, భాస్కర శతకం మొదలైనవి ప్రతి ఒక్కరూ అభ్యసించాలని ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం ఆయన సుమతీ శతకంలోని అనేక పద్యాలను తాత్పర్యాలతో సహా వివరించి, అవి జీవితానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. అనేక నీతి సూత్రాలను తెలియజేశారు. ఇవి బాలలను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.అజయ్ కుమార్ జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు జ్యోతిర్మయి, సునీత తదితరులు ప్రసంగించారు. అనంతరం నీతి సూక్తులపై పోటీని నిర్వహించారు.

## సామాజిక దృక్పథంతో ప్రజా సేవలో

# వర్తకులు ముందుండాలి : -ఎమ్మెల్యే పల్లా



గాజువాక,మే 08 ప్రభాతవార్త :

సామాజిక దృక్పథంతో ప్రజా సేవలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.కొత్త గాజువాక మార్కెట్ వద్ద హెూల్ సేల్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని అనేక సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వర్తకులు సామాజిక సేవలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. కొత్త గాజువాక మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వార్తకులు మద్దాల రామారావు,జయంతి సత్యనారాయణ,కె తాతబాబు,ఎస్విఎస్ సోమేశ్,డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ యుద్ధం మొదలైంది ...

# లక్ష్యం నెరవేరే వరకు ఆగదు

### బీజేపి బీసీ నేత మూల వెంకట్రావు.

మాధవధార మే 8 ప్రభాతవార్త



శాంతికి మారుపేరుగా నిలిచే ప్రధాని నరేంద్ర మోడీ యుద్ధం మొదలుపెట్టారు లక్ష్యం నెరవేరే వరకు ఆగదు అని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా అపర యోధుడు ప్రధాని మోదీ నాయకత్వంలో గట్టి సమాదానం ఇచ్చామని, సాయుధ దళాలు ఒక్కటై శత్రుదేశాన్ని మట్టి కరిపించడం పట్ల యావత్ భారతావని సంతోషంతో ఉందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తీసుకున్న సైనిక చర్యను, భారతీయులతో పాటు ప్రపంచ దేశాలు కూడా హర్షిస్తున్నాయని వెల్లడించారు. భారతీయులు సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాకుండా సంకల్పానికి చిహ్నంగా వాడుతారని తెలిపారు. ఎన్ని సవాళ్ళు ఎదురైనా, గతంకంటే బలంగా శత్రుమూకలను మన సైన్యం ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. భారతసైన్యం, వైమానిక దళం, వాయుసేన, సరిహద్దు దళాల్లోని ప్రతి ఒక్క సైనికుడికి వందనాలు సమర్పిస్తున్నట్లు వెల్లడించారు. సైనికుల ధైర్య సాహసాలు ప్రజల గర్వాన్ని మరింత పెంచాయని, వారిని చూసి దేశమంతా గర్విస్తోందని తెలిపారు.

**భద్రతా దళాలకు దేశంలోని ప్రతి**

ఒక్కరూ మద్దతుగా ఉన్నారని, మోదీ విదేశాంగ విధానానికి ప్రపంచదేశాల మద్దతు పరిపూర్ణంగా లభిస్తుందని తెలిపారు. ఉక్కు సంకల్పంతో భారతదేశం తనను తాను ఎలా రక్షించుకుంటుందో ప్రపంచానికి చాటిచెప్పగలిగామని పేర్కొన్నారు. ఉగ్రవాదానికి సరైన బుద్ధి చెప్పిన మోడీ నాయకత్వంలోని భారత సైనిక దళాలకు భారతీయులందరూ సంఘీభావం తెలపాలని మూల వెంకట్రావు పిలుపునిచ్చారు.

# ఆపరేషన్ సింధూర్‌కి సంఘీభావంగా విజయోత్సవ ర్యాలీ




గాజువాక,మే 08,ప్రభాతవార్త :

పాతగాజవాక కూడలిలో భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గురువారం ఆపరేషన్ సింధూర్ కి సంఘీభావంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా నరసింగరావు మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ఆడపడుచుల నుదుట కుంకుమ బొట్టు తుపాకీతో తుడిచేసిన ఉగ్రవాదులను అంతమొందించేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రదాని మోదీ నాయకత్వంలో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీరులో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంటకు భారత త్రివిధ దళాలు వైమానిక దాడులు జరిపి తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయని అన్నారు. వైమానిక దాడులకు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా కురేషి,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మహిళలు కావడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం అన్నారు. భారత దేశంలో ఉన్న నూట నలభై కోట్ల మంది భారతీయులు ప్రధాని మోదీ , సైనికుల వెంటే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, మే8 ప్రభాతవార్త :

11కె వి సంగివలస ఫీడర్ పై మెంటెనెన్స్ వర్క్, చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అనిట్స్ కాలేజ్, ఎన్ ఆర్ఐ హాస్పిటల్, సంగివలస దేవర వారి కల్లాలు, వూళ్ళపేట, సంగివలస, ఎడదాసరిపేట, చిల్లపేట గల ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగునని విశాఖ, జోన్ -3 ఏ ఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# వైకాపా పూర్వ వైభవానికి కృషి



గాజువాక,మే 08 ప్రభాతవార్త:

గాజువాక నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు మార్దుపూడి పరదేశి ఆధ్వర్యంలో గురువారం రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలుగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వై సి పి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తనను రాజమండ్రి పార్లమెంట్ వైకాపా పరిశీలుకులుగా నియమించడం ఆనందంగా ఉందని,ఆయన నమ్మకాన్ని ఒమ్మి చేయకుండా పార్టీ శ్రేణులను కలుపుకొని పోతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోందేశీ మహేశ్వర రెడ్డి,సంపంగి ఈశ్వర్ రావు,పిట్టా రెడ్డి,ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.

# వాయిద పడ్డ 59వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు ఎంపిక

గాజువాక,మే 08,ప్రభాతవార్త :

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59వ వార్డ్ తెదేపాలో లుకలుకలు తరస్థాయికి చేరుకున్నాయి. దింతో ఇక్కడ జరగనున్న వార్డ్ తెదేపా అధ్యక్షుడి ఎంపిక వాయిదా పడింది. వార్డ్ అధ్యక్షుడుగా కొనసాగుతున్న అండిబోయిన కిషోర్ గత కొన్నేళ్లుగా పార్టీ కి దూరంకావడం,ఆ ఖాళీని ఇప్పటివరకు భర్తీ చేయకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే పి గణబాబు ఆదేశాల మేరకు హిమాచల్ నగర్ తెదేపా పార్టీ కార్యాలయంలో బుధవారం ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా వార్డ్ అధ్యక్షుడుని ఎన్నికోవలసిన బూత్ కన్వినర్లు నలుగురు మాత్రమే హాజరయ్యారు. అయితే వార్డ్ అధ్యక్షుడి పదవిని సీనియర్ నాయకులు పూడి భాస్కర్, మితిరెడ్డి శంకర్, ఉరుకూటి హరి,ఎదురి కృష్ణారావులు ఆశిస్తుండగా జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షుడుగా కొనసాగుతున్న నక్క లక్ష్మణరావు తనకు అనుకూలంగా ఉన్న వారిని వార్డ్ అధ్యక్షుడుని చేయాలని ఉద్దేశం తో ఊరుకూటి గిరిని తెరపైకి తెచ్చారు. అది నచ్చని టీడీపీ నేత మిత్తి రెడ్డి శంకరావు అక్కడనుంచి జారుకున్నారు. ఈ విషయాన్ని ఎంపికను నిర్వహించేందుకు వచ్చిన సీతారాం,రమణలు ఎమ్మెల్యే గణబాబు కు తెలియజేయడంతో ఎంపిక వాయిదా పడింది. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా బరిలో దిగేందుకు ఒక డమ్మీ వ్యక్తిని వార్డ్ అధ్యక్షుడు గా నిలబెట్టి తనకు లైన్ క్లియర్ చేసుకోవాలన్నా "నక్క" పాచిక పారక పోవడంతో అధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడినట్లు తెలుస్తుంది. కాగా నక్క పై అనేక ఆరోపణలు ఉన్నాయి. కార్మిక నాయకుడి ముసుగులో అసంఘిటిత కార్మికుల పొట్ట కొట్టాడని,ఏనాడూ కార్మిక సమస్యలు పట్టించు కోలేదని,ఉక్కు ప్రైవటికరణం కోసం మూడేళ్లుగా దీక్షలు చేపట్టిన ఏనాడూ సంఘీభావం తెలిపలేదనే వాదన లేకపోలేదు. నక్క తీరు నియోజకవర్గంపెద్దతలకాయకు చేరడంతో ఆయన దూకుడుకు కళ్లెం వేశారని వాదన వినిపిస్తుంది. చివరకు పోలిస్టేషన్ లో కూడా మాట కు విలువ లేకుండా పోయిందన్న సమాచారం చక్కర్ల కొడుతోంది. నక్క చెప్పిన వ్యక్తికి మద్దతిస్తే పార్టీ మనుగడ కష్టమని,కష్టకాలంలో పార్టీ కోసం కష్టబడ్డ నాయకులకు ఇస్తే పార్టీ బలోపేతం అవుతుందని వార్డ్ తెదేపా శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

# భారత్ పంతం - పాక్ టెర్రరిజం అంతం

### మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు

భీమునిపట్నం మే 8 ప్రభాతవార్త:



ఆపరేషన్ సిందూర్ పై స్పందిస్తూ త్రివిద దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు త్రివిద దళాలకు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. పెహల్గాంలో అమాయక ప్రజలపై మతం అడిగి మరీ విచక్షణా రహితంగా కాల్పులు జరిపి, వారినిచంపి భారత స్త్రీలతో వెళ్ళి మోదీకి చెప్పుకోండి అని అనడంతో తమ భర్తలును కోల్పోయిన భార్యలు వెళ్ళి మోదీకి చెప్పడంతో, భారత ప్రధాని మోదీస్పందించి మేము టెర్రరిజంకి వ్యతిరేకం,మా యుద్ధం పాకిస్థాన్ దేశంతోనో - పాలకులు తోనో - ప్రజలు తోనో కాదనీ, మా యుద్ధం ప్రపంచానికి పట్టిన టెర్రరిజం అనే భూతంతోనే అని వారు చేసిన దాడిఘటనకు ప్రతి స్పందన గా ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్ ఆక్రమిత ప్రదేశం కాశ్మీర్లో టెర్రరిస్టులు ఏర్పాటు చేసుకున్న 9 క్యాంప్ లపై వైమానిక దాడులు జరిపి 100 మంది టెర్రరిస్టులతో పాటు వారి ఉగ్రవాద కార్యకలాపాల స్థావరాలను ధ్వంసం చేయడం దేశంగర్వించదగ్గ విషయమని, మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకొని దేశ ప్రజలనురక్షించుకోవాలి అంటే ఇలాంటి కఠినమైన చర్యలు తప్పకుండా భవిష్యత్తులో కూడా తీసుకోవాలని, టెర్రరిజం పై పోరాటంలో దేశం అంతా ఓకె తాపిపై నిలిచి అండగా నిలబడటం గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. అనంతరం భారత మాతా కి జై, మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు పలికి ఆయన తనదేశభక్తిని చాటుకున్నారు.

# నేత్రపర్వంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్కాళ్యాణం



విశాఖపట్నం మే 8. ప్రభాతవార్త

అల్లిపురం శ్రీ వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్కాళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాబాయి పర్యవేక్షణలో నేత్ర పర్వంగా జరిగింది.శ్రీదేవి భూదేవి సమేతడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ముందుగా దేవస్థానం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. అనంతరం స్వామి వారిని కల్యాణ వేదికపై వే%శీ%చేయించారు.శ్రీ స్వామివారిని నయనానందకరంగా అలంకరించారు.ఆలయ కళ్యాణ మండపంలో జరిగిన స్వామి వారి కళ్యాణంకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ శ్రీనివాసుని కల్యాణ వేడుకను చూడముచ్చటగా నిర్వహించారు. జీలకర్ర బెల్లం,తాళి, తలంబ్రాలు వంటి ఘట్టాలు పండితులు అత్యంత వేడుకగా జరిపారు. ఆలయ అర్చకులు గొడవర్తి వీర రాఘవాచారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని వేడుకగా నిర్వహించారు ఈ నెల 13వరకు శ్రీ స్వామివారి కల్యాణోత్సవాలుఘనంగా జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాబాయి తెలిపారు.

## మద్దిగ్రామంలో కన్నుల పండువగా

# సత్యన్నారాయణ స్వామి కళ్యాణం



పద్మనాభం ,మే 8, ప్రభాతవార్త:



మండలంలో మద్దిగ్రామంలో సాదుమఠంలో వేంచేసియున్న రమా సహిత వీర వెంకట సత్యనారాయణస్వామి కళ్యాణంను గురువారం రాత్రి గ్రామ ప్రజలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారి అమ్మవారి విగ్రహాలను గ్రామంలో పల్లకీలో శోభ యాత్ర నిర్వహించారు.అనంతరం సాదు మఠంలో పూలమాలలు, అరటి చెట్లు,విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసిన పెళ్లిపందిరిలో పెళ్లిపీటలపై పట్టువస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని వేంచేయించారు.అనంతరం వేదపండితులు సామవేదం బదిరికావాసు వేదమంత్రాలు ,మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణంను సర్పంచ్ సన్యాసమ్మ, సత్యనారాయణ, కాళ్ల శ్రీను దంపతులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు చిన్నాప్పలనాయుడు,సన్నిబాబు, పాల్గొన్నారు.




# ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి

- ఒక మావోయిస్ట్ జగన్‌పై 20 లక్షలు, మరొక మావోయిస్ట్‌పై ఐదు లక్షలు రివార్డులు - ఆయుధాలు సామాగ్రి స్వాధీనం

**పాడేరు, మే 8, ప్రభాతవార్త**

విశ్వసనీయమైన సమాచారం మేరకు అల్లూరిసీతారా మరాజు జిల్లా ఎస్పీ సూచనలతో విశ్వసనీయమైన సమాచారం మేరకు అడిషినల్ ఎస్పి (అడ్మిన్) వారి పర్యవేక్షణలో, వై. రామవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న యార్లగడ్డ పంచాయతీ శేషరాయి గ్రామానికి ఉత్తర దిక్కుగా 2 కిలో మీటర్లు లో గల దూమకొండ మరియు గంగకొండ మధ్య అటవీ ప్రాంతం లో పోలీసు పార్టీలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ నెల 7 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం సుమారు 02.30 గంటల సమయంలో అకస్మాత్తుగా మావోయిస్టులు, పోలీసు పార్టీల మీదకి కాల్పులు జరిపగా వెంటనే పోలీసు బలగాలు తమ ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపగా ఈ ఘటనలో సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు పురుషులు మృతి చెందారు. ఈ కాల్పుల్లో చనిపోయిన కాకూరి పండన్న అలియాస్ జగన్,ఆంద్రూ,పొసన్న, బిరుసు, భీమన్న, మటియ (ఎస్‌జెడ్‌సిఎం) వాగపొడియామి అలియాస్ రమేష్ నాగన్న (డిసిఎం) గా గుర్తించడం జరిగిందనీ ఎస్పీ అమిత్ బార్దర్ తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ఇప్పటి వరకు మావోయిస్ట్ కాకూరి పండన్న అలియాస్ జగన్ పైన సుమారు 100కు పైగా కేసులు ఉన్నాయని, ఇరవై లక్షల రూపాయలు





రివార్డులు ఉందన్నారు. అలాగే వాగ పొడియామి అలియాస్ రమేష్ పైన సుమారు 30కు పైగా కేసులు ఉన్నాయని ఈయనపై ఐదు లక్షల రూపాయలు రివార్డు ఉందన్నారు. మావోయిస్టులు మృతి చెందిన సదరు సంఘటనా స్థలంలో ఈ క్రింది తెలిపిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎ కె 47 02,0.303 01,4 మ్యాగజైన్లు 3,ఎకె ఒక 0.303 మ్యాగజైన్, మ్యాగజైన్ పొచ్చు, మెడిసిన్, చిన్న కత్తి, 2 లక్షల98 వేలు నగదు, కిట్ బ్యాగులు, కళ్ళ అద్దాలు 03 జతలు, మావోయిస్ట్ సాహిత్యం, పుస్తకాలు, ఆలీవ్ గ్రీన్ యూనీఫారం, ఇతర వస్తువులు పై సంఘటనలో లభ్యం అయ్యాయన్నారు. అడ్డతీగల సర్కిల్ వై రామవరం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసారన్నారు. ఇంకా ఎవరైనా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని అనుకుంటే అల్లూరి జిల్లా పోలీసు వారు అందుకు సిద్ధంగా ఉన్నారన్నారనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.

# ఘనంగా ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవ వేడుకలు

- రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం..
- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, మే 8, ప్రభాతవార్త**

ప్రపంచ రెడ్ క్రాస్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఐటీడీఏ సమావేశం మందిరంలో పాడేరు జిల్లా రెడ్‌క్రాస్‌శాఖ బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్,జిల్లా చైర్మన్,జాయింట్ కలెక్టర్,ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి డాక్టర్ అభిషేక్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు .. జీన్ హెన్రి దునాట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేయాలని ఇప్పటికే జిల్లాలోని 22 మండలాలలో కార్యవర్గం రెడ్ క్రాస్ సేవలను నిర్విరామంగా కొనసాగిస్తుందని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మరింత వేగవంతం చేయాలని అన్ని శాఖల ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీకి సహకరించాలని అన్నారు. విరివిగా రక్తదాన శిబిరాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇప్పటికే నూతన కార్యవర్గం ఎన్నికై ఐదు నెలలు కాలంలో విశేష సేవలు అందిస్తున్నారని అన్నారు.సొసైటీ భవనం కొరకు 10 సెంట్లు స్థలం కేటాయించడం జరిగిందని భవన నిర్మాణానికి కావలసిన నిధుల సేకరణకు కృషి చేయాలని అన్నారు. భవన నిర్మాణ డిజైన్ ను రూపొందించి నివేదిక ఇస్తే రాష్ట్ర శాఖ సహకారంతో నిర్మాణ పనులకు ముందడుగు వేసేందుకు కృషి చేస్తామని అన్నారు.






రక్తపు నిలువలు లేదనే మాట రాకుండా సేవలందించాలని అన్నారు. సభ్యులందరూ యూనిఫామ్ గా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమన్వయపరిచి సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కు ఆయన ఆదేశించారు. అనంతరం చైర్మన్ జాయింట్ కలెక్టర్ డా :అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ జీన్ హెన్రి దునాట్ రెడ్‌క్రాస్ సొసైటీని స్థాపించి ప్రజల శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారని ఆయన స్ఫూర్తితో ఈ సంస్థ ఇప్పటివరకు నడుస్తుందని అన్నారు. ఉత్తమ సేవలు అందించే వారికి ఆగస్టు 15 రిపబ్లిక్ డే సందర్భంగా పురస్కారాలు అందిస్తామని అన్నారు.అలాగే వృద్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేసి అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విశ్వామిత్ర,,డా: రాఘవేంద్ర, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి సూర్యారావు, సభ్యులు ప్రసాద్ నాయుడు,జయలక్ష్మి, సంజీవరావు, రవి, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ,లైఫ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదోసారి ప్రశాంతంగా పీసా కమిటీ ఎన్నికలు

**రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త**

చెరుకుంపాలెం పీసా కమిటీ ఎన్నిక తొమ్మిదోసారి నిర్వహించిన గ్రామసభలో అభ్యర్థులు ఎంపిక ప్రశాంతంగా జరిగింది. బుధవారం చెరుకుంపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన అబ్జర్వర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ పర్యవేక్షణలో రిటర్నింగ్ ఆఫీసర్, తహసీల్దారు ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో పీసా కమిటీ ఎన్నికలు జరిగాయి. పీసాకమిటీ వైస్ చైర్మన్ గా భూముల సరస్వతి, సెక్రటరీగా మడకం రాధాకృష్ణలు నామినేషన్లలను ఆర్. ఓ సత్యనారాయణకు ఇచ్చారు. ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు ఇద్దరు పేర్లను ప్రజలకు వివరించగా, 280 మంది ఓటర్లు ఏకగ్రీవంగా ఎన్నికకు మద్దత్తు తెలిపారు. ఇద్దరు ఎన్నిక అయినట్లు ఆర్వో సత్యనారాయణ ప్రకటించారు. ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను సరస్వతి, రాధాకృష్ణ లకు ప్రజాప్రతినిధులు, అధికారులు అందించారు. పీసా కమిటీ లక్ష్యం, శిక్షణ వంటి వివరాలను ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు వివరించారు. ఎన్నికలకు జనసమీకరణ, ప్రశాంతంగా ముగియడానికి కృషి చేసిన మూడు సచివాలయాలు ఉద్యోగులు, వెలుగు సీసీ లు, పోలీస్ సిబ్బందిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్






అభినందించారు.. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు వరప్రసాద్, నాగేశ్వరరావు, కొచ్చా రాంబాబు, చెక్కా రమేష్, మార్కెట్ కమిటీ మెంబర్ గట్టు మాణిక్యం, నమ్మి అప్పారావు, కోటం నవీన్ కుమార్, ఐసీడిఎస్ సూపర్ వైజర్ నాగజయలక్ష్మి, జనసేన నాయకులు మడకం సత్యనారాయణ, వెలుగు సీసీ లు సుధాకర్, సత్యనారాయణ, లక్ష్మీ నారాయణ, లింగమ్మ, రామకృష్ణ, చిలకమ్మ, జడ్డంగి అడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

# గిరిజన ప్రాంతంలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు

**చింతపల్లి, మే 8, ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతంలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా మలేరియా అధికారి (డీఎంవో) తులసి అన్నారు. గురువారం మండలంలోని తాజంగి గ్రామ పంచాయతీలో మొదటి విడత దోమల మందు పిచికారిని పరిశీలించారు. మలేరియా ఉద్యోగులు, పిచికారి కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా డీఎంవో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మలేరియా వ్యాధులు అదుపులోవున్నాయన్నారు. మలేరియా నివారణపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రధానంగా గృహ పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండగా చూసుకోవాల న్నారు. నిలువనీటిలో లార్వా అభివృద్ధి చెందుతుందన్నారు. నిలువ నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. గిరిజనులు రాత్రివేళ దోమ తెరలను విని యోగించాలన్నారు. అలాగే గత ఏడాది రెండు కంటే అధికంగా మలేరియా కేసులు నమోదైన గిరిజన గ్రామాల్లో మొదటి విడత దోమల మందు పిచికారి ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించామన్నారు. జూన్ 15 వరకు జిల్లా వ్యాప్తంగా 1503గ్రామాల్లో దోమల మ దు పిచికారి చేస్తామన్నారు. ఇప్పటి వరకు 40శాతం పిచికారిని పూర్తి చేశామన్నారు. గృహాలకు ఏసీఎం 5శాతం మందును పి చికారి చేయడం జరుగుతుందన్నారు. ఈమందు వాసన, రంగు: ఉండదన్నారు. కేవలం దోమలపై మాత్రమే ప్రభావం చూపుతుం దన్నారు. గిరిజనులు దోమల మందు పిచికారి చేసుకునేందుకు




ఆసక్తి చూపాలన్నారు. గృహంలోపల, బయట కచ్చితంగా మం దు పిచికారి చేయాలన్నారు. మందు పిచికారి చేసిన 45 రోజుల వరకు గృహాన్ని అలకడంగాని, సున్నం వేయడంగాని చేయరాద న్నారు. గిరిజనులు మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాది సోకిన వెంటనే ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించు కోవాలన్నారు. జ్వరబాధితులు విధిగా రక్తపరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాల న్నారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో సత్యనారాయణ, ఏఏఎంవో నీలకంఠం, నేబ్ యూనిట్ అధికారి బుక్క తటిబాబు, ఎంటిఎస్ గుమ్మ యుగందర్, రాజంగి పీహెచ్సీ ఎంపిహెచ్ వో స్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు

# న్యాయం చేయాలని కోరితే అక్రమ కేసు బనాయింపు

- టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి

**పాడేరు,మే8, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా కేంద్రంలో పాడేరు 2009 డిసెంబర్ 13 తేదీన హుకుంపేట మండలం ఒంటిపాక గ్రామానికి చెందిన గుజ్జలి కనక రత్నం జీరో బుంజు బాబు, కనకరత్నం జిల్లా కేంద్రంలో ఉంటుండగా ఆమెపై ఓ వ్యక్తి అఘత్యానికి పాల్పడి ఆయన మరణానికి కారణమయ్యారని అయితే విషయం తెలుసుకున్న టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం కుటుంబ సభ్యులు చెప్పిన మేరకు కనకరత్నం మరణానికి కారకులపై శిక్షించాలని న్యాయం చేయాలని కోరినందుకు గత వైసిపి ప్రభుత్వంలో అన్యాయంగా నాపై కేసునమోదు చేశారని ఒక గిరిజన మహిళకు అన్యాయం జరిగితే న్యాయం చేయాలని కోరినందుకు నాపై వైసీపీ నాయకులు కక్షగట్టి కేసు నమోదు చేయడం చాలా దుర్మార్గమని నేనెప్పుడూ గిరిజన జాతి పక్షం నిలబడతానని న్యాయం కోసం పోరాడుతానని న్యాయమే గెలుస్తుందని ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆ పాడేరు కోర్టుకు హాజరైన అనంతరం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## కన్నుల పండగగా శ్రీ వెంకటేశ్వర స్వామి పెండ్లి మాటలు

**అరకలోయ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

అరకులోయలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి పెండ్లి మాటలు కన్నుల పండగగా జరిగాయి . దీనిలో భాగంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లు పెట్టెలి దాసుబాబు, సివేరి బాలకృష్ణ, ఆయా కమిటీల ప్రతినిధులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఊరేగింపుగా ఆడ పెళ్లి వారైనా స్థానిక బుక్ షాప్ వ్యాపారి రంగా నారాయణమూర్తి ఇంటి వద్ద కు తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ మంత్రార్చనల మధ్య ఆడపిల్ల వారైనా రంగా నారాయణమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు, స్వామి వారి పెండ్లి మాటలు ను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని తిరిగి దేవాలయం కు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. కాగా స్వామి వారి కళ్యాణ మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ, ఉత్సవ కమిటీల నాయకులు చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా అరకులోయ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 10వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయి. అలాగే ఈ నెల 17వ తేదీన ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ, ఉత్సవ కమిటీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## గిరిజన మహిళ ఇంటి నిర్మాణానికి జే కేసిటి వితరణ

**చింతూరు, మే 8, ప్రభాతవార్త**

మండలంలోని ఏజి కోడేరు పంచాయతీ ఉలుమూరు గ్రామానికి చెందిన పులి భద్రమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు గత వరదల ధాటికి కొట్టుకుపోవడంతో నిరాసురాలైనది. ఈ క్రమంలో బాధిత మహిళ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ ను సంప్రదించి ఇంటి నిర్మాణానికి సహాయం అర్జించినది. మహిళా పరిస్థితిని గుర్తించి గురువారం భద్రమ్మ ఇంటి నిర్మాణానికి కావలసిన ఇనుప పైపులు సిమెంటు రేకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సీ .టిట్రస్ట్ సభ్యులు రసూల్, రమణయ్య, జాన్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.




## 4,876 స్వయం సహాయక సంఘాలకు రూ. 282 కోట్లు రుణాలు లక్ష్యం

- ఏ.పి.డి. డేగలయ్య

**రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త**

రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో 4,876 ఎస్. హెచ్. జి. లకు రూ. 282 కోట్లు బ్యాంకు లింకేజి రుణాలను ఇవ్వడానికి అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. గురువారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన లోకోస్ యాప్ శిక్షణ పరిశీలనకు అయన వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 11 మండలాల్లో గల మహిళాసంఘ ప్రతీ సభ్యురాలు జీవనోపాదులు మెరుగుదలకు కావాల్సిన ఆర్థిక రుణ ప్రోత్సాహంపై సర్వే పూర్తి అయ్యిందన్నారు. కాని ఆసర్వే లో మరలా పరిశీలన చేసి ఈనెల 26 తేదీ లోపు అందించాలని ఆదేశించామన్నారు. ప్రతీ సభ్యురాలుకు వ్యవసాయ సాగు, వ్యాపారం, ఇళ్ల నిర్మాణం, పశువులు కొనుగోలు ఇలా పలు జీవనోపాదుల మెరుగుదలకు వారికి అవసరమైనప్పుడే రుణం ఇవ్వడానికి సర్వే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, ఏ. పి. డి డేగలయ్య, ఏ. పి. యం. రామాంజనేయులు, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ స్రామాట్, సి. సి.లు సుధాకర్, లక్ష్మీనారాయణ,లింగమ్మ,రామకృష్ణ, సత్యనారాయణ,చిలకమ్మ,సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.



## ద్వాక్ర మహిళలకు కోట్ల యాబై ఎనిమిది లక్షలు రుణాలు

**పాడేరు,మే8, ప్రభాతవార్త**

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా విజయనగరం రీజినల్ ఆఫీసు ఆద్వర్యంలో కాఫీ హౌస్ లో అగ్రి అవుట్ రీచ్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యాంకు నందు వివిధ రుణాల సంబంధించిన అంశాలు వివరించారు. ముఖ్య అతిథిలుగా యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ జితేంద్ర శర్మ, పిడి డీఆర్డీఏ మురళి, యూనియన్ బ్యాంకు జోనల్ హెడ్ నటేష్,, డిప్యూటీ అర్ హెచ్ రాజ, లీడ్ బ్యాంకు మేనేజర్ నాయుడు, యూనియన్ బ్యాంకు మేనేజర్ భాను ఇతర యూనియన్ బ్యాంకు మేనేజర్స్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా సుమారు 5 కోట్ల యాభై ఎనిమిది లక్షలు ద్వాక్ర మహిళలకు రుణాలు మంజూరు చేసారు.



## సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి భగవద్గీత, బాదం పాలు పంపిణీ

**అరకులోయ, మే 8, ప్రభాతవార్త**

అరకులోయ సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వెయ్యి మంది వెంకన్న భక్తులకు భగవద్గీత, బాదం పాలు, స్వామివారి ఫోటో, స్వామివారి విభూది పంపిణీ జరిగింది. అరకులోయలో కన్నుల పండగగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా సాయంత్రం స్వామివారి కల్యాణ మహోత్సవం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం వద్ద శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు బాదంపాలు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ప్రతినిధులు గ్రంధి సత్యనారాయణ (చంటి), ఫణి బాబు, సీతన్న, గోపి, శ్రీను, హరి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఆర్ఏసిపి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలిగా కృష్ణకుమారి

**అరకులోయ, మే 8, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలకు సంబంధించి మానవ హక్కుల నేల నిరోధిక సంఘం నూతన కమిటీ ల ఎన్నిక జరిగింది. దీనికి సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గంకు చెందిన కే కృష్ణకుమారి రెండవసారి మానవ హక్కుల నేల నిరోధిక సంఘం రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలిగా ఎంపిక య్యారు. ఈ సందర్భంగా గురువారం ఫోన్ లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన హెచ్ఆర్ఏసిపి రెండు తెలుగు రాష్ట్రాల నూతన కార్యవర్గం ఎంపికలో రెండవసారి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా తాను ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. అదే సమయంలో తన పై బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులో అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతానని ఆమె తెలిపారు. తనను రెండవ సారి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆమె చెప్పారు. కాగా మానవ హక్కుల నేర నిరోధక సంఘం కు జరిగిన నూతన కమిటీల ఎంపికలో అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులుగా కే నాగేశ్వరరావు ఎంపికయ్యారని తెలిపారు. అరకులోయ మండల ఉపాధ్యక్షురాలుగా పి సింహాచలం, సభ్యురాలిగా శెట్టిలక్ష్మీ ఎంపికైనట్లు తెలిపారు.



## గిరిజన రాష్ట్ర జాతరకు సిఎం చంద్రబాబుకు మంత్రి సంధ్యారాణి ఆహ్వానం

**పాడేరు, మే 8, ప్రభాతవార్త**



ఈ నెల 11,12,13 వ తేదీల్లో జరగ నున్న పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారి గిరిజన రాష్ట్ర జాతరకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి గురువారం విజయవాడ సిఎం కార్యాలయంలో అందజేస్తూ తప్పకుండా రాష్ట్ర జాతరకు హాజరు కావాలని సి ఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి కోరారు.

## త్రాగునీటి చేతిపంపులు మరమ్మత్తులు చేయరూ..

- సర్పంచ్ టి. ఆదిరాజు

**రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త**

మారేడుబాక పంచాయితీ ఊర్లకుల పాడు, మంగంపాడు గ్రామాల్లో మూడు త్రాగునీటి చేతిపంపులు మరమ్మతులు గురైయ్యాయని సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని ఇప్పటికి అధికారులు దృష్టిలోకి తీసుకొని వెళ్లామన్నారు.

## నేడు ఏపీటీయఫ్ పాడేరు జిల్లాకేంద్రంలో ధర్నా

**పాడేరు, మే 8, ప్రభాతవార్త**

విద్యారంగ పరిరక్షణ కొరకు మరియు ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రాల వద్ద ధర్నా విజయవంతం చేయాలని ఏపీటీయఫ్ అల్లూరిసీతారా మరాజు జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం జిల్లా కేంద్రం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల.జగన్ మోహన రావు, కొర్ర.ధనుర్జాయ్ తెలిపారు. 5వ తేదీని రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాలలో ఎ పీ టి ఎఫ్ ధర్నాలు, నిరసనలు తెలియజేసినా ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల రెండవ దశలో భాగంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ రావుల జగన్ మోహన రావు కోరారు.

## వెండితో ముస్తాబైన మాడుగుల మోదకొండ

**వి.మాడుగుల, మే8, ప్రభాతవార్త**



వెండితో మాడుగుల మోదకొండమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. గురువారం మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి విగ్రహాన్ని వెండి కవచంతో మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మాడుగుల మోదకొండమ్మకు ఎంతో ప్రఖ్యాతి ఉందని అమ్మవారి చల్లని దీవెనలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ 28 కిలోల వెండి కవచము, 8 తులాల బంగారు శతమానాల నల్లపూసలతో అలంకరణ, వెండి త్రిశూలం నూతనంగా అమ్మవారి కలంకరించామని వీటన్నిటి విలువ సుమారు 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే నూతనంగా కళ్యాణ మండపము, ఏసి రూము ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వీటి ప్రారంభాలతో మాడుగుల మోదకొండమ్మ అమ్మ అమ్మవారి ఆలయం మరింత అభివృద్ధిలోనికి వచ్చిందని అప్పలరాజు అన్నారు. అలాగే అమ్మవారి ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రజల యొక్క సహకారంతో ఘనంగా చేయడానికి నిర్ణయించామని చైర్మన్ అప్పలరాజు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనాదు శ్రీనివాసరావు( దేవరాపల్లి శ్రీను), దంగేటి సూర్యారావు, భీమరశెట్టి పైడయ్య నాయుడు, ఎంపీపీ టి రాజారామ్, సర్పంచ్ ఎడ్ల కళావతి, అద్దిపల్లి జగ్గారావు, ఢిల్లీ నానాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ జిల్లా సమితి సభ్యునిగా "బాబ్జి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన బాబ్జి ఎన్నికయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనకాపల్లి జిల్లా రెండవ మహాసభలు మే 5 6 7 తేదీలలో ఎలమంచిలి లో జరిగిన సందర్భంగా బాబ్జిని ఎంపిక చేశారు. ఈ కమిటీలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన బాబ్జిని పార్టీ సమితి సభ్యులుగా ఎంపిక చేశారు.

## "సేఫ్ స్టే" మొబైల్ యాప్ ఆవిష్కరణ - ప్రజల భద్రతకు కొత్త దిక్సూచి

*- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆధ్వర్యంలో ప్రారంభం*

**అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త**



ప్రజల భద్రత కోసం అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజల రక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న లక్ష్యంతో "సేఫ్ స్టే" (సముదాయాలను మెరుగైన నిఘాతో రక్షించటం) అనే ప్రత్యేక మొబైల్ యాప్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా హోటళ్లు, లాడ్జీలు మరియు ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లలో తలదాచుకుంటున్న అతిథుల వివరాలను సురక్షితంగా నమోదు చేయవచ్చు. తద్వారా, వారికి నేర చరిత్ర ఉన్నదా లేదా అనే విషయాన్ని పోలీసు డేటాబేస్‌తో సరిపోల్చి, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకునే వీలుంటుంది. ఇది నేరాలు అడ్డుకునే దిశగా కీలక పాత్ర పోషించనుందని ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. ఇందులో "సేఫ్ స్టే" యాప్ వినియోగ విధానం, దాని అమలు సంబంధిత మార్గదర్శకాలు, తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడింది. జిల్లాలోని అన్ని హోటళ్లు, లాడ్జీలు మరియు గెస్ట్ హౌస్‌లు ఈ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా చేపట్టాల్సిందిగా ఎస్పీ ఆదేశించారు. "ప్రజల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత" అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్/సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు, ఎస్సై సురేష్ బాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మురుగునీరు శుద్ధి ప్లాంట్‌కు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ శంకుస్థాపన





**ఎలమంచిలి, మే 8, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని మంత్రిపాలెం, కొత్తపాలెం, చెరువుపల్లి గ్రామాలలో సుమారు 75 లక్షల రూపాయల వ్యయంతో మురుగునీరు శుద్ధి ప్లాంట్లను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ వాడు కన్నీరు వృధాగా కాకుండా శుద్ధి చేసి మొక్కలకు ఉపయోగించి వచ్చినని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, పట్టణ జనసేన నాయకులు రమేష్ నాయుడు, కొటారు శ్రీను, మున్సిపల్ డి ఈ ఇంజనీర్లు నానాజీ, గణపతి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మీ, గంధం శివ, కోడిగుడ్ల రమణ, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి పునః విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

**నర్సీపట్నం, మే 8,ప్రభాతవార్త**



నర్సీపట్నం నర్సీపట్నం శ్రీ శ్రీ శ్రీ స్వామి అయ్యప్ప పునః విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, తన సతీమణి చింతకాయల పద్మావతితో పాటు, వారి కుమారుడు చింతకాయల రాజేష్,ఆయన సతీమణి దివ్యశ్రీతో కలిసిపూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెల్లవారుజాము 5 గంటలకు సంకల్పం, యంత్ర పూజ, గర్త న్యాసం, రత్న న్యాసం, ద్రవ్య నిక్షేపణం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం ఉదయం 6:54 నిమిషాలకు ఉత్తర నక్షత్రం వృషభ లగ్నములో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాసం, జీవన్యాసం, కుంభాభిషేకం, దీక్షావిమోకము, ధ్వజావరోహణం, శాంతిపఠనం తదితర శాస్త్రీయ కార్యక్రమాలలో స్పీకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రాలతో స్పీకర్ దంపతులకు ఆశీర్వచనం చేశారు. అనంతరం గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మూడు రోజులపాటు అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా శైవ ఆగమ సంప్రదాయంలో తూర్పుగోదావరి జిల్లా పెదపర్తికి చెందిన యలమంచు కృష్ణమూర్తి శివాచార్య నేతృత్వంలో నిర్వహించబడిందని చెప్పారు. 40 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు పెదిరెడ్ల సత్యనారాయణ సహకారంతో తన మిత్ర బృందం కలిసి ఆలయ నిర్మాణం చేపట్టారని, అప్పట్లో కూడా యలమంచు కృష్ణమూర్తి శివాచార్య చేతుల మీదుగానే ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించబడిందని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ వారి చేతుల మీదుగానే విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించబడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు దుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ఆలయానికి తానే అందించానని, మిగతా కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహించబడ్డాయని తెలిపారు. అనంతరం స్పీకర్ దంపతులు యలమంచు కృష్ణమూర్తి శివాచార్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## స్వయం ఉపాధి కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎలమంచిలి, మే 8, ప్రభాతవార్త**





పేద బలహీన వర్గాల వారికి ఉపాధి కల్పించి వారిని ఉన్నత స్థాయికి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం మండలంలోని లైన్ కొత్తూరు పంచాయితీ లో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మారుమూల గ్రామాలను కూడా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి దీని ద్వారా శిక్షణ పొందిన వారందరికీ ఉచితంగా కుట్టుమిషన్లు ఇచ్చి త్వరలోనే ఉపాధి కల్పిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, మాజీ పంచాయతీ సర్పంచ్ లవుడు లోవరాజు, అన్నం బాబ్జి, ఎంపీడీవో కొండలరావు మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం నోటీసు

**ఎలమంచిలి, మే 8, ప్రభాతవార్త**



మున్సిపల్ కౌన్సిల్ నెంబర్లు17 మంది సభ్యులు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మానం నోటీసును గురువారం కలెక్టర్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. గతంలో మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన వైసీపీ సభ్యులు తీర్మానంలో విజయం సాధించడంలో వెనుకంజ వేశారు. యధాతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ గా రామకుమారికి మద్దతుగా 18 మంది నిలవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఇప్పుడు ఇదే 18 మంది సభ్యులు వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తాలపై అవిశ్వాస తీర్మానం నోటీసును అధికారులకు అందజేశారు.

## ఘనంగా పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు.. తరలి వచ్చిన భక్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండల కేంద్రమైన ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా తరలివచ్చిన భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు గురువారం ఉదయం 8 గంటల నుండి నిత్య పూజా కార్యక్రమాలు పండితులు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు.మధ్యాహ్నం స్వామి వారి ఉత్సవ మూర్తులను అత్యంత భక్తిశ్రద్ధలతో పల్లకిలో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం



లో స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ మందు గుండు సామాగ్రి, భాజా భజంత్రీలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల నడుమ పట్టణంలో స్వామి ఊరేగింపు నిర్వహించారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన పాత్రికేయులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం పోలీసులు వ్యవహరిస్తున్నారని పాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ పలువురు పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీయూడబ్ల్యూజే, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సంయుక్తంగా గురువారం సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసానికి ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా పోలీసులు వెళ్లి , తనిఖీలు చేయడాన్ని నిరసిస్తూ నల్ల నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ప్రతినిధులు తహసిల్దార్ ఆర్. నరసింహ మూర్తికి వినతి పత్రం అందజేశారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నీలి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు రమేష్, రమణ బాబు , తాతాజీ,గణేష్,వెంకటేష్,కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్సై విభీషణరావు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై ఆటో నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్. రాయవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ లొద్దు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విభీషణరావు హెచ్చరించారు. గురువారం సాయంత్రం అడ్డురోడ్డు కూడలిలోని తుని, నర్సీపట్నం, యలమంచిలి, రేవుపోలవరం ఆటో స్టాండ్ లోని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. జిల్లా యస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లు ఆటోలలో ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించకూడదని అలా ఎక్కిస్తే కేసులు తప్పు అని చెప్పారు. నిబంధనలను దాటి ప్రయాణికులు లెక్కిస్తే ఆ విధంగా ఆటో కనిపించిన డ్రైవర్పై కేసు నమోదు చేస్తామని తెలిపారు. నర్సీపట్నం వెళుతున్న ఆటో కోటఉరట్ల సమీపంలో అధికంగా ప్రయాణికులు ఎక్కించడం వలన ప్రమాదానికి గురైందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణీకుల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ ముందస్తు చర్యల్లో భాగంగా అవగాహన కల్పిస్తున్నామని విభేషణరావు తెలిపారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని చినదొడ్డిగళ్ళు గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన రిసోర్స్ పర్సన్ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం. సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగళ్ళు శాఖ గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు సందర్భంగా గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## జనసేన పార్టీలో భారీగా చేరికలు

**నర్సీపట్నం,మే 8,ప్రభాతవార్త**



జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో గురువారం పెందుర్తి కార్యాలయంలో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన వైసిపిపార్టీ నుంచినాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, ఇన్నం రమణ, నర్సీపట్నం వైసీపీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, నాతవరం మండలం వైసీపీ మాజీ యూత్ అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాస్, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు బొగ్గు మోహన్, దుర్గా ప్రసాద్, అద్దూరి రామారావు, దేవర సత్యనారాయణమూర్తి, మామిడి అరుణ తదితరులు నర్సీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో పంచకర్ల రమేష్ బాబును కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు అంకితభావంతో పని చేయాలన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచడ హరినాథ్ అల్లాడ సురేష్, గొలగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోన నారాయణరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

**అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త**

లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె జనరల్ బాడీ సమావేశం కార్మిక సంఘాలతో గురువారం మునగపాక కోపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని మే 20 తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక, రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి కోరారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం 17 అంశాలతో చార్ట్ ఆఫ్ డిమాండ్స్ సాధన కోసం మే 20ని జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడం కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ బ్రహ్మాజీ, మండల సిఐటియు కన్వీనర్ ఏ రామలక్ష్మి, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పార్వతి, మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ నాయకురాలు, వివో ఏలు, వీఆర్ఏల సంఘం నాయకులు శాంతి, సన్యాసిరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు ఉమా, తదితరులు పాల్గొన్నారు.



## భారత సైన్యానికి సెల్యూట్ చేస్తూ సంఘీభావంగా నక్కపల్లిలో ర్యాలీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బియస్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం అహర్నిశలు పోరాడుతూ విజయవంతంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యానికి సంఘీభావంతో గురువారం నక్కపల్లిలో హాకీ క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కోచ్ రాంబాబు, కార్యదర్శి కొల్లాటి తాతాజీ పట్టణ పురవీధుల్లో హాకీ క్రీడాకారులతో సెల్యూట్ భారత సైన్యం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు మేరా భారత్ మహాన్, జై భారత్, జై జై భారత్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆపరేషన్ సింధూర్ చేపట్టిన ఈ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి దేశ గౌరవం, రక్షణ, అక్కడి సైన్యం పై ఆధారపడి ఉంటుందని భద్రతా బలగాలు ఎంత బలంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉంటారన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ పై మన సైనికులు చేస్తున్న వీరోచిత పోరాటం లో విజయం సాధించాలని సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు .ఈ ర్యాలీలో బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు,అధ్యక్షులు చిన్న అప్పారావు, కొల్నాటి నానాజీ, రామచంద్రరావు, ప్రశాంత్, శివాజీ లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన జనసేన నేత "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




వరల్డ్ తలసేమియా డే సందర్భంగా తలసేమియా పిల్లల కోసం కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి చెందిన మమత ఆసుపత్రి ఏర్పాటుచేసిన రక్త దానం శిబిరంలో రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ పాల్గొని రక్తం దానం చేశారు. తుని మమతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మదర్ బ్లడ్ బ్యాంక్ రోటరీ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన అనంతరం శివదత్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు ఒక సంవత్సర కాలం పాటు బ్రతకాలంటే 17 సార్లు రక్తం ఎక్కించాలి, అందుకే మనమంతా రక్తదానం చేయాలని కోరారు. ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేసి




ముందుకు వచ్చినందుకు మమత మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు రోటరీ క్లబ్ వారు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## బలిఘట్టంలో ఎడ్ల పందాల
# పోటీలను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, మే 8,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందాల పోటీలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం సాయంత్రం జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది రైతులు పాల్గొన్నారు. వీరిలో 8 మందికి నగదు బహుమతులు అందించగా, మిగతా వారికి దారి ఖర్చులు అందజేశారు. వీరికి స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. మొత్తం మూడు రౌండ్లకు గాను 2 నిమిషాలు 12 సెకండ్ల వ్యవధిలో గమ్యం చేరిన కె.ఎల్.బి.పట్నం గ్రామంకు చెందిన బండారు చరణ్ హర్ష మొదటి బహుమతిగా రూ.15,000 గెలుచుకున్నారు. రెండో బహుమతిని లెక్కల వాని పాలెం గ్రామానికి చెందిన పైడి తల్లమ్మ తల్లి 2 నిమిషాలు 13 సెకండ్లలో గమ్యం చేరి రూ.12,000 పొందారు. మూడవ బహుమతిగా అర్జున్ గిరి గ్రామానికి చెందిన పరవాడ నాయుడు 2 నిమిషాలు 14 సెకండ్లలో గమ్యం చేరి రూ.10,000 అందుకున్నారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జరిగే సంప్రదాయ ఎడ్ల పందాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు ఈ రకమైన కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

చింతపల్లి, మే 8, ప్రభాతవార్త



పెద్ద బరుడ పంచాయితీ పరిధిలో ఉన్న కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రాలో పిల్లలకు. కిషోరి వికాస వేసవి సెలవులు కార్యక్రమం ఏసిడిపిఓ రామలక్ష్మి నిర్వహించారు. కిషోర్ బాలికలుతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిషోర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ కిషోర్వికాసంబాలికలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశంలో కిషోర్ బాలికలకు ఎటువంటి ఆరోగ్యసమస్యలు ఉన్న స్థానిక ఏఎన్ఎంతో నిర్భయంగా చెప్పి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సైబర్ నేరాలకు మోసపోవద్దని విద్య ప్రాధాన్యత అలాగే కిషోర్ బాలికలు ఎక్కువగా నీళ్ల తాగాలి. బాల్యవివాహాలుచేసుకోకూడదని మీ స్నేహితులు ఎవరైనా బాల్యవివాహాలు చేసుకున్న వారిపై చర్యలు తీసుకుంటారని బాల్యవివాహాలు చేసుకున్నందు వలన ఎన్నో అనర్ధాలకు గురవుతారని కిషోర్ బాలికలు పోషక ఆహారాలు కలిగినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయ్ కుమారి, గౌరీ, గౌహరు న్ని, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆపదలో అండగా జనసేన పార్టీ ఉంటుంది

### - జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాయపురెడ్డి

వి.మాడుగుల, మే 8, ప్రభాతవార్త




ప్రజలకు ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపరెడ్డి కృష్ణ అన్నారు. మండలంలోని ఘాట్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం క్రియాశీల సభ్యత్వం నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని రాయప్ రెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 5200 క్రియాశీల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క మాడుగుల మండలంలోని 3000 పైగా సభ్యత్వ లు చేయడం జరిగిందన్నారు. ఇంకా మరిన్ని సభ్యత్వాలు నమోదుకు కృషి చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు వల్ల సభ్యులకు పార్టీ అనేక విధాలుగా సేవలు అందజేయనుందని తెలిపారు. అంతేకాకుండా ప్రమాద బీమా కూడా వర్తిస్తుందన్నారు. పెండింగ్ లో భీమాల నగదు ఆరు నెలల్లో అకౌంట్లోకి జమ అవుతాయని తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతుందని. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఏటువంటి సమస్యలున్న తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గరెడ్డిశివాజీ, ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, అశోక్ కుమార్, జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కేసులు తప్పవు: ఎస్సై సన్నీ బాబు

నక్కపల్లి, ప్రభాతవార్త



జాతీయ రహదారిపై ఆటోనడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పాటించకపోతే కేసులు తప్పవని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు హెచ్చరించారు. గురువారం సాయంత్రం నక్కపల్లి లో జాతీయ రహదారిపై తుని, నర్సీపట్నం, యలమంచిలి, రేవుపోలవరం తదితర ప్రాంతాలకు ఆటోలు నడిపే ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. జిల్లా యస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లు ఆటోలలో ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించకూడదని అలా ఎక్కిస్తే కేసులు తప్పు అని చెప్పారు. నిబంధనలను దాటి ప్రయాణికులు లెక్కిస్తే ఆ విధంగా ఆటో కనిపించిన డ్రైవర్ పై కేసు నమోదు చేస్తామని తెలిపారు. నక్కపల్లి మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళుతున్న ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కోటఉరట్ల సమీపంలో అధికంగా ప్రయాణికులు ఎక్కించడం వలన ప్రమాదానికి గురైందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణీకుల భద్రత దృష్ట్యా పోలీసుశాఖ ముందస్తు చర్యల్లో భాగంగా అవగాహన కల్పిస్తున్నామని సన్నీ బాబు తెలిపారు.



# కారవాన్ టూరిజం ఏర్పాటుకు భూ సేకరణ

- కొత్తగా హోమ్ స్టే నిర్మిస్తే రూ.5 లక్షలు
- పాత గృహాలకు రూ.3 లక్షలు
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, మే 8, ప్రభాతవార్త



ఏజెన్సీలో కారవాన్ టూరిజం ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం కొత్త పల్లి జలపాతం, ముంచంగిపుట్టు మండలం సుజన కోట, రంపచోడవరం, మారేడు మిల్లి దుంబ్రిగూడ మండలం అంజోడ, చింతపల్లి మండలం చెరువులవేనం పరిసరాల్లో కారవాన్ టూరిజం ఏర్పాటుకు ఒక్కొక్క చోట ఎకరం భూమి సేకరించాలన్నారు. గురువారం తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, పర్యాటక శాఖ, అటవీ శాఖ అధికారులతో పర్యాటక అభివృద్ధి లో భాగంగా గిరిజన ప్రాంతాలలో పర్యాటకులు హోమ్ స్టే ఏర్పాట్లపై కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో హోమ్ స్టేలు ఏర్పాట్లుకు కార్య చరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. హోమ్ స్టేల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి వచ్చే సెప్టెంబరు నాటికి స్టే హోమ్ లు వినియోగంలోకి తీసుకుని రావాలని చెప్పారు. అరకువ్యాలీ మండలం కొత్తవలస హెచ్ అండ్ టిసి, మాడగడ సన్ రైజ్ పాయింట్ వద్ద పర్యాటకులకు అరకు కాఫీ అనుభవం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ట్రైబల్ టూరిజం కౌన్సిల్ ఏర్పాటు, గిరిజన అభివృద్ధి ఫండ్ సమకూర్చడంపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఆర్ట్ సెంటర్ రూపకల్పనకు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించుకునే హోమ్ స్టేకు రూ. 5 లక్షలు, పాత ఇళ్లను హోమ్ స్టేలకు అనుకూలంగా అభివృద్ధి చేస్తే రూ. 3 లక్షలు లబ్దిదారులకు ఆర్ధిక సహాయం అందిస్తామన్నారు. హోమ్ స్టే నిర్వహాకులకు గిరిజన వంటలు తయారీపై శిక్షణ అందిస్తామన్నారు. పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ నిషేదం పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు చేస్తే అపరాధ రుసుం వసూళ్లు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం పిఓ కె. సింహచలం, సిపిఓ ఎస్. డిటి ఓ దాసు, అరకు వ్యాలీ మ్యూజియం క్యూరేటర్ మురళి, 22మండలాల ఎంపిడి ఓలు, తాహశీల్దారులు, ఇఓపిఆర్డిలు, ఎపి ఎఫ్ డిసి, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే సాధ్యం కాకపోతే 2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంతా
# టీచర్స్ పోస్టులు మినహాయింపు ఇవ్వాలి

- గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం నాయక్ చర్చలు
- ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ప్రతినిధులు

పాడేరు, మే8, ప్రభాతవార్త



నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేసి మెగా డీఎస్సీ లో స్థానిక ఆదివాసీలకు టీచర్స్ పోస్టులు కేటాయించాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం నాయక్ కి ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ పెత్తినిధులు బృందం విజ్ఞప్తి చేసారు. గురువారం విజయ వాడ సచివాలయం లో సి.ఎం. ఓ ఆఫీస్ వద్ద ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులతో నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనే చర్యలపై చర్చించడానికి ఆహ్వానించారు. అనివార్య కారణాలు వల్ల సి.ఎం. ఓ ఆఫీస్ లో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులతో చర్చలు వాయిదా పడిందిమ్ అయితే 2025 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులతో తక్షణమే చర్చాలని, అనంతరం ప్రభుత్వానికి స్పష్టం మైన సూచనలు ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం నాయక్కి ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలు జారీ చేయగా సి.ఎం.ఏం ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులతో చర్చలు జరిపారు. చర్చలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు,సలహాలు ఇచ్చారు. నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు చట్టం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన ఆర్డినెన్సు జారీ చేసి,మెగా డీఎస్సీ లో స్థానిక ఆదివాసీలకు టీచర్స్ పోస్టులు కేటాయించాలని కోరారు.దీంతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి స్పందన: సి.ఎం. ఓ ఆదేశాల మేరకు ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులతో చర్చలకు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, త్వరలో నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి నీ రాష్ట ముఖ్యమంతి దృష్టికి తీసుకుని వెళతామని తెలిపారు. నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు రెగ్యులేషన్ ఇస్తామని, కానీ 2025 మెగా డీఎస్సీ కి సాధ్యం / సాధ్యాలపై ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు పి.అప్పల నరస, కె.సురేందర్, ఎస్.మాణిక్యం, అర్. జగన్ మోహన్‌రావు,కూడ రాధకృష్ణ, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ నుండి లంకెలపాలెం వరకు
# మెట్రో సిటీని పొడిగించాలి

### - గండిబాబ్జికి పత్రం అందజేసిన అగనంపూడి టిడిపి నాయకులు

అగనంపూడి ప్రభాతవార్త



విశాఖ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, ఏపీ ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జిని 85 వార్డు టిడిపి సీనియర్ నాయకులు బలి రెడ్డి సత్యనారాయణ, ఎదురు గౌరీ నాయుడు, బండారు చందు రమేష్ స్టార్డం పాఠశాల డైరెక్టర్ శంబంగీ రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం స్థానిక సమస్యలైన సిటీ నుండి ఫార్మాసిటీ కంపెనీలకు రోజుకి 25వేల మంది ఉద్యోగులు 2 వందల ట్రావెల్స్ మీద వస్తున్నారు, టాటా హోమి బాబా క్యాన్సర్ ఆసుపత్రికి వివిధ రాష్ట్రాల నుండి పేషెంట్లు సిటీకి వస్తున్నారు కావున వారందరూ సౌలభ్యం కొరకు మెట్రో సిటీని కూర్మన్నపాలెం వరకే ప్రతిపాదన చేశారని కావున లంకెలపాలెం వరకు పొడిగించాలని, ఫార్మా కంపెనీ నిర్వాసితులు గాజువాక నియోజకవర్గం లో పునరావాసం ఇచ్చారు కంపెనీలు పెందుర్తి నియోజకవర్గంలో ఫార్మా నివాసులు గాజువాక నియోజకవర్గం లో ఉండుట వల్ల వీరి సమస్యలు ఫార్మా కంపెనీల్లో టాటా హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్రిలో ఉపాధి కల్పన విషయములో ఎవరు సరైన బాధ్యత తీసుకోవడం లేదని కావున తమరు గాజువాక, పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేలతో కలెక్టర్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి ఫార్మ కంపెనీలు,హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్ర యాజమాన్యాన్ని కూర్చోబెట్టి ఫార్మా కంపెనీల నిర్వాసితుల కు ఉపాధి కల్పనకు మరియు కాలనీ డెవలప్మెంట్ కి తమ చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి పత్రం అందజేయడం జరిగినది.

## అరకులోయలో వైభవోపేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

అరకులోయ, మే 8, ప్రభాతవార్త



అరకులోయ లో గురువారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో, వైభవోపేతం గా జరిగింది. శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల భాగంగా నిర్వహించిన స్వామివారి కల్యాణం లో అధిక సంఖ్యలో భక్త దంపతులు పాల్గొని, ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ బృందం మంత్రార్చన ల మధ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ



మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 7వ తేదీన పుట్ట మన్ను సేకరణ తో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమైన సంగతి విదితమే. కాగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆలయ, ఉత్సవ కమిటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృత చర్యలు చేపట్టారు.

## బూరుగువాడ రహదారి
# పనులను పునఃప్రారంభించాలి - సిపిఎం

వి.ఆర్.పురం,మే 8, ప్రభాతవార్త



మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బూరుగువాడ గ్రామానికి వెళ్ళే రహదారి పనులను వెంటనే పునఃప్రారంభించాలని, శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం కు చెందిన స్దానిక ప్రజా ప్రతినిధులు, ఆ పార్టీ నాయకుల బృందం బూరుగువాడ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడారు. గిరిజనులకు ఎంతో ఉపయోగపడే సంభందిత రహదారి గుత్తేదారు నిర్లక్ష్యానికి, గడిచిన మూడేళ్ళుగా అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. పెద్దమట్టపల్లి జంక్షన్ వద్ద ఆర్.అండ్.బి రోడ్డు నుండి బూరుగువాడ వరకు గత ప్రభుత్వ హయాంలో తారు రోడ్డు మంజూరైందన్నారు. అట్టి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిన గుత్తేదారు రహదారికి వెట్ మిక్స్ వేసి,అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అంతటితో వదిలేశాడని ఆరోపించారు. ఇలా మూడేళ్ళుగా సంభందిత రహదారి అసంపూర్తిగా ఉండటంతో, ఆ మార్గంలోని గ్రామాల గిరిజనులు అత్యవసర వేళల్లో ఎటు వెళ్ళాలన్న, రహదారి పై వాహనాలు తిరిగే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు పనులను వెంటనే పునఃప్రారంభించాలని, లేని పక్షంలో గిరిజనులను ఏకం చేసి,ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెట్టి లక్ష్మీ, ఎంపిటిసి పూనెం. ప్రదీప్ కుమార్, సిపిఎం మండల నాయకులు పొడియం శ్రీరామ్మూర్తి, కమ్మచిచ్చు. సత్యనారాయణ, సంభందిత గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## లోకోస్ యాప్ వివరాలతో మహిళా సంఘాలు ప్రగతి

### - ఏ. పి. డి. దేగలయ్య

రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త



భవిష్యత్తులో మహిళా సంఘాలకు ఏవిధమైన ప్రభుత్వ సహాకారం అందించాలన్నా లోకోస్ యాప్ లో వివరాలు కీలకమని వెలుగు ఏ. పి. డి. దేగలయ్య వి. ఓ. ఏ లకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన లోకోస్ యాప్ పై వి. ఓ. ఏ లకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఏ.పియం రామాంజనేయులు మాట్లాడుతూ లోకోస్ యాప్ లో ప్రతీ సభ్యురాలు వివరాలు, పొదుపు, రుణాలు వివరాలన్నీ అప్ లోడ్ చేయాలన్నారు. ఈ వివరాలు సమగ్రంగా తప్పులు లేకుండా నమోదు జరగాలని ఏ. పి. యం అన్నారు. శుక్ర, శనివారాలు కూడా శిక్షణ కొనసాగుతుందన్నారు. రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సామ్రాట్ మాట్లాడుతూ బ్యాంకు రుణాలకు వచ్చే సందర్బంలో రుణాలు ఎవరికి ఇవ్వాలో నిర్ధారణ చేసుకొని తీర్మానం తీసుకొని రావాలని వి. ఓ ఏ లకు సూచించారు. పి. యం. జె. జె. వై బీమా పథకంలో ఇంకా చేరని వారు నమోదు చేయించా లన్నారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసినప్పుడే అప్పు వాయిదాల వివరాలు ఉంటాయని, వెంటనే వి. ఓ సమావేశంలో సభ్యులకు వివరించాలన్నారు. . ఈకార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, ఏ. పి. డి దేగలయ్య, ఏ. పి. యం. రామాంజనేయులు, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సామ్రాట్, సి. సి.లు సుధాకర్, లక్ష్మీ నారాయణ, లింగమ్మ, రామకృష్ణ, సత్యనారాయణ, చిలకమ్మ, సిబ్బంది రాజశేఖర్ వి. ఓ. ఏ లు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# తలసేమియా బాధితురాలికి రక్తదానం చేసిన బంగారయ్య మాస్టారు

నెల్లిమర్ల,మే 8, ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య గరివిడి మండలం రేగటి అగ్రహారం గ్రామానికి చెందిన తలసేమియా వ్యాధి గ్రస్తురాలు, చిన్నారి తనుశ్రీ (8)కి రక్తదానం చేసి పెద్దమనసు చాటుకున్నారు. తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బంగారయ్య మాస్టారు సామాజిక సేవా కార్యక్రమంగా బావించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ కెఆర్డి ప్రసాద్, కార్యదర్శి కె.సత్యం, డిప్యూటీ డిఎంహెచ్ ఓ రాణి చేతుల మీదుగా బంగారయ్య మాస్టారు సత్కారాని, ప్రశంసా పత్రాన్ని అందుతున్నారు. ఈ సందర్భంగా బంగారయ్య మాస్టర్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణ దానం చేయవచ్చని అన్నారు. ప్రమాద సమయాల్లో కతగాత్రుల ప్రాణాలను రక్షించేందుకు రక్తం ఉపయోగపడుతుందని అన్నారు. యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని బంగారయ్య పిలుపునిచ్చారు.

# వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రకృతి సేద్యం

పాచిపెంట,మే 8, ప్రభాతవార్త



రైతు సాధికారిక సంస్థ ప్రకృతి సేద్య ఉద్యోగులు, వ్యవసాయ శాఖ సమన్వయంతో ముం దుకి సాగినప్పుడే ప్రకృతి వ్యవసాయం విజయవంతంగా నడుస్తుందని ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. అలాగే పాంచాలి సర్పంచ్ యుగంధర్ పిఎండిఎస్ నవధాన్య కిట్ల తయారీని పరిశీలించారు.వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు నవధాన్య కిట్ల తయారీని వివరిస్తూ వ్యవసాయ శాఖ ద్వారా మూడు రకాల 10 కిలోల విత్తనాలను ప్రకృతి సేద్య బృందం ద్వారా పదకొండు రకాల రెండు కిలోల విత్తనాలను కిట్లుగా తయారుచేసి ఒక ఎకరానికి 12 కిలోల నవధాన్య విత్తనాలను చల్లుకునే విధంగా రైతులకు అందించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ద్వారా ఇచ్చే కిట్లలో నాలుగు కిలోల జీలుగ నాలుగు కిలోల కట్టే జనుము రెండు కిలోల పిల్లి పెసర రాయితీపై అందిస్తున్నామని ఎన్ని ఎక్కువ రకాల విత్తనాలను చల్లితే అంత ఎక్కువగా భూసారం పెరుగుతుందని భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని అన్నారు. కాబట్టి రెండు కిలోల 11 రకాల విత్తనాలను కలిపి మొత్తం 14 రకాల 12 కిలోల విత్తనాలను ఒక ఎకరానికి రైతుకు అందజేయడం జరుగు తుందని తెలిపారు. పాంచాలి సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూ పిఎండిఎస్ నవధాన్యను అన్ని గ్రామాలకు విస్తరింప చేయాలని దీని యొక్క ఉపయోగాలను తెలుసుకోవాల్సిన అవసరం రైతులకు ఎంతైనా ఉందని ప్రకృతి సేద్య విస్తరణకు మా వంతు కృషి తప్పకుండా చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ఎం టీ యశోదమ్మ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# పహల్గామ్ మృతులకు కళాకారుల నివాళులు

నెల్లిమర్ల మే 8, ప్రభాతవార్త



జమ్ము కాశ్మీర్లోని వహల్గామ్ సంఘటనలో ముష్కరుల చేతిలో హతులైన వారి ఆత్మ శాంతించాలని కోరుతూ పలువురు కళాకారులు, నగర పంచాయితీ పరిధిలోని జర జాపుపేట గ్రామస్తులు నివాళులు అర్పించారు. జర జాపుపేటలోని గ్రామ దేవత రాజ బంగారమ్మ అమ్మవారి వారాల మహోత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమంలో మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన చందు ఏ టు జెడ్ ఈవెంట్ మేనేజర్ మల్లపరెడ్డి చంద్రశేఖర్ కళాకారులు రామలక్ష్మి, వెంకటేష్ పలువురు కళాకారులు భారత జెండాను ప్రదర్శించి, మృతులను స్మరించుకున్నారు.పహల్గాం మృతుల ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులు అర్పించారు. భారత సైనికులు, ముష్కర మూకల కు సరైన చెబుతారని ఆశాబావం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, పండుగ పెద్దలు, రాజ బంగారమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లో పేదలకు అన్యాయం

## బీజేపీ మండల కమిటి అధ్యక్షుడు ప్రసాద్ ఆరోపణ

నెల్లిమర్ల, మే 8, ప్రభాతవార్త



నెల్లిమర్ల అన్నా క్యాంటీన్లో పేదలకు అన్యాయం జరుగుతున్నదని బిజెపి మండల కమిటి అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ ఆరోపించారు. నెల్లిమర్లలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఉదయం టిఫిన్. మద్యాహ్నాం భోజనం అమ్మకా లకు సంబందించి టోకెన్ పంపిణీల్లో అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. ఉదయం టిఫిన్కు సుమారు 300 మంది వరకు అవకాశం ఉన్నా కేవలం 15 నిముషాల్లోనే టోకెన్లు లేవని చెతులెత్తేస్తున్నారని ప్రసాద్ విమర్శించారు. పేదలకు పంపినీ చేయకుండా క్యాంటిన్ నిర్వాహకులు ఆహార పదార్థాలను బయటకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై నెల్లిమర్ల నగర పంచాయితీ కమీషనర్, జిల్లా అదికారులు జోక్యం చేసుకుని సిసి పుటేజిలను పరిశీలన చేసి వాస్తవాలను వెలికి తీయాలని అన్నారు. జనసేన నాయకులు పతివాడ అచ్చింనాయుడు. మజ్జి రాంబాబు మాట్లాడుతూ పేదలకు ఆహార పదార్థాలను అందించడంలో నిర్వాహకులు విఫలమయ్యారని, అదికారులు పర్యవేక్షణ కూడా కరువయిందని అన్నారు. తక్షణమే విచారణచేసి పేదలకు న్యాయం చేయాలని వారు డిమాండే వేశారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు నడిసేన నారాయణమూర్తి సు రాల సూర్యనారాయణ, దోమ కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వేటలో భారీగా గంజాయి పట్టివేత : రూరల్ సీఐ


సాలూరు, మే 8,ప్రభాతవార్త



ఏపీ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఈగల్ టీం సహకారంతో పోలీసులు అక్రమ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు.అందులో భాగంగా సాలూరు మండలం దుగ్ధిసాగరం రోడ్డు జంక్షన్ లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారని పక్క సమాచారం పోలీసులకు అందడంతో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ లో సి.ఐ.రామకృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతు ఒరిస్సా నుండి విజయనగరం వైపు ఓడి 02ఏసి 3129 నెంబర్ గల కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని బుధవారం మధ్యాహ్నం సమాచారం అందిందన్నారు. హుటాహుటిన ఎస్ఐ ఇంకా సిబ్బంది దుగ్ధిసాగరం జంక్షన్ వద్ద అటువైపుగా వస్తున్న వాహన తనిఖీలు నిర్వహించారని తెలిపారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న కారు పోలీసులను తప్పించుకొని వేగంగా వెళ్లిపోవడంతో సిబ్బంది ఆ కారు ను చేజ్ చేయగా వెహికల్ ను వదిలేసి నేరస్తులు తప్పించుకున్నా రన్నారు. అందులో 184 కేజీల 56 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొన్నామని వీటి విలువ సుమారు 6 నుంచి 7 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. అలాగే కొరాపుట్ జిల్లా పొట్టంగి మండలం చెందిన నిరుపమ జనా పేరుతో ఆ కారు రిజిస్ట్రేషన్ చేసి ఉందని దానిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా గంజాయి అక్రమరవాణ చేసిన అలాగే విక్రయించిన 1972 నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.ఐ.రామకృష్ణ తెలిపారు.ఎస్.ఐ.నర్సింహమూర్తి ఇంకా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జరజాపు పేటలో ఘనంగా రాజబంగారమ్మ ప్రతిమల ఊరేగింపు


నెల్లిమర్ల, మే 8, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర్ పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో గతవారం నుంచి జరుగుతున్న గ్రామదేవతల వారాల పండుగ లో భాగంగా గురువారం గ్రామదేవత రాజబంగారమ్మ తల్లి చెక్క ప్రతిమలను ఊరేగింపు చేశారు. గతవారం గ్రామ దేవత దుర్గాలమ్మ ప్రతిమలను ఊరేగింపు చేయగా ఈ గురువారం రాజ బంగారం అమ్మ తల్లి చెక్క ప్రతిమలను ఊరేగింపు చేశారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం గ్రామంలోని ఆరిపాక, పారాది ఇంటి పేర్లు గల విశ్వబ్రాహ్మణ కుటుంబాలు తయారుచేసిన చెక్క ప్రతిమలను అమ్మవార్లు, పండుకు పెద్దలు, గ్రామ పెద్దలు భక్తులు వచ్చి ఆ చెక్క ప్రతిమలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఊరేగింపుకు ముందు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండగ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యమే ప్రధానం...

చీపురుపల్లి మే 8, ప్రభాతవార్త



ప్రతి ఒక్క విద్యార్థి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని డాక్టర్ మిరియాల కృష్ణారావు అన్నారు. గురువారం నాడు స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాలలో పిల్లల మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం పురస్కరించుకొని పిల్లల మానసిక ఆరోగ్యము ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డా!మిరియాల కృష్ణారావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పిల్లల మానసిక ఆరోగ్య యొక్క ప్రాముఖ్యత గురించి ముందస్తు జోక్యం మరియు చికిత్సల గురించి తెలియజేయడం జరిగింది. పిల్లల భావోద్వేగా శ్రేయస్సు, మద్దతు ఇవ్వడానికి కుటుంబాలు, కళాశాలలు, సంఘాలు ప్రోత్సహించాలని ప్రతి బిడ్డ శ్రేయస్సు ప్రాధాన్యత ఇచ్చే ప్రపంచాన్ని నిర్మిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏడి ఎన్ఎస్ వి.ప్రసాద్ ఎన్ఎస్ఎస్సు పిఓ సుబ్రహ్మణ్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్లపై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

## మండల టిడిపి ప్రధాన కార్యదర్శి యుగంధర్, ఏఎంసీ చైర్మన్ ముఖి

పాచిపెంట, మే 8, ప్రభాతవార్త



ప్రజలను తప్పుతో పట్టిస్తూ తమ ఉనికి కాపాడుకునేం దుకే వైయస్సార్ పార్టీ కొంతమంది నాయకులు కుట్టు మిషన్లపై అవినీతి జరిగింది అన్న ఆరోపణలు ఏమాత్రం వాస్తవం కాదని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జి.యుగంధర్, ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తీవ్రంగా వారి ఆరోపణ తప్పు పట్టారు. గురువారం మండలంలో మిర్తి వలస గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా కుట్టు మిషన్లు శిక్షణ, కార్యక్రమంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అవినీతి జరిగింది లేనిపోని మాటలు ఆటం సమంజసం కాదని రాష్ట్రంలో కుట్టుమిషన్ లు పథకంపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేస్తుందని కుట్టు మిషన్ లుపంపిణీ చేయకుండా అవినీతి జరిగింది నీ పబ్లిసిటీ చేసుకోవడానికి తప్ప వాస్తవం లేదని వారు తీవ్రంగా ఖండించారు. అవినీతి జరిగిందని వైయస్సార్ పార్టీ నాయకులు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని ఏఎంసి చైర్ పర్సన్ ముఖి సూర్యనారాయణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి యుగంధర్ టిడిపి సీనియర్ నాయకులు పి నరసింగరావు సవాల్ విసిరారు. విమర్శలు చేసే ముందు కాస్త ఆలోచించి ఆరోపణ చేయాలి తప్ప లేనిపోని ఆరోపణలు చేయటం సమంజసం కాదనీ అన్నారు.

# కష్టాల్లో ఉన్న ప్రతీ టీడీపీ కార్యకర్తను ఆదుకుంటాం:ఎమ్మెల్యే

శృంగవరపుకోట, మే 8, ప్రభాతవార్త



కష్టాల్లో ఉన్న ప్రతీ టీడీపీ కార్యకర్తను ఆదుకుంటా మని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మండలం లోని పోతనాపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సాహూ ప్రకాష్(55) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రకాష్ పార్టీ తరుపున నుంచి భీమా సభ్యత్వం నమోదు చేయించుకోవడంతో ఆయన కుటుంభ సభ్యులకు పార్టీ అదిష్టానం ఆయనకు అండగా నిలిచి నుంచి ఐదు లక్షల రూపాయల నగదును ఎమ్మెల్యే కోళ్ల చేతుల మీదగా గురువారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు కె.ఈశ్వరరావు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలను తీర్చే ప్రభుత్వం ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, మే 8, ప్రభాతవార్త



రామభద్రపురం మేజర్ పంచాయతీ లో నూతనముగ నిర్మించాబడిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవము నకు వచ్చి ఎమ్ ఎల్ ఏ బేబీ నాయన ప్రారంభోత్సవం చేసిరి అనంతరం మాట్లాడుతూ యువతకు ఉద్యోగం అవకాశం కల్పించుటకు కొట్టక్కి గ్రామ ప్రజలు 100 ఎకరాలులో పార్క్ నిర్మించ ఉద్దేశంతో మంజూరు చేసారు అని చెప్పిరి దీని వలన ఎందరకో ఉపాధి పొందబోవుచున్నారు ఈకార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ సర్పంచ్ రవ్వ ఈశ్వర్ రావు టిడిపి నాయకులు చింతల చిన్నమ్మ తల్లి మాస్టర్ మరియు టిడిపి గ్రామపెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

# చామలాపల్లిలో దారుణ హత్య

శృంగవరపుకోట, మే 8, ప్రభాతవార్త



మండలంలోని చామలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గడచిన రెండేళ్లుగా గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ మధ్య గొడవలు జరుగుతున్నాయి.మురళి తన కుటుంబం నాశనం అవ్వడానికి ప్రసాద్ కారణమని అతనిపై పగ పెంచుకున్నాడు. ఇదే క్రమంలో గడిచిన రెండేళ్లుగా తన భార్య తనను వదిలి వెళ్ళిపోవడం తన పిల్లలు తన వద్ద లేకపోవడం భరించలేకపోయాడు. దీనికి కారణమైన ప్రసాదును చంపుతానని పలుమార్లు బహిరంగంగా పేర్కొన్నాడు.ఇదే క్రమంలో గ్రామంలో సప్లయర్స్ సామాన్లు అందించే ప్రసాద్ ఒక పెళ్లికి మురళి ఇంటి పక్కన టెంట్లు వేసే పనిలో పడ్డాడు. ఇదే అదులుగా భావించిన మురళి తన వద్ద ఉన్న కత్తితో పలుమార్లు ప్రసాదును తీవ్రంగా గాయపరిచాడు. కత్తిపోట్లకు ప్రసాద్ సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ నారాయణమూర్తి ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకున్నారు.సంఘటన వివరాలు సేకరించారు.ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణంగా పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.ఎప్పుడు ప్రశాంతంగా ఉండే గ్రామంలో హత్య జరగడంతో ఒక్కసారిగా స్థానికులు భయాందోళనలో పడ్డారు.

# వైభవంగా సాగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

వేపాడ,మే8, ప్రభాతవార్త



వేపాడ మండలం నీలకంఠరాజపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ తుడుపులమ్మ తల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బుధవారం గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభమైన ప్రత్యేక పూజలు, హెూమాలు, గురువారం కూడా రాత్రింబవళ్లు ఎంతో అట్టహాసంగా సాగాయి. అలాగే శుక్రవారం ఉదయం 10గంటల 9నిమిషాలకు యంత్ర, కలశ స్థాపన, పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం ఉంటుందని వేద పండితులు దుర్భ సుబ్రహ్మణ్యం శాస్త్రి (బుజ్జి)తెలిపారు. మహిళ కోలాటం అనంతరం భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, పరిసర గ్రామాల ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేధం

సాలూరు, మే8, ప్రభాతవార్త

పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయాలు అలాగే వాడకం విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్లాస్టిక్ నిషేధం అమలు కేవలం అధికారుల ఆదేశాలు కాగితాలకే పరిమితం కాలడంతో పట్టించుకునే వారులేక వ్యర్థాలతో మున్సిపాల్టీ కంపుకొడుతుండేది. ఇప్పుడు అలా జరగకూడదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి హెచ్చ రించారు. ఎందుకంటే శ్రీ శ్యామలంబ అమ్మవారి పండగ నేపథ్యంలో పట్టణం పరిశుభ్రంగా ఉండాలని దానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగా గురువారం రోడ్డు పక్కన ఉన్న షాపులు అలాగే హెూటల్స్ ఇంకా చిల్లర దుకాణాలు వద్ద డస్ట్ బిన్ తప్పనిసరిగా వాడాలని దుకాణ యజమానులకు శానిటరీ సెక్రెటరీలు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ అలాగే ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న 6వ ముద్దాయి అరెస్ట్

రామభద్రపురం, మే8, ప్రభాతవార్త



ఈదినము గురువారం రామభద్రపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులో ముద్దాయిగా పేరుపడిన దిలీప్ దుస్సరా బారిక (22) సన్ అఫ్ లేట్ గౌడ దుస్సరా బారిక ముద్దాయి గ్రామం పండయ్ గ్రామం కొట్టంగి బ్లాక్, కొరపుట్ జిల్లా ఒడిశా స్టేట్ సదరు ముద్దాయి ని రూరల్ సి ఐ. కే. నారాయణ రావు రామభద్రపురం బైపాస్ రోడ్డు లో అరెస్ట్ చేసి సాలూరు కోర్టు కు రిమాండ్ కు తరలించి నట్టు సి ఐ తెలిపారు క్రైమ్ నెంబర్ 202 2024 కేసు పైన విషయాలు సి ఐ నారాయణ రావు వివరించిరి

# నాటు సారా నిర్మూలనకు కృషి అవసరం : ఎక్సైజ్ సీఐ జనార్ధన్

గజపతినగరం, మే 8, ప్రభాతవార్త



గ్రామాల్లో నాటు సారాయి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్దన్ రావు అన్నారు. గురువారం సర్కిల్ పరిధిలోని మెంటాడ మండలం గుర్ల తమ్మిరాజు పేట గ్రామంలో నవోదయం 2.0లో భాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిగ్రామం నాటు సారాయి రహిత గ్రామాలుగా తయారు కావాలన్నారు. గ్రామ కమిటీలు ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ సమిష్టి నిర్ణయంతో గుర్ల తమ్మి రాజుపేట గ్రామాన్ని నాటుసారాయి రహిత గ్రామంగా సందర్భంగా ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ సి. హె చ్. పైడిరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జగదీశ్,, పంచాయతీ సెక్రటరీ ముత్యాలు పాల్గొన్నారు.

# నేడు కొత్తవలస రానున్న మంత్రి కొండపల్లి

లక్కవరపు కోట, మే 8, ప్రభాతవార్త

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఉదయం కొత్తవలస మండలంలోని బలిఘట్టం గ్రామంలో గల సూక్ష్మ,చిన్న , మధ్య తరహా పరిశ్రమల పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని ఎస్. కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చెయ్యాలని ఆమె కోరారు.

# ఎం.ఎస్.ఎం.ఇ. పార్కులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## రూ.47.35 కోట్లతో 127.58 ఎకరాల్లో నాలుగు పార్కులకు శ్రీకారం

విజయనగరం, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేస్తూ చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు నాంది పలికింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ. పార్కు(వాడ) ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా తొలివిడతలో జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే 1వ తేదీన నెల్లూరు జిల్లా నుంచి ఆన్ లైన్ ద్వారా నాంది పలికారు. ఈ పార్కులను ఆ యా నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసే ప్రాంతంలో ప్రారంభించే కార్యక్రమానికి ఆ యా నియోజకవర్గ శాసనసభ్యులతో కలసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శ్రీకారం చుట్టనున్నారు. జిల్లాలో తొలివిడతగా ఎస్.కోట, నెల్లిమర్ల, గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గాల్లో 127.58 ఎకరాల్లో రూ.47.35 కోట్ల వ్యయంతో పారిశ్రామిక వాడలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(ఏపిఐఐసి) ఆధ్వర్యంలో ఈ ఎం.ఎస్.ఎం.ఇ. పార్కులు కానున్నట్టు ఆ సంస్థ జోనల్ మేనేజర్ ఎం.మురళీ మోహన్ వెల్లడించారు. మే 9వ తేదీ ఉదయం 9.00 గంటలకు ఎస్.కోట నియోజకవర్గ పరిధి బలిఘట్టంలో 57.09 ఎకరాల్లో రూ.7.00 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక వాడకు మంత్రి శంకుస్థాపన చేస్తారని, తొలిదశలో ఇక్కడ 20 ఎకరాల్లో పార్కు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. 9వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలో నెల్లిమర్ల ఎఫ్.ఎఫ్.సి.లో 15.55 ఎకరాల్లో రూ.15.55 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక వాడకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. 10వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటలకు గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొండకిందాంలో 57.49 ఎకరాల్లో రూ.17.89 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న పారిశ్రామిక వాడకు, ఉదయం 11 గంటలకు బొబ్బిలి నియోజకవర్గ పరిధి కొట్టక్కిలో 10 ఎకరాల్లో రూ. 7 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న పార్కుకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారని ఏపిఐఐసి జోనల్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ యా నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా అధికారులు పాల్గొంటారని వెల్లడించారు.

# ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పాల్సిందే

## రైతాంగంపై వైకాపాది కపటప్రేమ : కిమిడి నాగార్జున

విజయనగరం, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి



పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడులకు ప్రతిచర్యలు ఉంటాయని ప్రకటించిన ప్రధాని నరేంద్రమోదీ.. దానిని ఆచరణలో చేసి చూపించారని.. యావత్ దేశం ఈ నిర్ణయాన్ని హర్షిస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఉగ్రవాదులకు మర్చిపోలేని గుణపాఠం చెప్పారని ప్రశంసించారు. గురువారం తెదేపా జిల్లా కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం ఏ మతానికో, దేశానికో వ్యతిరేకం కాదన్నారు. పాకిస్థాన్ మిలట్రీనీ వ్యతిరేకించడం లేదని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది ఒక భూతమని.. దీని వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### రైతులు ఇప్పుడు గుర్తొచ్చారా?

జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి నియోజకవర్గంలో పంటలను పరిశీలించడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోందని నాగార్జున అన్నారు. పది నెలలకు ముందు వారు చేయని పనులను కూడా ఇప్పుడు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. రబీ సీజన్కు సంబంధించి ఇంకా ధాన్యం కొనుగోలు జరగడం లేదంటున్నారని.. గత నాలుగైదు సంవత్సరాల్లో రబీలో ఎక్కడైనా ప్రొక్యూర్మెంట్ జరిగిందా? అని ప్రశ్నించారు. 'పోనీ.. ఖరీఫ్లో ఎప్పుడైనా సమయానికి కొనుగోలు చేశారా? మాజీ మంత్రి బొత్స సత్య నారాయణ పలు సందర్భాల్లో ధాన్యమిచ్చిన రైతులకు 14 రోజుల్లో డబ్బులిస్తామని చెప్పేవారని, అయితే నెలలు, సంక్రాంతి వెళ్లినా చెల్లింపులు జరిగేవి కాదని గుర్తు చేశారు. తాము 48 గంటల్లో చెల్లింపులు చేశామని చెప్పారు. వైకాపా ప్రభుత్వం వదిలి వెళ్లిన ధాన్యం బకాయిలు తాము చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐవి పి.రాజు, కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, బొద్దుల నర్సింగరావు, గంటా పోలి నాయుడు కూడా ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

# ట్రై సైకిల్ అందచేసిన అదితి

విజయనగరం, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరంలోని 49 వ డివిజన్ గాజులరేగకు చెందిన దివ్యాంగురాలు వారది మంగమ్మ కాలు సచ్చుబడి నడవలేని పరిస్థితిలో ఉండడాన్ని ఆ డివిజన్కు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్కి ట్విట్టర్ ద్వారా తెలియచేశారు. ఈ అంశాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యవేక్షించిన మీదట నారా లోకేష్ గురువారం ట్రై సైకిల్ ను పంపించారు. సదరు ట్రై సైకిల్ ను విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు వారది మంగమ్మ కి ఆమె కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.

# ట్రాన్స్ఫార్మర్ దొంగల అరెస్ట్

లక్కవరపుకోట,మే 8, ప్రభాతవార్త



ఎస్ కోట నియోజక వర్గం లోని వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా వరుసగా ట్రాన్స్ఫార్మర్లు మోటార్లు దొంగిలిస్తున్నా ఆరుగురు ముఠాను పోలీసులు పట్టుకున్నారు వారిని ఎల్ కోట పోలీస్ స్టేషన్లో రురల్ సి ఐ ఎల్ అప్పలనాయుడు మూడు మండలాల ఎస్ ఐ ల సమక్షములో విలేకర్ల ముందు గురువారం ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ పాటూరు సమీపంలో వీరు ఇంతవరకు దోగిలించిన సొత్తును ఒక ఆటోలో వేసుకుని విశాఖపట్నం తరలించే ప్రయత్నం చేస్తుండగా ముందస్తు సమాచారం మేరకు ఎల్ కోట ఎస్ ఐ నవీన పడాల్ వేపాడ ఎస్ ఐ సుదర్శన్ లు మాటు వేసి పట్టుకున్నారని వీటి విలువ 5 లక్షలు ఉంటుంది అన్నారు వీరు వివిధ ప్రాంతాలలో మొత్తం 15 ట్రాన్స్ఫార్మర్స్ దొంగిలించి వాటిలోని కాపర్ ని తొలగించి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారని సి ఐ తెలిపారు పట్టు బడిన వారిలో 5 గురు వ్యక్తులు వేపాడ మండలం పాటూరు కాగా ఒకరు బొద్దాం గ్రామాలకి చెందిన వారు వీరిలో 26 ఎల్లలోపు యువకులే కావడం విశేషం వీరి పై కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరుస్తాము అని సిఐ తెలిపారు ఈ సందర్భంగా చాకచల్యంగా ముద్దాయిలను పట్టుకున్న ఎస్ఐలను పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు దొంగతనాలు ఇతర అసాంగిక కార్యకలాపాలకు పాల్పడి యువత ప్రక్కదారి పడితే ఎదో రోజు పోలీసులకు పట్టుబడితే ఇంక వారి భవిష్యత్తు ఇబ్బందుల్లో పడుతుందని కనుక తప్పుడు మార్గాల్లో డబ్బులు సంపాదించాలి అనే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు,

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు : జిల్లా ఉపవైద్యాధికారి డా. కె.వి.ఎస్ పద్మావతి

కురుపాం,మే 8, ప్రభాతవార్త



కురుపాం మండలంలో గల మొండెంఖల్, నీలకంటా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రలను జిల్లా ఉపవైద్యాధి కారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి గురువారం తనికి చేసారు. హాస్పిటల్లో డెలివరీలో ఎన్ని అవుతున్నాయి, ఎన్సి డి, సిడి సర్వేలు ఎలా జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లతో నేరుగా మాట్లాడి వాళ్లకి అందుతున్న సేవలు గురించి ఆడిగి తెలుసుకున్న ఆమె సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలంబారిడి గ్రామంలో నిర్వహిస్తున్న స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ గ్రామాల్లో పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.స్ప్రేయింగ్ జరగబోయే గ్రామాలను సబ్ యూనిట్ అధికారులు ముందస్తుగా తెలియజేసి కచ్చితంగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును గమనించారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రజ్ఞ, అమరసింహారెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి



*కోటబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త:* మండలంలో గల అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మండల డిప్యూటీ ఎంపీడీవో జే.అనంద రావు అన్నారు. ఆయన గురువారం ఉపాధిహామీ, వ్యవసాయ, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, పశుసంవర్ధకశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేసి పంపించాలన్నారు. ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్‌తో పాటు అన్ని శాఖల అధికారులు ఉన్నారు.

## భారత సాయుధ దళాలకు మద్దతుగా ర్యాలీ

కోటబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త

పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను భారత సైన్యం మెరుపు దాడులు చేసినందుకు గాను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు మేరకు భారత సాయుధ దళాలకు అభినందనలు తెలియజేస్తూ మద్దతుగా గురువారం మండల టిడిపి శ్రేణులు కోటబొమ్మాళి ఎన్టీఆర్ పార్క్ దగ్గర నుంచి రైతు బజారు వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. మాజీ సైనికులు, మండల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని భారత సైనికులకు మద్దతు తెలిపారు.

## ఎస్సీవర్గీకరణలో ఒడియా మైనార్టీ కులాలకు అన్యాయం



*కవిటి, మే 8 ప్రభాతవార్త:* ఎస్సీ వర్గీకరణ వలన ఎస్సీ గ్రూపు1లో గల రెల్లి, పైడి, దండాసి, హడ్డి, పనో మొదలుగా 12 ఒడియా మైనార్టీ ఉపకులాలకు 1% రిజర్వేషన్ కేటాయించి జరిగిన అన్యాయం విషయంలో ఉత్తరాంధ్ర ఒడియా మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీకు విద్యార్థులు, నిరుద్యోగులు వారికి జరిగిన అన్యాయంపై వినతిపత్రం అందజేశారు. విద్యా పరంగా, డిఎస్సి మరియు వివిధ స్థానిక ఉద్యోగం నియామకంలో రాష్ట్ర యూనిట్ రిజర్వేషన్ కాకుండా సుప్రీంకోర్టు మరియు ఓఎంసి కమిషన్ రిపోర్ట్ ప్రకారం జిల్లా యూనిట్‌గా రిజర్వేషన్ పరిగణంలోకి తీసుకుని న్యాయం చేయాలని, శ్రీకాకుళం జిల్లాలో ఎస్సీ గ్రూపు1లో ఉన్న 12 ఉపకులాల్లో సుమారుగా 45,000 మంది ఒడియా మైనార్టీలు ఉన్నారు. వీరి మాతృభాష ఒడియా కావున వీళ్లందరూ ఒడియా మాధ్యమంలో చదువుతున్నారు. 2025 డీఎస్సీలో పాత రోస్టర్ విధానం పాటించి కొత్త రోస్టర్ విధానం పాటించకపోవడం వలన ఎస్సీ గ్రూప్1 లో ఉన్న డీఎస్సీ అభ్యర్థులకు ఒక్క పోస్ట్ కూడా కేటాయించబడలేదు. అందువలన గ్రూపు1 ఒడియా మైనార్టీ ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఆ గోడుని వినిపించడానికి ఒడియా మైనార్టీ ఎస్.సీ కుల అధ్యక్షుడు ఎన్.రవికుమార్, ప్రధాన కార్యదర్శి మురళీ నాయక్, లావణ్య పాట్టిక, నిరుద్యోగులు విద్యార్థులు, కె.శ్యామ్‌సుందర్, దుర్యోధన నాయిక, గోవింద్ నాయక్ తదితరులు మరియు తల్లిదండ్రులు ఆవేదనతో ఒడియా లింగ్విస్టిక్ మైనార్టి సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీకి న్యాయం చేయాలని గురువారం కవిటి మండలం రాజపురం గ్రామంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఒడియా మైనార్టీ ఎస్.సీ కులాలకు జరిగిన తీవ్రమైన అన్యాయాన్ని గ్రహించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని మరియు అవసరం మేరకు న్యాయపరమైన పోరాటం చేసి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడియా మైనార్టీ ఎస్.సీ కుల అధ్యక్షుడు ఎన్.రవికుమార్, ప్రధాన కార్యదర్శి మురళీ నాయక్, లావణ్య పాట్టిక, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలలో 41 మంది ఎంపిక



*కవిటి, మే 8, ప్రభాతవార్త:* ఎస్‌విజె ఆవరణలో గురువారం ఉదయం నిర్వహించబడిన జాబ్ మేళాలో పేరు పొందిన కంపెనీలు జోస్ట్ మరియు హానర్ ల్యాబ్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. నిరుద్యోగ యువతి మరియు యువత 62 మంది పాల్గొన్నారు. వీరికి ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ 62 మందిలో 41 మంది ఎంపిక అయినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంనకు ఎస్‌విజె మేనేజ్‌మెంట్ బివివి ప్రసాదరావు పాల్గొన్నారు.

## కోర్టు జోక్యంతో కొలిక్కి వచ్చిన బిల్లుమడ భూ సమస్య



*సీతంపేట, మే 8 ప్రభాతవార్త:* కోర్టు జోక్యంతో బిల్లుమడ భూ సమస్య కొలిక్కి వచ్చింది. సీతంపేట మండలం పులిపుట్టి పంచాయతీ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 1-2, 2-1, 2-3లో 107 ఎకరాల జిరాయితీ భూమి వెంకటపతిరాజుకు చెందింది. ఈ భూమిలో కొంతకాలం బిల్లుమడ గ్రామానికి చెందిన వారికి సాగు చేయాలని భూమి హక్కు కలిగిన భూపతిరాజు అప్పగించారు. దీనికి కృతజ్ఞతగా బెల్లమడ గ్రామానికి చెందిన 39 గిరిజన కుటుంబాలకు ఒక్కొక్కరికి ఎకరా 33 సెంట్లు భూమిని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి నవ్య, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్, తహశీల్దార్ నరసింహామూర్తి సమక్షంలో భూమిని అప్పగిస్తూ వీరికి పూర్తి హక్కులు కల్పించే విధంగా రిజిస్ట్రేషన్ చేసి ఆ పత్రాలను 2022 సంవత్సరంలో అందజేశారు. దీంతో మిగతా 12 గ్రామాలకు చెందిన గిరిజనులు మిగిలి ఉన్న 57 ఎకరాలలో తమకు హక్కు ఉందని ఆ భూమిని ఆక్రమించారు. దీంతో భూమి హక్కు కలిగిన భూపతిరాజు హైకోర్టును ఆశ్రయించి ఈ భూమికి పూర్తి హక్కు తమకు కలిగి ఉందని భూమి స్వాధీనం చేసుకున్న భూమిని తమకు అప్పగించాలని హైకోర్టుని ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులకు నోటీసులు అందిస్తూ జిరాయితీ భూమి హక్కుదారులకు కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం వెంకటపతిరాజుకు చెందిన జిరాయితీ భూమి అప్పగించేందుకు రెవెన్యూ పోలీస్ బందోబస్తు సమక్షంలో భూమి సరిహద్దులను వేస్తూ భూమిని అప్పగించడానికి చర్యలు తీసుకున్నారు. దీంతో గత మూడు సంవత్సరాలుగా నెలకొన్న వివాదం కోర్టు ఆదేశాలతో కొలిక్కి వచ్చింది. అయితే ఎటువంటి సంఘటన జరగకుండా పాలకొండ డిఎస్పి రాంబాబు సమక్షంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలరాజు, ఆర్ఐ విజయ గణేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఎస్సై మస్తాన్, అమ్మన్నారావు, తదితరులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దండుగోపాలపురంలో సాంప్రదాయ ఆటలపై వినూత్న కార్యక్రమం



*సంతబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త:* మండలంలోని దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో సాంప్రదాయ ఆటలపై గురువారం వినూత్న కార్యక్రమం జరిగింది. వేసవి సెలవుల్లో భాగంగా అంతరించిపోతున్న సాంప్రదాయ ఆటలను విద్యార్థులకు పరిచయం చేస్తూ వారితో ఆడించారు. సాంప్రదాయ ఆటలను ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహిస్తామని హెచ్ఎం చైతన్య తెలిపారు. ఇందులో భాగంగా ప్రాణాయామం, యోగాతో ప్రారంభించి తరువాత కర్రబిళ్ళ, గోళీలాట, జోరీబాలు, 5పెంకులాట, బచ్చాలాట, బొంగరాలాట, అష్టాచమ్మా, పులిమేక, దాడి ఆట, తొక్కుడు బిళ్ల ఆట, గుంటలు, అంచులు, గుడుగుడు గుంచము, అవతలి దరికి చేరటం, ఒప్పుల కుప్ప, పిచ్చుక గూళ్ళు మొదలగు 20 రకాల సాంప్రదాయ, జానపద ఆటలను పిల్లలకు నేర్పిస్తూ వాళ్లలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్న కార్యక్రమాన్ని పాఠశాల ప్రారంభమయ్యేంత వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులైన తిరుపతిరావు, భాస్కరరావు, ఆదికేశవరెడ్డి, నాగేశ్వర రావు మిగతా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా పాల్గొని వారి వంతు సహకారాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు ప్రస్తుత కాలంలో ఎక్కువగా సెల్ఫోన్, ఆన్లైన్ గేమ్స్ కి పరిమితమై వ్యాయామ మంచి పట్ల ఆశక్తి విహిస్తున్నారు. వీడియో గేమ్, ఆన్లైన్ ఆటలనుండి పిల్లలను దూరం చేయటంకూడా ఇటువంటి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని, దీనికి తల్లిదండ్రులు, పిల్లల నుండి మంచి స్పందన, సహకారం వస్తుందని ప్రతీ రోజు 30 నుండి 40 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని పాఠశాలలు చేపట్టి, పిల్లలను ఆరోగ్యవంతులుగా చేయుటకు ముందుకు వస్తారని కోరుతున్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పాతపట్నం, మే 8, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలోని మెళియాపుట్టి వద్ద కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కలిసి ఎంఎస్ఎంఈ పార్క్ కు శంకుస్థాపన చేశారు. రూ.6.28 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పార్క్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 175 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రణాళికలో ఒక భాగంగా స్థానిక యువతకు నూతన అవకాశాలను కలిగించనుందని వారు తెలిపారు. ఈ పార్కు ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పార్క్ ద్వారా వలస సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.

**గ్రామీణ రహదారి అభివృద్ధికి శంకుస్థాపనలు**

తదనంతరం, అమ్మరం గ్రామంలోని అనంతగిరి బిటి రోడ్డులోని నేలబొంతు రోడ్డు నుండి రింపి వరకు గల ప్రాజెక్టుకు రూ.190 లక్షల బడ్జెట్‌తో పిఎం జన్మన్ పథకం కింద శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, బిజి రోడ్ నుండి సంతలక్ష్మీపురం బిటి రోడ్డుతో గంగన్నపేట వరకు ఉన్న రోడ్డును రూ.265 లక్షల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

**ప్రజాదర్బార్‌లో 500 ఫిర్యాదులకు స్పందన**

ఆ పై నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రజల నుండి వచ్చిన 500 అర్జీలను స్వీకరించారు. వాటిని సమర్థవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, ఆర్డీఓ, టెక్కలి కృష్ణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంను సందర్శించిన జిల్లా అధికారి



*సంతబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త:* సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్ రాజు గురువారం సందర్శించారు. వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంపు గురించి తగు సూచనలు చేశారు. ఆయనతో పాటు గ్రేడ్ వన్ డెప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు పాల్గొన్నారు. స్థానిక లైబ్రేరియన్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మర్ క్యాంపులో 55 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మొరాయించిన వడ్డివాడ రైల్వే గేటు

### -గంటకాలం నిలిచిపోయిన వాహనాలు



*సంతబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త:* శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండల పరిధిలో ఉన్న వడ్డివాడ రైల్వే గేటు గురువారం మొరాయించింది. దీంతో సుమారు గంటకాలం వాహనాలు గేటు దాటేందుకు అవకాశం లేక నిలిచిపోయాయి. ఉదయం 7.30 గంటల సమయంలో గేట్ మాన్ గేటు ఎత్తేందుకు ప్రయత్నం చేసాడు. గేటు లేవలేదు. దీంతో వెంటనే రైల్వే టెక్నికల్ సిబ్బంది వచ్చి సరిచేయడానికి ఎంత ప్రయత్నం చేసినప్పటికి గేటు బాగు కాలేదు. దీంతో వాహన చోదకులు మాన్యువల్‌గా గేటు లేపి ట్రాఫిక్ క్లియరెన్స్ చేయాలని కోరారు. దీంతో చేసేది లేక వాహన చోదకుల సహకారంతో బలవంతంగా గేటు లేపి వాహనాల రాకపోకలకు సహకరించారు. వడ్డివాడ రైల్వే గేట్‌లో తరచూ ఈ గేటు ఇబ్బందులకు గురిచేస్తున్నా పూర్తి స్థాయిలో బాగు చేయడం లేదనే విమర్శలు సర్వత్రా నిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి ఈ గేట్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు జరిపి ఇక ముందు ఇబ్బందులు లేకుండా చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## కార్యకర్తలకు భరోసా కల్పించడమే టిడిపి ధ్యేయం : ఎమ్మెల్యే కూన



*ఆమదలవలస, మే 8 ప్రభాతవార్త:* ప్రతి టిడిపి కార్యకర్తకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో తెలుగుదేశంకు చెందిన టిడిపి కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం మెట్టెక్కివలసకు చెందిన 9, 10, 11 వార్డులలో పలువురు టిడిపి కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ టిడిపిలో సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని వివరించారు. ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించడమే టిడిపి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రజలకు వివరించారు. టిడిపి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు వార్డుల ఇన్‌చార్జ్‌లు ఎన్ని శ్రీదేవి, బమ్మిడి రాజేంద్ర, గురుగుబెల్లి మురళి, రాడ విజయ్ కుమార్, నాగళ్ళ మురళి, బరాటం వైకుంఠరావు, బోనెల అప్పారావు, చౌదాల గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## దోమ కాటు వ్యాధిపై విస్తృతంగా అవగాహన కల్పించండి



*సీతంపేట, మే 8 ప్రభాతవార్త:* గిరిజన గ్రామాలలో దోమ కాటు వ్యాధిపై విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పీవీ సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం సీతంపేట ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో బత్తిలి బాలేరు, దోనుబాయి. మర్రిపాడు. కుసుమి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఆర్ఎస్ ఏఎల్ఓ ఐ.ఎస్.ఎస్ ద్రావణం పిచికారి చేయాలన్నారు. అన్ని పిహెచ్‌సిల పరిధిలో ఏఎల్టి క్లోరోక్విన్ నిర్వహించాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఉపవైద్యాధికారి డాక్టర్ విజయపార్వతి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంపై టెక్కలి జట్టు సునాయాస విజయం



*ఆముదాలవలస, మే 8 ప్రభాతవార్త* ఆముదాలవలస కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్ 2025 టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టుపై టెక్కలి జట్టు సునయాస విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న శ్రీకాకుళం జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తిగా ఆడలేకపోయారు. 12.2 ఓవర్లలో 66 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. రెండవసారి బ్యాటింగ్ ప్రారంభించిన టెక్కలి జట్టు 6.2 ఓవర్లలో 67 పరుగులు చేసి సునాయాస విజయం చేజిక్కించుకున్నారు. సిఎం సిసి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాములు చేతుల మీదుగా అభినందనలు తెలిపారు. అలాగే ఆట ప్రారంభానికి ముందు ఆటగాళ్లతో నిర్వాహకులు ఆపరేషన్ సింధూరకు మద్దతు పలికి జైహింద్ అంటూ నినాదాలు చేశారు. పహల్గామ్ దాడికి ప్రతీకార చర్య ఆపరేషన్ సింధూరం ప్రధాని మోడీ నిర్వహించటం దేశం గర్వించదగ్గ చర్యని క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు అందుకు మద్దతుగా జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జై హింద్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే 'కూన'



*ఆముదాలవలస, మే 8 ప్రభాతవార్త* క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు వేసవి సెలవుల్లో ఇటువంటి పోటీలను నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెరగాలన్నారు. మాజీ ఎమ్మెల్యే పేరుతో ఈ పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. స్వర్గీయ కిల్లి అప్పలనాయుడు జిల్లాకు ఎనలేని సేవలు అందజేశారని గుర్తు చేశారు. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి మహానుభావుని పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడంపై నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. క్రికెట్ పోటీలో గెలుపు ఓటములు సమానంగా భావించాలని సూచించారు. యువత క్రీడలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో అనుభవమైన క్రీడాకారుల ఉన్నారని అటువంటి క్రీడాకారులను గుర్తించేందుకు ఇటువంటి పోటీలు నిర్వహించడం వారి క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి నాయకులు కిల్లి సిద్ధార్థ, కిల్లి లక్ష్మణరావు, క్రికెట్ నిర్వాహకులు కిల్లి చిట్టి(జగన్) కిల్లి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## 12 సారా ప్యాకెట్లుతో వ్యక్తి అరెస్ట్

*ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త:* స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో 12 ఒరిస్సా నాటుసారా ప్యాకెట్లును కలిగియున్న జనక దాస్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు.

## సదరం ధృవీకరణకు 9 మంది గైర్హాజరు

*ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త:*



స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో నిర్వహించిన ఎన్‌టిఆర్ భరోసా దివ్యాంగ పింఛను లబ్ధిదారులు సదరం ధృవపత్రాల పరిశీలనకు 9 మంది గైర్హాజరు అయినట్లు ఎంపీడీఓ రామారావు చెప్పారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్. వెంకటరాజేష్ ధృవ పత్రాలు పరిశీలించారు. కొళిగాం, కీర్తిపురం, అరకభద్ర, కేశుపురం, కేదారిపురం, ధర్మపురంలలో 143 పింఛనుదారులకు గాను 134 మంది హాజరయ్యారు.

# శ్రీకాకుళం వార్త



## ఏపీఐఐసీ ఇండ్రసియల్ పార్క్‌కు శంకుస్థాపన



*మెళియాపుట్టా, మే 8 ప్రభాతవార్త:* మెళియాపుట్టి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో 6.28 కోట్లతో ఏపీఐఐసీ ఎంఎస్‌ఎంఈ పార్కును అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో మెళియాపుట్టి మండల కేంద్రం నుంచి మూలపేట పోర్ట్ వరకు రహదారులను విస్తరిస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు రాష్ట్రవ్యాప్తంగా కల్పిస్తామని తెలిపారు. అలాగే సంత లక్ష్మీపురం రోడ్డుకు ప్రధానమంత్రి జన్మన్ ద్వారా 2.65 కోట్లు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అలాగే నేలబొంతు నుండి అనంతగిరి రింపి వరకు 1.90 కోట్లతో ప్రధానమంత్రి జన్మన్ నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆల్ ఆంధ్ర రోడ్డు నుండి కొత్తపేట గ్రామం వరకు 92 లక్షల ప్రధానమంత్రి జన్మన్ నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్, టెక్కలి సబ్ కలెక్టర్ కృష్ణమూర్తి, ఏపీఐఐసీ అధికారులు, పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని ఏరి పారేయాలి : ఎమ్మెల్సీ నరు



*కంచిలి, మే 8 ప్రభాతవార్త:* ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్తాన్ దేశాన్ని ఏరిపారేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. గురువారం కంచిలి గ్రామంలో నియోజకవర్గస్థాయి వైఎస్సార్ పార్టీ నాయకులు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కంచిలి మెయిన్ రోడ్‌లో రైల్వేస్టేషన్ కూడలి వరకు పాకిస్తాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మానవహారంగా ఏర్పడి భారతదేశానికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధిని పాకిస్తాన్ ఓర్వలేక ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతుందని, పాకిస్తాన్ దేశం దివాల అంచున ఉండి అడుక్కు తింటున్నా యుద్ధానికి సిద్ధమవుతుందని అన్నారు. ప్రపంచ దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశానికి మద్దతు తెల్పడం ఎంతో గొప్ప విషయమని చెప్పారు. భారతదేశం తలుచుకుంటే పాకిస్తాన్ నామరూపాలు లేకుండా ప్రపంచ పటంలో కనిపించదని చెప్పారు. పహల్గామ్‌లో పర్యాటకులను చంపడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఇందుకోసం భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడం ఎంతో గొప్ప విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్ర, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, కవిటీ ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు, జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, కంచిలి మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం కావాలి : ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు




చీపురుపల్లి, మే 8, ప్రభాతవార్త

పహల్గామలో ఉగ్రముఖల చర్యకు ప్రతి చర్య ఆపరేషన్ సింధుర్ సరైనదని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం నిజమైన నివాళులుగా భావిస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని అంత మొందించడమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు తెలిపారు. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందనిఆయన అన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని,తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకుల పై కాదు, భారత్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు. అన్నారు. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని పిలుపునిచ్చారు.

## నందమూరి అభిమానుల అన్నదానం..

చీపురుపల్లి, మే 8,ప్రభాతవార్త



నందమూరి తారకరామారావు అభిమానుల ఆధ్వర్యం లో రా ఎన్టీఆర్ మీల్స్ పంపిణి కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ప్రారంబించిన నందమూరి సేవా సమితి సభ్యులు గురువారం నాడు చీపురుపల్లి నియోజకవర్గములో నందమూరి అభిమానుల మీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఇలాగే ప్రతి రోజు కూడా పేదలకు భోజనం అందించబ డును. ఈ కార్యక్రమంలో నందమూరి సేవ సమితి అధ్యక్ష. కార్యదర్శిలు. మొసలకంటి లక్ష్మణరావు. నాగులాపల్లి నారాయణరావు.. ఎన్టీఆర్ సభ్యులు శ్రీ సారంపటి సాయికుమార్. చందాక చిన్నం నాయుడు. సమాధుల కనకరాజు.. లెంక గోవింద్.. ముదిలి హరిబాబు. బురాడా కూర్మారావు, మీసాల రాజశేఖర్. గురనా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## నాటకోత్సవాలకు రంగం సిద్ధం

### నేటి నుంచి మూడు రోజులు పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు

గరివిడి మే,8 ప్రభాతవార్త



కళలకు,కళాకారులకు నిలయమైన గరివిడి నాటకోత్సవాలకు సిద్ధమైంది. పారిశ్రామిక ప్రాంతంగా విలసిల్లే గరివిడి లో గత రెండు దశాబ్దాల గా కళా ఉత్సవాలు కరువయ్యాయి. ఫేకర్ యాజమాన్యం, ఫేకర్ ఉద్యోగ,కార్మికులు కళా ఉత్సవాలు నిర్వహించే పరిస్థితి ఉండేది.గత మెంతో గనకీర్తి గడించిన గరివిడి నేల తల్లి కళలకు దూరమైంది. కళా ప్రదర్శనలకు కరువయ్యే పరిస్థితి ఏర్పడింది. కళాకారులు తమ లో దాగిఉన్న కళా ప్రదర్శనలను ప్రదర్శించికొనే అవకాశం లేకుండా పోయింది.ఇంతకాలం కళాభిమానులు ,కళా ధారకులు కళాకారుల ప్రతిభను వీక్షించలేని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి లో గొప్ప కార్యక్రామానికి శ్రీకారం చుట్టారు గరివిడి కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు. గరివిడి వేదిక గా మూడు రోజుల కళా ఉత్సవానికి నాంది పలికారు పూర్వ కళాకారులు, కళాభిమానులు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహణకుసిద్ధమయ్యారు. గత వైభవాన్ని సంతరించే విధంగా ఇక్కడ పోటీలు నిర్వహించి గరివిడి గత కీర్తిని ,కళాకారుల ఖ్యాతిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మూడు రోజులు ఉత్సవం కి ఇరురాష్ట్రాల కళాకారులే కాకుండా దేశం నలుమూలల నుండి కళాభిమానులు, సినీ కళాకారులు, ఇతర ఔత్సాహికులు హాజరవడం తో కళామతల్లి ఒక్కసారిగా పులకించి పోతుంది. గరివిడి నేల తల్లి ఒక్కసారిగా పరవశించి పోతుంది. కళా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ముస్తాబైంది. ఎందరో కళాకారులు తమ కళా ప్రతిభను ప్రదర్శించుకొనే సమయం ఆసన్నమైంది.

# ఇంటి అలంకరణలో ఫ్లవర్‌వాజు



ఇంటి అలంకరణలో భాగంగా అక్కడక్కడా ఫ్లవర్‌వాజ్‌లు అవర్చడం మామూలే. కొంతమంది వీటిలో కృత్రిమ పూలకు బదులు అసలైన పూలనే ఉంచుతుంటారు. కానీ, వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అవి తక్కువ సమయంలోనే వాడిపోతాయి. అలా జరగకుండ ఆ ఫ్లవర్‌వాజుల్లో అమర్చిన పూలు రోజంతా తాజాగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజుపూలు కొనడానికి వెళ్లినప్పుడు పూల రెక్కలన్నీ ఒక్కచోట కలిసే కాడ భాగాన్ని పరిశీలించండి. దాన్ని నొక్కినప్పుడు అది మరీ మెత్తగా అనిపిస్తే ఆ పూలు పాతవని అర్థం. అలాకాకుండా కాస్త మెత్తగా, కాస్త గట్టిగా అనిపిస్తే అవి తాజా పూలని అర్థం. అలాంటి వాటిని ఎంచుకుంటే రెండు రోజుల పాటు తాజాగా ఉంటాయి.

అలాగే ఎక్కువ రకాల పువ్వులు తీసుకున్నప్పుడు వేటికవి విడివిడిగా ప్యాక్ చేయించుకోవాలి. అలా చేస్తే ఇంటికి చేరుకున్న తర్వాత వాటిని సులువుగా విడదీసుకోవచ్చు. పువ్వులు కూడా నలిగిపోకుండా ఉంటాయి. ఫ్లవర్ వాజు నీళ్లలో ఉంచే పువ్వులకు కాండం ఎంతవరకు నీటిలో మునుగుతుందో చూసుకుని దాని కింద ఉండే ఆకులు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీళ్లు శుభ్రంగా ఉంటాయి.

అలాగే పువ్వులూ ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

మీరు తీసుకువచ్చిన పువ్వుల కాండాలు కూడా సరిచూసుకోవాలి. అవి విరిగి ఉన్నా.. లేక చివర్లు ఎండిపోయినట్టు ఉన్నా..

వాటిని కట్ చేయాలి. కత్తిరించిన తర్వాత వాటిని ఫ్లవర్‌వాజ్‌లో పెట్టేంత వరకూ నీటిలో ఉంచాలి. ఫ్లవర్‌వాజ్‌లు కూడా శుభ్రంగా ఉంటేనే పూలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి. అందుకే సబ్బు, వేడినీళ్లను ఉపయోగించి ఫ్లవర్‌వాజ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

వాడిపోయిన పేరేకల్ని తొలగించాలి. ఫ్లవర్‌వాజ్‌లో ఉండే నీళ్లు ఏ మాత్రం జిగురుగా అనిపించినా వెంటనే మార్చేయాలి.

నేరుగా ఎండ పడే చోట అధిక ఉష్ణోగ్రత ఉండే చోట ఫ్లవర్‌వాజులు ఉంచినా అందులో అమర్చిన పూలు త్వరగా వాడిపోతాయి. కాబట్టి చల్లటి ప్రదేశాల్లోనే ఫ్లవర్‌వాజులు ఏర్పాటు చేయాలి. ▯

# ధైర్యసాహసాల సివంగులు

ఇండో-పాకిస్థాన్ యుద్ధాలు (1947, 1965), బంగ్లాదేశ్ విమోచన, కార్గిల్, 2016 సర్జికల్ స్ట్రైక్, బాలాకోట్ వైమానికదాడి.. ఇలా ఇప్పటివరకూ మనకూ పాకిస్థాన్‌కూ మధ్య ఎన్నో దాడులు, ఎదురుదాడులు జరిగాయి. ఏ యుద్ధం చూసినా.. మహిళలు ప్రాథమిక, సంస్థాగత పాత్రలకే పరిమితం అయ్యారు. కానీ ఇప్పుడు జరిగిన ఆపరేషన్ సిందూర్‌ని ముందుండి నడిపించారు **కల్నల్ సోఫియా, కమాండర్ వ్యోమిక**. అంతేకాదు, మిలిటరీ ఆపరేషన్‌లో జరిగిన విషయాల్ని మీడియా ముందూ వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిలో భర్తల్ని కోల్పోయిన మహిలల కన్నీటిని తుడుస్తూ మహిళా మేజర్ల ప్రాతినిధ్యంలో ఈ యుద్ధం జరిగింది.


**'ఆపరేషన్ సిందూర్'.. సైనిక చర్య మాత్రమే కాదు. త్రివిధ దళాల్లో మమిళా శక్తిని చాటిచెప్పే చరిత్రాత్మక ఘట్టం కూడా. ఈ అవకాశం ఎవరో ఇచ్చిందో.. అనుకోకుండా వచ్చిందో కాదు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీల ధైర్యసాహసాలకు కట్టిన పట్టం. దేశ రక్షణలో లింగ భేదాన్ని చెరిపేసి.. అత్యవసర వేళల్లో ఆదిపరాశక్తులుగా మారి ఉగ్రవాదుల్ని మట్టుపెట్టారు ఈ అధికారిణులు.**

## న్యాయం కోసమే ఈ యుద్ధం..



'పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది కుటుంబాలకు న్యాయం చేయాలనే ఈ యుద్ధం. పాకిస్థాన్ ఎలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడినా ఉరుకోం. అన్నింటికీ సిద్ధంగా, సమర్థంగానే ఉన్నాం' అని మీడియా ముందు భారతదేశ శక్తిసామర్థ్యాల గురించి ధైర్యంగా చెప్పారు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. ఈమెకు చిన్నప్పట్నుంచీ విమానం అంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే వైమానిక దళంలో చేరాలనుకున్నారు. తన కుటుంబం నుంచి సాయుధ దళాల్లో చేరిన మొదటి వ్యక్తి వ్యోమిక. ఇంజినీరింగ్ చదువుకున్నారు. ఎన్‌సిసి శిక్షణ అనంతరం 2019లో భారత వైమానిక దళంలో హెలికాప్టర్ పైలట్‌గా నియమితులయ్యారు. అత్యంత ప్రతికూల భూభాగాల్లో చేతక్, చీతా వంటి హెలికాప్టర్లు నడిపిన మహిళగా గుర్తింపు పొందారు. 2500 గంటలకు పైగా యుద్ధ విమానాల్ని నడిపిన అనుభవం ఉందీమెకు. అరుణాచల్ ప్రదేశ్ లాంటి కఠినమైన వాతావరణం, ఎత్తైన ప్రదేశాల్లో విమానాలను నావిగేట్ చేస్తూ.. కీలకమైన రెస్క్యూ మిషన్లకు నాయకత్వం వహించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 21,650 అడుగుల ఎత్తు ఉన్న మణిరంగ్ పర్వతంపై 2021 జరిగిన మహిళల యాత్రలో ఈమె పాల్గొన్నారు. ఇవన్నీ ఆమె ధైర్యసాహసాలకు ప్రతీకే. ఈ నేర్పే ఆమెను ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించేలా చేసింది.

## పాక్ పౌరులు మా టార్గెట్ కాదు...



' పాకిస్థాన్, పిఓకెలో.. లష్కరే శిక్షణా కేంద్రం, జైషే ఆయుధగారం, హిజ్బుల్, బంకర్లు, మసూద్ ఇల్లు.. ఇలా 9 ఉగ్రవాద స్థావరాలపై నిఘా పెట్టి దాడి చేశాం. పహల్గాం దాడికి సమాధానం ఇది. పాక్ పౌరులకు ప్రాణహాని తలపెట్టడం మా లక్ష్యం కాదంటూ మిలిటరీ ఆపరేషన్ వీడియోల్ని మీడియాకు చూపించిన కల్నల్ సోఫియా ఖురేషిది గుజరాత్. 1990ల్లో సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కార్ప్స్‌కు చెందిన ఆఫీసర్ ఈమె. బయోకెమిస్ట్రీలో పిజి చేశారు. ఐక్యరాజ్యసమితి పిస్ మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విదులు నిర్వర్తించారు. ఆమెలోని నాయకత్వ లక్షణాలు, కీలక సమయాల్లో ప్రదర్శించే ఓర్పు, నేర్పుల వల్లే సోఫియా ఎంపిక జరిగింది. ఆమె ఓ పిస్ కీపర్ అంటూ అప్పట్లో జనరల్ బిపిన్ రావత్

ఈమెను ప్రశంసించారు. అంతేకాదు, 2016 పుణెలో 'ఎక్స్‌ర్‌సైజ్ 18' పేరిట జరిగిన మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్స్‌ర్‌సైజ్‌లో భారత్ తరపున నాయకత్వ బాధ్యతలు చేపట్టారీమె. దీనిలో 18 దేశాలు పాల్గొంటే భారత బృందానికి మాత్రమే మహిళా నాయకురాలు ఉన్నది. వ్యూహాత్మక ఆలోచనలు, ప్రణాళికా రచనలో ఈమె దిట్ట. ఇవే కల్నల్ సోఫియాకు ఈ అవకాశం తెచ్చిపెట్టాయి. ఎన్నడూ లేనివిధంగా తొలిసారి దేశచరిత్రలో యుద్ధానికి ప్రాతినిధ్యం వహించిన ఈ మేజర్ల ధైర్యసాహసాలు రాబోయే తరానికి స్ఫూర్తిదాయకం.

# కంద దోశ



మినప్పిండి, బియ్యపిండి దోశలు సాధారణం. ఎప్పుడూ అదే అంటే విసుగొస్తుందని రవ్వ దోశ, టొమాటో దోశ. అంటూ చాలా రకాలు చేయడం తెలిసిందే. అంతకంటే ఇంకొంచెం ప్రత్యేకంగా ఉండాలని. కంద దోశ వేసుకొంటారు కొందరు. ఈ దుంపలో దురద గుణాలుంటాయిగా అనుకుంటున్నారు. మరేం ఫరవాలేదు. కొంచెం మందంగా ఉండే ఈ దుంపను చక్కగా పీల్ చేసి ఉప్పునీళ్లలో నానబెట్టాలి. కొంచెం సేపు గనుక అలా ఉంచా మంటే. ఇక ఏ ఇబ్బందీ ఉండదు. ఇంతకీ దీంతో దోశ ఎలా చేయాలంటే.. దుంపను నీళ్లలోంచి తీసి ఇంకోసారి కడిగి, ముక్కలుగా తరగాలి. మూడు గంటలు నానబెట్టిన పెసరపప్పులో నీళ్ల వంపేసి.. మిక్సీ జార్‌లో వేయాలి.



దానికి కంద ముక్కలు అంగుళం సైజు అల్లం ముక్క ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు కొన్ని నీళ్ల జోడించి గ్రైండ్ చేస్తే పిండి సిద్ధమై పోతుంది. ఈ మిశ్రమానికి కాస్త బియ్యప్పిండి జోడిస్తే దోశలు మరింత క్రిస్పీగా వస్తాయి. పల్లీ చట్నీతో హ్యాపీగా తరుగు వేసి..దిబ్బరొట్టె కూడా చేసుకోవచ్చు. ఈ వెరైటీ దోశ మీకూ నచ్చుతుంది. ఒకసారి ప్రయత్నించి చూడండి. ▯

# ఒకటే పరికరం..ఎన్నో పనులు !



సాగి గిన్నెలో కంటే కాడగిన్నెలో చాయ్ పెడితే పట్టుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. ఇప్పుడు అంతకంటే సౌఖ్యమైన సాధనం వచ్చింది. అదే 'మల్టీకుక్ కెటిల్ విత్ స్టీమర్. ఒక పెద్ద కప్పులా కనిపించే ఈ 600 వాట్స్ పరికరంలో ఎన్ని సదుపాయాలు ఉన్నాయంటే. పాలు కావచ్చు. కాఫీ, టీ చేయొచ్చు. గుడ్లు, కూరగాయలు, చేమ దుంపలు లాంటివేమైనా ఉడికించవచ్చు. ఇంకా విశేషమేమంటే. ఇందులో ఇడ్లీలు, మోస్ కూడా చేసేయొచ్చు. వేగంగా ఉడుకుతాయి కనుక సమయం ఆదా అవుతుంది. ▯

# మొటిమలను తగ్గించే కలబంద !



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్

ఎలా తయారు చేసుకోవాలంటే...

మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగ పిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించు కోవచ్చుంటున్నారు నిపుణులు. ▯

# అమ్మాయిలు సన్నబడాలంటే ..

**బరువు పెరుగుతున్నామనుకుని తిండిమానేయడం, అసలు ఆరోగ్యాన్ని పట్టించు కోకుండా కనిపించిందల్లా తినడం రెండూ పొరపాటే. అమ్మాయిలు సాధారణంగా పని ఒత్తిడిలో చేసే పనులే ఇవి. నిజానికి సన్నబడాలంటే సమతులాహారం తీసుకోవాలి.**

సన్నబడాలనుకున్నప్పుడు అసలు కొవ్వుల అవసరమే ఉండదనుకోవడం, అవి లేని పదార్థాలను మాత్రమే తీసుకోవడం పొరబాటు. శరీర వ్యవస్థలు, హార్మోన్ల పనితీరు సరిగ్గా సాగిపోవాలంటే డైటరీ ఫ్యాట్‌ల అవసరం ఎక్కువే. లేదంటే నెలసరి ఇబ్బందులు తప్పకపోవచ్చు. పైగా ఆకలి అదుపు చేసుకోవలేక పోవచ్చు. మేలైన కొవ్వులు అందేలా గుడ్లు, పప్పుధాన్యాలు, అవి సెగింజలు, చేపలు వంటివి తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. మనం తీసుకునే ఆహారం ద్వారా అందే పిండిపదార్థాలు గ్లూకోజ్‌గా మార తాయి. ఇవి చక్కెరల్లా పని చేయడం వల్ల బరువూ పెరుగుతారు. ఆ పరిస్థితి ఎదురు కాకుండా ఉండా లంటే సంక్లిష్ట పిండి పదార్థాలున్న ఆహారాన్ని ఎంచుకోవాలి. బదులుగా సాధారణ బియ్యాన్ని తగ్గిస్తూనే, బ్రౌన్‌రైస్‌ని ఎంచుకోవాలి.



రాగులు, కొర్రలు, జొన్నలు వంటి చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వాటివల్ల తగినంత పీచూ అంది జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆకు కూరలు, కాయగూరలను సమ ప్రాధాన్యంతో ఎప్పుడో ఒకసారి కాకుండా తీసుకునే ప్రతి భోజనంలో భాగం చేసుకోవాలి. కాయగూరల్లో ఉండే విటమిన్లు శరీరానికి మేలు చేయడమే కాదు. పీచునూ అందిస్తాయి. పొట్ట నిండేలా చేసి, ఆకలినీ తగ్గిస్తాయి.

అందుకే కీరదోస, క్యారెట్, టొమాటో, ఉల్లిపాయ, బీట్‌రూట్, క్యాబేజీలతో పాటు ఆకుపచ్చని ఆకుకూరలు పాలకూర, మెంతి కూర, తోటకూర, కరివేపాకు వంటి వాటికి తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలి. ▯

# ఈ కాలంలో దుమ్ము బాధా?

దుమ్ము చేరడం సహజం. రోజూ శుభ్రం చేసినప్పటికీ ఆయా వస్తువులపై, ఇంటి మూలల్లో కంటికి కనిపించని దుమ్ము కణాలు ఉండిపోతాయి. అలాగని ప్రతి వస్తువునూ తుడిచే సమయం, ఓపిక రోజూ ఉండకపో వచ్చు. అందుకే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే ఈ కాలంలో ఇంట్లో దుమ్ము బెడదను తగ్గించుకోవచ్చుంటున్నారు నిపుణులు అవేంటో తెలుసుకుందాం..

ఇంటిని శుభ్రం చేయడానికి చాలామంది చీపురును వాడుతుంటారు. అయితే దీనివల్ల మన కంటికి కనిపించని దుమ్ము కణాలు నేల పైనే ఉండిపోతాయి. అదే వ్యాక్యూమ్ క్లీనర్‌ని ఉపయోగిస్తే ఇంటి మాలమూలల నుంచి దుమ్మును తొలగించవచ్చు. రోజూ పొడి వ్యాక్యూమ్ క్లీనర్స్‌తో శుభ్రం చేస్తూనే.. వారానికోసారి లేదా రెండుసార్లు వ్యాక్యూమ్ క్లీనర్‌తో క్లీన్ చేస్తే ఫలితం ఉంటుంది. .


చెప్పులు, షూస్.. వంటివి బయటి నుంచి ఎక్కువ దుమ్మును మోసుకొస్తాయి. కాబట్టి వాటిని ఇంట్లో దాకా తీసుకురాకుండా.. బయటే వదిలేయాలి. అలాగే ముఖద్వారం లోపలే కాకుండా.. బయట కూడా ఒక మృదువైన ఫ్యాబ్రిక్‌తో తయారుచేసిన డోర్‌మ్యాట్ వేస్తే.. మన పాదాలపై ఉన్న కంటికి కనిపించని దుమ్మును అది ఆకర్షిస్తుంది. తద్వారా ఇంట్లోకి దుమ్ము చేరకుండా జాగ్రత్తపడచ్చు.

- కొంతమందికి ఇంట్లో కూడా చెప్పులు వేసుకునే అలవాటుంటుంది. అయితే వాటిని బయటికి తీసుకెళ్లకుండా ఇంట్లోనే వాడుకోవాలి. అలాగే ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే.
- ఈ కాలంలో సన్నటి దుమ్ము రేణువులు బెడ్‌షీట్స్, సోఫా కవర్స్, కర్టెన్లపై చేరుతుంటాయి. అందుకే వాటిని కాస్త గట్టిగా దులిపితే దుమ్ము లేవడం గమనిస్తుంటాం. అందుకే వీటిని వారానికోసారి మార్చి శుభ్రం చేయడం మంచిది.
- బయటి నుంచి వచ్చే దుమ్ము వల్ల కిటికీ గ్రిల్స్/బ్లైండ్స్ త్వరగా మురికిగా మారతాయి. ఇలాంటప్పుడు డిజర్జెంట్ నీళ్ల లేదా నీళ్లలో ముంచి పిండిన సాక్స్‌తో వాటిని శుభ్రం చేస్తే.. ఇంట్లో దుమ్ము బెడద ఉండదు. ఇల్లు కూడా నీట్‌గా కనిపిస్తుంది. సాక్స్‌కు ప్రత్యామ్నాయంగా విభిన్న లేయర్లతో కూడాన బ్లైండ్ క్లీనర్స్ కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.
- డోర్‌మ్యాట్స్, కార్పెట్స్‌లో కంటికి కనిపించని దుమ్ము ఎక్కువగా చేరుతుంది. వాటిని వ్యాక్యూమ్ క్లీనర్‌తో తరచూ శుభ్రం చేస్తూనే.. వారం లేదా పదిహేను రోజులకోసారి మార్చి శుభ్రం చేయడం మంచిది.
- ఇంట్లో కొన్ని రకాల సామగ్రిపై పేరుకున్న దుమ్మును తొలగించాలంటే పెద్ద పనిలా అని పిస్తుంటుంది. శరీరం బద్ధకిస్తుంది.



ఇలాంటప్పుడు 'లింట్ రోలర్' ఉపయోగిస్తే పని సులభంగా పూర్తి అవుతుంది. పేరుకు తగ్గట్లే రోలర్‌లా ఉండే దీంతో ఆయా వస్తువుల ఉపరితలంపై రోల్ చేస్తే చాలు. వాటిపై ఉన్న దుమ్మును కూడా ఇది ఆకర్షించుకొని వాటిని మెరిపిస్తుంది.

- ఇంట్లో షెల్ఫులు/అరల్లో ఎక్కువగా దుమ్ము చేరుతుంటుంది. పైగా ఆ దుమ్ము ఓ పట్టాన వదలదు కూడా! ఇలాంటప్పుడు మృదువుగా ఉండే క్లీనింగ్ డస్టర్‌ని ఉపయోగిస్తే పని సులువవుతుంది.
- పెంపుడు జంతువుల చర్మంపై ఉండే



వెంట్రుకల వల్ల కూడా ఇంట్లోకి దుమ్ము చేరుతుంది. అలా జరగకూడదంటే. వాటికి రోజూ స్నానం చేయించడం, అవి తిరిగే, పడుకునే ప్రదేశాల్ని నీట్‌గా ఉంచడం మంచిది. తద్వారా వాటి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.
- ఇష్టంతోనో లేదంటే గృహాలంకరణలో భాగంగానో.. ఈ మధ్య చాలామంది ఇంట్లో వివిధ రకాల ఇండోర్ మొక్కల్ని ఏర్పాటుచేసుకుంటున్నారు. అయితే వీటిలో కొన్ని దుమ్మును శోషిస్తాయంటున్నారు నిపుణులు. కలబంద, స్నేక్ ప్లాంట్, బోస్టన్ ఫెర్న్, పీస్ లిల్లీ, రబ్బర్ ప్లాంట్.. వంటివి అందులో కొన్ని! వీటిని ఇంట్లో ఏర్పాటు చేసుకుంటే ఇటు అలంకరణ వస్తువుగా అందాన్ని స్తుంది. అటు ఇంట్లో దుమ్ము లేకుండా ఉంటుంది. ▯

# పుష్పక విమానం విశిష్టత

పుష్పక విమానం అంటే ఇంద్రాది దేవతలు ఆకాశంలో విహరించేది అని మన అందరికీ తెలుసు. అయితే ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం మొదట్లో కుబేరుడు వద్ద ఉండేది.



లంకలో మొదట్లో నివసించిన కుబేరుడిని చూసి ఓర్వలేక రాక్షస జాతి నిలయం లంకా నగరం అధినేత రావణాసురుడు లంక నుండి కుబేరుణ్ణి వెళ్లగొట్టాడు. అంతే గాకుండా అతని వద్ద వున్న పుష్పక విమానం సైతం బలవంతంగా తీసుకున్నాడు. అప్పుడు పుష్పక విమానం రావణుడికి శాపం పెట్టిందట. రావణా! విగ్ర వీగకు ఈ వాహనం కుబేరుడుది అతని వద్ద బలవంతంగా తీసుకున్నావు నాలుగు అక్షరాల కుబేరుడు కరుణామయుడు అదే నాలుగు అక్షరాల శ్రీ రాముడి చేతిలో నీ చావు తప్పదు. జాగ్రత్త అని సాక్షాత్తు పుష్పక విమానం అయినా నా కాలి కింద నలిగి పోవాల్సిందే. అన్నాడు రావణుడు.. ఆలా కొద్దిరోజులకు రావణ సంహారంలో శ్రీరాముడు చేతిలో కుప్ప కూలి పోయాడు దుష్టుడైన రావణుడు. అనంతరం శ్రీ రామ పట్టాభిషేకం తదుపరి విభీషణుడు సహాయంతో తిరిగి పుష్పక విమానం కుబేరుడికే అప్పగించాడు శ్రీ రాముడు. ఈ పుష్పక విమానం దేవతలకే పరిమితం అయింది. ▯

ఆధ్యాత్మికం

# ఈ డ్రింక్‌తో వేసవి వేడిని తరిమేయండి !

**ఎండలు మండిపోతున్నాయ్ ! ఈ తరుణంలో వేడిని తరిమికొట్టి, శరీరానికి చలువనిచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోవడం మామూలే. మరి, డ్రింక్స్ విషయానికొస్తే.. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకురసం.. వంటివి తీసుకుంటుంటాం. అయితే వీటితో పాటు ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోగలిగే, తక్షణమే శరీరానికి చల్లదనాన్ని అందించే పుదీనా జల్ జీరా డ్రింక్‌ని మీరెప్పుడైనా ట్రై చేశారా? మరింకెందుకాలస్యం.. దాన్నెలా తయారుచేయాలో తెలుసుకుందాం..**


**కావాల్సినవి :** పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మరసం-6 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు-2 టీ స్పూన్లు, నీళ్లు-8 కప్పులు, జీలకర్ర-2 టేబుల్ స్పూన్లు , కొత్తిమీర - అర కప్పు, అల్లం తురుము- 2 టేబుల్ స్పూన్లు, చక్కెర-4 టేబుల్ స్పూన్లు, చింత పండు గుజ్జు - 2 టేబుల్ స్పూన్లు , ఉప్పు- టీ స్పూన్, ఐసు ముక్కలు - సర్వింగ్స్‌కి సరిపడా

**తయారీ :** ముందుగా పుదీనా, కొత్తిమీర శుభ్రంగా కడిగి, సన్నగా తరుక్కోవాలి. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని, అందులో చింతపండు గుజ్జు, వేయించిన జీలకర్ర, అల్లం తురుము వేసి బాగా కలుపుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని, అందులో ఉప్పు, నల్ల ఉప్పు, చక్కెర, నిమ్మరసం, నాలుగు కప్పుల నీళ్లు పోసి పదార్థాలన్నీ బాగా బ్లెండ్ అయ్యేలా.. జ్యూస్ లాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమానినన ఒక బౌల్‌లో వడకట్టుకొని మిగిలిన పిప్పిని పడేయాలి. ఈ రసంలో మిగతా నాలుగు కప్పుల నీళ్లు కూడా పోసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని గాజు గ్లాసుల్లో పోసుకొని.. ఐస్ క్యూబ్స్ వేసి, నిమ్మచెక్కలు-పుదీనాతో గార్నిష్ చేసుకొని, సర్వ్ చేస్తే ఎంతో రుచిగా, చల్లచల్లగా ఉండే పుదీనా జల్ జీరా డ్రింక్ సిద్ధం. ▯



# శ్రీదేవిలా ఎవ్వరినీ ఊహించుకోలేం.. రాఘవేంద్రరావు

దర్శకేంద్రుడు కే. రాఘవేంద్ర రావు సృష్టించిన అద్భుతం జగదేక వీరుడు అతిలోక సుందర్ధి. మే 9న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నారు. ఈక్రమంలో దర్శకేంద్రులు మీడియాతో మాట్లాడుతూ పలు విషయాల్ని పంచుకున్నారు. ఈ క్రమంలో ఎప్పటి నుంచి వినిపిస్తున్న జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ గురించి కూడా మాట్లాడాడు. శ్రీదేవీ పాత్రల్లో ఎవ్వరినీ ఊహించుకోలేం.. ఆ దేవతా రూపం మళ్లీ అలా కనిపించడం కష్టం.. చాలా రిస్క్ ప్రాజెక్ట్ అవుతుందని అన్నాడు. మే 9న జగదేక వీరుడు రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో దర్శకేంద్రుడు సీక్వెల్ గురించి ఏమన్నాడంటే? జగదేక వీరుడు అతిలోక సుందరి జగదేక వీరుడు అతిలోక సుందరి



దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు సృష్టించిన అద్భుతాలలో జగదేక వీరుడు అతిలోక సుందర్ధి ఒకటి. ఈ మూవీలో చిరంజీవి, శ్రీదేవీ నటించిన తీరు, కనిపించిన తీరుకి జనాలు ఫిదా అయ్యారు. చిరంజీవి డ్యాన్సులు, నటన, ఇంద్రజగా దేవత రూపంలో కనిపించిన శ్రీదేవీపై కాసుల వర్షాన్ని కురిపించారు. తుపాను ప్రభావం లోనూ ఈ మూవీ కోట్లు కుమ్మరించి ఇండస్ట్రీ హిట్‌గా, క్లాసిక్ హిట్‌గా నిలిచింది. అయితే ఇన్నేళ్లకు మళ్లీ ఈ మూవీని 2డీ, 3డీ ఫార్మాట్‌లోకి మార్చి తీసుకు వస్తున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్ కోసం చిరంజీవి, అశ్వనీదత్, రాఘవేంద్ర రావు ఇలా అంతా కూడా తమ తమ అభిప్రాయాల్ని పంచుకున్నారు. ప్రమోషనల్ ఇంటర్వ్యూలు కూడా చేశారు. ఇక ఈ మూవీ సీక్వెల్ గురించి ఇప్పుడు ఎక్కువగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సీక్వెల్‌ను రాఘవేంద్ర రావు పర్యవేక్షణలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లతో నాగ్ అశ్విన్ తీయాలని చిరంజీవి కోరుకుంటున్నాడు. ఇక అశ్వనీదత్ కూడా అదే కోరుకుంటున్నాడట. రాజు పాత్రలో చిరంజీవి, ఇంద్రజగా శ్రీదేవీ కనిపించిన తీరుకు అంతా ఫిదాఅయ్యారు. ఒక్కోపాట ఒక్కో ఆణిముత్యంలా ఉంటుంది. ఇక చిరంజీవి, శ్రీదేవీ కలిసివేసిన స్టెప్పులు ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా ఉంటాయి. అయితే ఈ కాంబోని మ్యాచ్ చేయడం అంత ఈజీ అయితే కాదని అందరికీ తెలిసిందే.

# 'ఆర్య @21' వరల్డ్ బాక్సాఫీస్ రికార్డులు

అల్లు అర్జున్ హీరోగా, అనూ మెహతా హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం ఆర్య. ఈమూవీ ద్వారా సుకుమార్ దర్శకునిగా పరిచయమయ్యారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్‌రాజు నిర్మించిన ఈ సినిమా 2004 మే 7న విడుదలైంది. ఈ చిత్రం విడుదలై నేటికి 21 ఏళ్లు అయ్యాయి. అల్లు అర్జున్ లైఫ్ ఛేంజింగ్ మూవీగా ఆర్య నిలిచింది. 2004 మే 7న ఆర్య మార్నింగ్ షో పడింది, ఇదేదో ఫీల్ మై లవ్ అంటున్నారు ఏంట్రా కొత్తగా? హీరో క్యారెక్టర్ ఇలా ఉంది ఏంటి? అంటూ డివైడ్ టాక్. వన్‌సైడ్ లవ్ కాన్సెప్ట్ కొత్త కావడంతో ప్రేక్షకులు వన్‌సైడ్ రిజల్ట్ ఇవ్వలేకపోయారు. అయితేఇదంతా మొదటి రెండు రోజుల సంగతే. ఆ తరువాత కట్‌చేస్తే 125 రోజులు ప్రదర్శితమై, టాలీవుడ్‌లో ట్రెండ్ సెట్ చేసింది. 2003 నవంబర్ 19న సినిమా లాంఛనంగా ప్రారంభమైన ఆర్యను 120రోజుల్లో పూర్తి చేశారు సుకుమార్. దేవిశ్రీ ప్రసాద్ ఫీల్ మై లవ్ అంటూ ప్రతి ప్రేమికుడు ఆ ప్రేమను ఫీలయ్యేలా చేయడమే కాదు, తకదిమితోం అంటూ చిందులు తొక్కించారు. అ అంటే అమలాపురం.. ఆ అంటే ఆహాపురం అంటూ అక్షరమాలకు కొత్త అర్థం చెప్పినా దేవికే చెల్లింది. ఇక అలా రూ.4 కోట్లతో నిర్మించి రిలీజ్ చేస్తే డివైడ్ టాక్‌తో మొదలై బ్లాక్ బస్టర్ అయ్యి, ఫుల్ రన్‌లో రూ.30 కోట్లు వసూలు చేసింది. ఇక మలయాళంలో డబ్ చేసి విడుదల చేస్తే, రూ.35 లక్షల వరకూ వసూలు చేసి అల్లు అర్జున్‌కు మల్లు అర్జున్ అనే పేరు కూడా సంపాదించి పెట్టింది. నిజానికి అల్లు అర్జున్ గంగోత్రి ద్వారా టాలీవుడ్‌కు పరిచయమయ్యాడు. అయితే తన తొలి సినిమాకు, రెండో సినిమాకు గుర్తు పట్టలేనంతగా అతడు మారిపోయాడు. అతని లోని స్టైలిష్ స్టార్‌ను పరిచయం చేసిన సినిమా ఈ ఆర్య. గంగోత్రిలో అమాయకు డైన ఓ అబ్బాయి పాత్రలో కనిపించిన బన్నీ.. ఆర్యలో మాత్రం డిఫరెంట్ లుక్‌లో కనిపించడంతో పాటు తనలోని అసలైన



యాక్టింగ్, డ్యాన్సింగ్ స్కిల్స్‌ను బయటపెట్టాడు. యూత్‌లో స్టార్‌గా మారిపోవడానికి కారణం ఈ ఆర్య సినిమానే. ఈ సినిమాతో అల్లు అర్జున్ కెరియరే మారిపోయింది. తనలోని డ్యాన్స్, నటన, స్టైల్ ఇలా అన్నీ తెరపై చూపించాడు. దీంతో ఒక్కసారిగా ఆయనకు చాలామంది ఫ్యాన్స్ అయిపోయారు.

# 'కుబేర' న్యూ పోస్టర్ రిలీజ్



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుత మైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవ బోతోంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా సినిమా నుంచి సరికొత్త పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

ధనుష్ రష్మిక మందన చిరునవ్వులతో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే సినిమాలోని నాలుగు ప్రధానపాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సింగల్ పోయిరా మామ చార్ట్ బస్టర్ హిట్ అయింది. మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. పోయిరా మామ్మా సాంగ్‌తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ను కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు.

# 14న 'గేమ్ ఆఫ్ ఛేంజ్'

5వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో భారతదేశంలో జరిగిన కొన్ని చరిత్రలో రాని నిజజీవితాల కథనాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో వస్తున్న చిత్రం గేమ్ ఆఫ్ చేంజ్. జాతీయ, అంతర్జాతీయ నటి నటులతో సిద్ధార్థ్ రాజశేఖర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మలయాళ దర్శకుడు సిధిన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మించిన అంతర్జాతీయ చిత్రం గేమ్ ఆఫ్ చేంజ్. ఈ చిత్రం ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇక సినిమా మే 14న అన్ని భాషల్లో చాలా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు సిధిన్ మాట్లాడుతూ, 'ఇక్కడ సాధారణ క్షణాలు అసాధారణమైన జీవన మలుపులుగా మారతాయి. గేమ్ ఆఫ్ చేంజ్ అనే సినిమా ఒక శక్తివంతమైన జీవన విధానాన్ని తీర్చిదిద్దే అస్త్రం వంటిది. సాధారణమైన క్షణాలు అసాధారణమైన మార్పులను రేకెత్తించిన పలు వ్యక్తుల ఆకర్షణీయమైన వ్యక్తిగత నిజ జీవిత కథనాలను మిళితం చేసి రూపొందించిన చిత్రమిది. భారతదేశ చరిత్రలో కుమార గుప్తుడు శా.శ 427లో నిర్మించిన నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో జరిగిన కొన్ని నిజ జీవితాల కథనాలతో ఈ చిత్రం వుంటుంది' అన్నారు. నిర్మాత సిద్ధార్థ్ రాజశేఖర్ మాట్లాడుతూ, 2018లో 'ఇంటర్నెట్ క్లెఫ్ స్టైల్‌హబ్ ప్రారంభించి, ఇప్పటివరకు 30 వేల మందికి డిజిటల్ కోచింగ్ ఇచ్చాను. నేను ఇంగ్లీష్‌లో రాసిన యు కెన్ కోచ్ అనే పుస్తకం ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం సినిమారంగంపై వున్న మక్కువతో ఈరోజు నిర్మాతగా, నటుడిగా గేమ్ ఆఫ్ చేంజ్ చిత్రంతో మీ ముందుకు వచ్చాను' అన్నారు. మరో నిర్మాత మీనా చాబ్రియా మాట్లాడుతూ 'ఇండియాలో ఇప్పటివరకు ఎవరూ చేయని సాహసం చేసాం. ఇటీవల సెన్సేషన్ క్రియేట్ చేసిన చావా సినిమా కథ గురించి మన భారతీయులకు, పైగా శంభాజీ మహారాజ్ గురించి మరాఠి వారికీ కూడా తెలియని కథ అది. అలాంటి కథను ప్రజల ముందుకు తీసుకు వచ్చారు. సినిమా చూసిన ప్రతీ భారతీయుడికీ రోమాలు నిక్క బొడుచుకుంటాయి. వయోబేధం లేకుండా చిన్నారుల నుండి వృద్ధుల వరకు దేశభక్తి ఉప్పొంగింది. అదే విధంగా మా గేమ్ ఆఫ్ చేంజ్ చిత్ర కథ కూడా ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్‌పై రాలేదు. మే 14న ప్రపంచ వ్యాప్తంగా ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నాం అన్నారు. నటినటులు: బ్లైర్ సింగర్, సిద్ధార్థ్ రాజశేఖర్, సురేంద్రన్ జయ శేఖర్, దినాజ్ వేర్వాట్వాల, ఆదిత్య, సోనియాశర్మ, గీతా మిక్కిలినేని, హరీష్, ప్రియాదావే, కుషాల్ కులకర్ణి, దేవినా రావు, విశాల్ సైని, డాక్టర్ ప్రభాకర్‌రాజు, వినీతసిద్ధార్థ్ తదితరులు. దర్శకత్వం: సిధిన్, నిర్మాతలు: సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా.





మాళవిక నయా లుక్

# క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న హీరో ధర్మ

డ్రింకర్ సాయి సినిమాలో నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు టాలెంటెడ్ హీరో ధర్మ. అందరి ప్రశంసలతో పాటు పలు అవార్డ్స్ కూడా దక్కించుకున్నారు. ఇప్పుడీ యంగ్ హీరో క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు. నటుడిగా తనను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసేలా ఆ మూవీస్ ఉండబోతున్నాయి. వీటికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలో చేయబోతున్నారు హీరో ధర్మ.



గతేడాది థియేటర్స్‌లోకి వచ్చిన డ్రింకర్ సాయి సినిమాయూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్నిసాధించింది. ఈ సినిమాలో హీరో ధర్మ తనడ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్‌తో అందరినీ మెప్పించాడు. సాయి పాత్రలో ధర్మ చేసిన పర్‌ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. టీజింగ్, ఫన్, ఎమోషనల్ సీన్స్‌లో మెచ్యూర్డ్ యాక్టింగ్ చేశాడు ధర్మ. తన నెక్స్ట్ మూవీస్‌ను మరింత పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేస్తున్నాడీ యంగ్ హీరో. ఈ క్రమంలో ఇన్నోవేటివ్ స్క్రిప్ట్స్‌లో నటించేందుకు, యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్‌తో పనిచేసేందుకు ధర్మ ఆసక్తిగా ఉన్నారు.

# 'వృశ్చికం' మూవీ షురూ

మంగపుత్ర, యశ్వికి జంటగా నటిస్తున్న సినిమా "వృశ్చికం". ఈ చిత్రాన్ని శ్రీ ఆద్య నిర్మాణం బ్యానర్‌పై శివరామ్ నిర్మిస్తున్నారు. మంగపుత్ర దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో "వృశ్చికం" సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ పాల్గొని గౌరవ దర్శకత్వం వహించారు. నటులు కోసూరి సుబ్రహ్మణ్యం కెమెరా స్విచ్చాన్ చేయగా, సుప్రీంకోర్టు అడ్వకేట్ హబీబ్ సుల్తానా క్లాప్ ఇచ్చారు. హీరో, దర్శకుడు మంగపుత్ర మాట్లాడుతూ, నేను 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. నటుడిగా పవన్ కల్యాణ్ జల్సా, గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ మూవీస్‌తో పాటు బాహుబలి 1, 2 చిత్రాల్లో నటించాను. రాజమౌళిని చూసి ఆయన దర్శకత్వానికి ఏకలవ్య శిష్యుడిగా మారాను. వృశ్చికం మూవీతో హీరోగా నటిస్తూ దర్శకుడిగా మారుతున్నాను. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది. 3 షెడ్యూల్స్‌లో 45 రోజుల్లో సినిమాను పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నా. రామచంద్రాపురం, భద్రాచలం, హైదరాబాద్‌లో షెడ్యూల్స్ చేస్తాం. ఈ సినిమాను మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అడ్వాన్స్ టెక్నాలజీతో మీ ముందుకు తీసుకొస్తాం. మాచిన్న చిత్రానికి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం. అన్నారు. హీరోయిన్ యశ్విక మాట్లాడుతూ, వృశ్చికం సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. మా మూవీ ఓపెనింగ్‌కు వచ్చి బ్లెస్ చేసిన పెద్దలు పరుచూరిగోపాలకృష్ణకి ఇతర గెస్ట్‌లకు థ్యాంక్స్ అన్నారు. నటుడు కోసూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, వృశ్చికం సినిమాలో నేను ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. ఈ సినిమా ప్రారంభోత్సవానికి కెమెరా స్విచ్చాన్ చేయడం సంతోషంగా ఉంది. చిన్న చిత్రానికి మీ అందరి సపోర్ట్ కావాలి. మీడియామిత్రులు మా వృశ్చికం మూవీని ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నా అన్నారు. సంగీత దర్శకుడు ప్రమోద్ మాట్లాడుతూ, వృశ్చికం సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలో మూడు పాటలు ఉంటాయి. సాంగ్స్ తక్కువే అయినా బీజీఎంకు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. మంచి పాటలు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నా. కొత్త తరహా కంటెంట్‌తో వృశ్చికం సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది అన్నారు. యాక్ట్రెస్ క్రాంతి బలివాడ మాట్లాడుతూ, వృశ్చికం సినిమా టైటిల్ చూస్తేనే ఎంతో ఆసక్తికరంగా అనిపిస్తోంది. నేను నటిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాలు చేశాను. ఈ టీమ్‌లోని వారితో కూడా పని చేశాను. మళ్లీ మేమంతా కలిసి ఈ సినిమాకు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది అన్నారు.



# 'త్రీ రోజెస్' రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్‌ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి హీరోయిన్ రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో రాశీ సింగ్ క్యారెక్టర్‌ను ట్రెడిషనల్‌గా పరిచయం చేస్తూ, మోడరన్‌గా టర్న్ అయిన ట్విస్ట్ చూపించారు. ఆమె ఎందుకు ట్రెడిషనల్ నుంచి మోడరన్‌గా మారింది అనేది గ్లింప్స్ లో ఆసక్తి కలిగిస్తోంది. త్రీ రోజెస్ సీజన్ 2 లో ఒక రోజ్‌గా రాశీ సింగ్ క్యారెక్టర్ ఆకట్టుకోనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా, కుషితకల్లపు గ్లింప్స్‌లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.



# మోడలింగ్‌తో కావ్య థాపర్ కెరీర్ స్టార్ట్!

కావ్య థాపర్.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో తత్కాల్ అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది. 2018లో ఈ మాయ పేరేమిటో చిత్రంతో తెలుగు సినిమా రంగంలో అడుగుపెట్టింది, ఇది ఆమె తొలి తెలుగు చిత్రం. ఆతర్వాత 2019లో మార్కెట్ రాజా ఎంబిబిఎస్ అనే తమిళ చిత్రంతో తమిళ సినిమా రంగంలోకి ప్రవేశించింది. వీటితోపాటు 2022లో మిడిల్ క్లాస్ లవ్ చిత్రంతో హిందీ సినిమాల్లో అడుగుపెట్టింది. ఏక్ మినీ కథ (2021), పిచ్చైక్కారన్ 2 (2023), ఈగల్ (2024), విశ్వం (2024) సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈగల్ ఆమె అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇటీవల రామ్ పోతినేని హీరోగా నటించిన డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా కావ్య థాపర్‌కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ సినిమా తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు. ఈ సినిమా కూడా కావ్య థాపర్‌కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ సినిమా తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ రెగ్యులర్‌గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం విదేశాల్లో విహరిస్తోంది ఈ చిన్నది. అక్కడి నుంచి కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ భామ.



09-05pg10exHMNWJQE.qxdo/p:09-05pg10exHMNWJQE.qxd 1/1/02 9:00 AM Page 1





# టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్‌లో జడేజా

## సెకండ్ ప్లేస్‌లో బంగ్లా క్రికెటర్ మిరాజ్




**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో ఆల్ రౌండర్స్ జాబితాలో భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్ క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో తాజా ర్యాంకింగ్స్ ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్ రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్ ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్ 20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షద్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.

# మహిళల ఫుట్‌బాల్ వరల్డ్ కప్

## జూన్ 24 నుండి జూలై 25 వరకు



**న్యూఢిల్లీ:** లాటిన్ అమెరికాలో జరిగే మొదటి ఎడిషన్ అయిన 2027 మహిళల ప్రపంచ కప్‌లో మ్యాచ్‌లను నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బ్రెజిల్‌లోని ఎనిమిది వేదికలలో మరకానా స్టేడియం ఒకటి అని సాకర్ అంతర్జాతీయ పాలక సంస్థ ఫిఫా గురువారం తేదీలను ప్రకటించింది. దక్షిణ అమెరికాలో తొలిసారిగా జరుగుతున్న మహిళల ప్రపంచ కప్‌లో వివిధ దేశాల జట్లు పాల్గొంటాయి. జూన్ 24 నుండి జూలై 25, 2027 మధ్య జరిగే ఈ టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొంటాయి. రియో డి జెనీరోలోని ఐకానిక్ వేదికతో పాటు, పోటీలోని 64 మ్యాచ్‌లు బెలో హారిజాంటే (మినీరావ్ స్టేడియం), బ్రెసిలియా (నేషనల్ స్టేడియం), ఫోర్టలేజా (కాస్టెలావో అరేనా), పోర్టో అలెగ్రే (బైరారియో స్టేడియం), రెసిఫ్ (పెర్నాంబుకో అరేనా), సాల్వాబుకో అరేనాలో జరుగుతాయి. (ఇటాక్వేరా అరేనా)లో జరగనున్నాయి.ఫిఫా మహిళల ప్రపంచ కప్ 2027 ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది, ఈ టోర్నమెంట్ మొదటిసారి దక్షిణ అమెరికాకు వెళుతుంది“ అని ఫిఫా ప్రధాన కార్యదర్శి మాటియాస్ గ్రాఫ్‌స్ట్రోమ్ అన్నారు. “మహిళల క్రీడ అసాధారణ వేగంతో అభివృద్ధి చెందుతూనే ఉంది మరియు టోర్నమెంట్‌ను బ్రెజిల్‌కు తీసుకురావడం ఖండం అంతటా మరియు అంతకు మించి కొత్త తరానికి స్ఫూర్తినిస్తుంది“ అని తెలిపారు. కాగా ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్ సంయుక్తంగా నిర్వహించిన 2023 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న స్పెయిన్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉంది.

# వరల్డ్ కప్ ఆర్చరీలో భారత్‌కు రెండు పతకాలు ఖరారు

## 9, 12 స్థానాల్లో ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నమెంట్‌లో భారత్‌కు రెండు పతకాలు ఖరారయ్యాయి. షాంఘైలో జరిగిన కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ పురుషుల, మహిళల జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. ఫలితంగా భారత్ ఖాతాలో కనీసం రెండు స్వర్ణాలు లేదా రెండు రజతాలు చేరనున్నాయి. తెలంగాణకు చెందిన తనిపర్తి చికిత, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ, మహారాష్ట్రకు చెందిన మధురలతో కూడిన భారత్ మహిళల కాంపౌండ్ జట్టు, ప్రవీణ్ దేవ్‌తలే, రిషబ్ యాదవ్, అభిషేక్ వర్మలతో కూడిన భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు టైటిల్ పోరుకు అర్హత



సాధించాయి. శనివారం భారత్, మెక్సికో జట్లు రెండు స్వర్ణాల కోసం హోరాహోరీగా పోటీ పడనున్నాయి. క్వార్టర్ ఫైనల్లో భారత్ మహిళల జట్టు 232-229 పాయింట్ల తేడాతో అడెల్ జెక్సెన్‌బినోవా, విక్టోరియా లియాన్, రొక్సానా యునోసోవాలతో కూడిన కజకిస్తాన్ జట్టును ఓడిం చింది. సెమీ ఫైనల్లో భారత్ జట్టు 232-230 పాయింట్లతో ఎల్లా గిబ్సన్, ఇసబెల్లా కార్పెంటర్, లేలా అనిసన్‌లతో కూడిన బ్రిటన్ జట్టుపై గెలుపుసాధించింది. క్వార్టర్ ఫైనల్లో భారత్ పురుషుల జట్టు 239-232 పాయింట్ల తేడాతో అజయ్ స్కాట్, ఆడమ్ కార్పెంటర్,ల్యూక్ డేవిస్‌లతో కూడిన బ్రిటన్ జట్టుపై నెగ్గింది. సెమీ ఫైనల్లో భారతబృందం 232-231 పాయింట్ల తేడాతో మథియాస్ ఫుల్లర్టన్, మారీటన్ డామ్స్‌బో, నిక్లాస్ బ్రెడాల్‌తో కూడి డెన్మార్క్ జట్టును ఓడించింది. ఇక రికర్వ్ విభాగం పురుషుల క్వాలిఫయింగ్‌లో భారత్ ఆర్చర్లు అంతగా ఆకట్టుకోలేకపోయారు. ఓవరాల్‌గా 1995 పాయింట్లు స్కోరు చేసి 7వ స్థానంలో నిలిచిన భారత్‌కు తొలి రౌండ్‌లో బై లభించింది. కాగా మహిళల క్వాలిఫయింగ్‌లో భారత్ స్టార్ దీపిక కుమారి 655 పాయింట్లు సాధించి 12వ స్థానాన్ని దక్కించుకుంది. అలాగే 652 పాయింట్లలో అంకిత 17వ, 642 పాయింట్లతో అన్షిక 29వ, 637 పాయింట్లతో సిమ్రన్‌జిత్ కౌర్ 39వ స్థానంలో నిలిచారు. మొత్తంగా 1949 పాయింట్లతో భారత్ మూడో స్థానంలో నిలిచి తొలి రౌండ్‌లో బై దక్కింది.

## టెర్రర్ అటాక్ ఎఫెక్ట్:

# ఆసియా కప్ క్యాన్సిల్?




## భారత్‌పాక్ మ్యాచ్‌లు రద్దు!

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్ పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సి న 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.
ఈ ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్ పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువని భారత్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. కాగా గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి ఈ టోర్నమెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించాలని నిర్ణయించారు.
టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది. ఇక బంగ్లా టూర్ కూడా క్యాన్సిల్ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్ పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్‌తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలనే డిమాండ్ తెరముందుకొచ్చింది.

# టీమిండియా కెప్టెన్సీకి గట్టి పోటీ

## రేసులో బుమ్రా, గిల్, కోహ్లీ

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 మధ్యలో రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత టెస్ట్ జట్టు కెప్టెన్సీ ఖాళీ అయింది. ఆ పోస్టు ఎవరికి దక్కుతుందో అని అందరిలో ఆసక్తి నెలకొంది. మరోపక్క టీమిండియా కెప్టెన్సీకి గట్టి పోటీ ఎదురైంది. కెప్టెన్సీ రేసులో పలువురు పోటీ పడుతున్నారు. ప్రధానంగా జస్ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీకి మధ్య పోటీ ఎదురైంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో ఓడిపోవడంతో రోహిత్ కెప్టెన్సీకి ప్రమాదం వచ్చింది. ఐపీఎల్ తర్వాత భారత జట్టు




ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. సో ఈ సిరీస్ కంటే ముందు జట్టును ఎంపిక చేసే క్రమంలో రోహిత్ కెప్టెన్సీపై సెలెక్టర్లు అతని మాట్లాడినట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ వదిలేయాలని సెలెక్టర్లు కోరడంతో, కెప్టెన్సీతో పాటు ఇక టీమ్‌లో ఉండటం కూడా కష్టమే అని భావించిన రోహిత్ ఏకంగా టెస్ట్ ఫార్మాట్‌కే రిటైర్మెంట్ ప్రకటించాడు. మరి రోహిత్ తర్వాత రాబోయే ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టును నడిపించే అవకాశం జస్ప్రీత్ బుమ్రా లేదా శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలలో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ ముగ్గురిలో ఒకరు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. ఎక్కువగా అయితే బుమ్రాకే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతని కెప్టెన్సీలో టీమిండియా ఒక మ్యాచ్ కూడా గెలిచిన విషయం తెలిసిందే. గాయాల పాలు కాకుండా ఉంటే టెస్ట్ ఫార్మాట్‌లో బుమ్రా టీమిండియా కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోంది. మరి టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్‌గా అదిరిపోయే రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లీని కూడా సెలెక్టర్లు మరోసారి సంప్రదించనున్నట్లు వెల్లడవుదోంది.

## వాణిజ్యం

# గూగుల్‌లో మరోసారి ఉద్యోగాల కోత..

**ముంబై, మే 8:** కృత్రిమ మేధ అభివృద్ధిపై దృష్టిపెట్టిన టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి కంపెనీలో పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే మళ్లీ లేఆఫ్‌లు ప్రకటించింది. సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. కస్టమర్లకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఈ చిన్న చిన్న సర్దుబాట్లు తప్పడం లేదని లేఆఫ్‌ల గురించి గూగుల్ వెల్లడించినట్లు తెలిపింది. నెల రోజుల వ్యవధిలో ఈ సంస్థ ఉద్యోగు లను తొలగించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఏప్రిల్‌లోనే తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను కంపెనీ తొలగించింది.ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడింది.కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ అనేకమందిని విధుల నుంచి తప్పించింది. గతేడాది డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఇక, ఈ ఏడాది ఫిబ్రవరిలో




హెచ్ఆర్ విభాగం, క్లౌడ్ ఆర్గనైజేషన్‌లో కొంత మందిని తొలగించింది. ఖర్చు తగ్గింపులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్‌లో 20 శాతం మంది మరింత సమర్థంగా పని చేయాలని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ 2022లో వెల్లడించారు. ఆ మరుసటి ఏడాదే 12వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఓపెన్‌ఏఐ వంటి సంస్థలు సెర్చ్‌ంజిన్‌ను తీసుకొస్తుండడంతో గూగుల్‌కు గట్టి పోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్న వేళ ఈ తొలగింపులు చేపట్టడం గమనార్హం. ఇక, అమెరికాలో విదేశీ నిపుణులపై ట్రంప్ కఠిన నిబంధనలు అమలుచేస్తున్న సమయంలో ఈ లేఆఫ్ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దలాల్ స్ట్రీట్‌కు ఉద్రిక్తతల ఎఫెక్ట్..



**ముంబై, మే 8:** భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రి క్తతలు దలాల్ స్ట్రీట్‌ను తాకాయి. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన భారత సైనిక చర్యను జీర్ణించుకోలేని పాక్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణిదాడులకు యత్నిం చింది. దీంతో ఆ దేశంలో మోహా రించిన గగనతల రక్షణ వ్యవస్థల ను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడిం చాయి. ఈ వార్తల నేపథ్యంలో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో అమ్మ కాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 400 పాయింట్ల కు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,300 దిగువకు చేరింది. అంతర్జాతీయంగా మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఉదయం 80,912.34 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత స్వల్ప శ్రేణిలో లాభనష్టాల మధ్య చలించింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని సెన్సెక్స్ 411.97 పాయింట్ల నష్టంతో 80,334.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల నష్టంతో 24,273.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.72గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.95 శాతం పతనం అవ్వగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.43 శాతం మేర క్షీణించింది. ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, టాటాస్టీల్ షేర్లు ప్రధానంగానష్టపోయాయి. హెచ్‌సీ ఎల్ టెక్నా లజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ షేర్లు లాభ పడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 61.95 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### అరగంట పాటు నిలిచిన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్

భారత్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్ కుదేలవుతోంది. ఆపరేషన్‌సిందూర్‌తో బుధవారం భారీగా పతనమైన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్.. అరగంట పాటు నిలిచి పోయింది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగా లు విరుచుకుపడ్డాయన్న సమాచారంతో వ్యాపించ డంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్రేడింగ్ నిలిపివేతకు ముందు కేఎస్ఈ 100 సూచీ దాదాపు 6,948 పాయింట్ల నష్టంతో 103,060 వద్ద నిలిచింది.




# మెటా నుంచి కొత్త ఎఐ యాప్

**ముంబై, మే 8:** రోజు రోజుకూ అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతోంది. వ్యాపారం, వైద్యం, విద్య, వినోదం సహా అనేక రంగాల్లో ఎఐ పరిష్కారాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ప్రస్తుతం ఎవరి నోటా విన్న ఎఐ మాటే వినిపిస్తోంది. ఇక వినియోగ దారుల మన్నన పొందేందుకు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్ వంటి టెక్ దిగ్గజాలు ఎప్పటికప్పుడు కొత్త ఎఐ టూల్స్‌ను పరిచయం చేస్తున్నాయి. తాజాగా మెటా కూడా ఎక్కడా తగ్గకుండా, తన సేవలన్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఎఐ యాప్‌ను లాంచ్ చేసింది. చాట్‌బాట్ రంగంలో చాట్ జిపిటికి గట్టి పోటీ ఇవ్వడానికి మెటా ఎఐ యాప్‌ను తీసుకొచ్చింది. యూజర్ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులకు ఉచితంగా అందు బాటులో ఉంది. ఇక లామా 4 లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించిన ఈ యాప్, కేవలం ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, చాట్, రచనలు, హ్యూమర్, సహాయక సమాచారం ఇలా నేక రంగాల గురించి అద్భుతంగా సమాచారం అందిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్‌బుక్‌లో ప్రతిరోజూ చాలా మంది మెటా ఎఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్‌ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అలాగే ఈ యాప్‌లో డిస్కవర్ ఫీడ్ అనే ప్రత్యేక ఫీచర్ ఉంది. ఇక్కడ యూజర్లు తమ ఎఐ ప్రాంప్ట్‌లు, చిత్రాలు, చాట్‌బాట్ రిప్లైలను షేర్ చేయొచ్చు. ఇతరులు వాటిని లైక్ చేయొచ్చు, కామెంట్ లేదా రీమిక్స్ చేయొచ్చు. అయితే ఈ యాప్ ప్రస్తుతం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే మిగతా యూజర్లకు కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ తెలిపింది.




# 116.37 కోట్లకు పెరిగిన వైర్‌లెస్ కస్టమర్లు

**ముంబై, మే 8:** టెలికం సేవల వినియోగదారుల్లో వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య మార్చిలో పెరిగి మొత్తం 116.37 కోట్లకు చేరుకుంది. ఇది ఫిబ్రవరిలో 116.33 కోట్లుగా ఉంది. ఈ మేరకు టెలికం రెగ్యులేటర్ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వివరాలు వెల్లడిం చారు. ముఖ్యంగా గ్రామీణ సబ్‌స్క్రిప్షన్లు పెరగ్గా, పట్టణ సబ్‌స్క్రి ప్షన్లు స్వల్పంగా తగ్గాయని తెలిపింది.రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌లు భారత టెలికం పరిశ్రమలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చందాదారుల చేరికల్లో అగ్రగామిగా నిలిచాయి. భౌగోళికంగా ఢిల్లీ సర్వీస్ సెంటర్ అత్యధిక టెలి-సాంద్రతను కలిగి ఉంది. అంటే యూనిట్ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో మొబైల్ చందాదా రులను కలిగి ఉండడం. బీహార్ అతి తక్కువ టెలి-సాంద్రతను నమోదు చేసింది. పెరుగుతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్య దేశంలో కొనసాగుతున్న డిజిటల్ పరివర్తనను హైలైట్ చేస్తుంది.
యూజర్ డెమోగ్రాఫిక్స్, నెట్‌వర్క్ డిమాండ్లకు సంబంధించి టెలికం ఆపరేటర్లు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది చూడాల్సి ఉంది. వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెరగడం చాలా అంశాలను ప్రభావితం చేస్తుంది. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో మెరుగైన కనెక్టివిటీకి అవకాశం అందిస్తుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్, విద్య, ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ సేవలు ఎక్కువ మంది పొందేందుకు వీలవుతుంది.
ఇ-కామర్స్, ఫిన్ టెక్, డిజిటల్ ఎంటర్‌టైన్ మెంట్ రంగాలు వృద్ధి చెందుతాయి.
మొబైల్ వినియోగదారూలకు సేవలందించే వ్యాపారాలు, ముఖ్యంగా మొబైల్ అప్లికేషన్లు, స్ట్రీమింగ్ సేవలు, డిజిటల్ సర్వీసులు పెరుగుతాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.